





ఆంధ్రజ్యోతి

HAPPY NEW YEAR



పశ్చిమగోదావరి

16

సోమవారం 1 జనవరి 2018


ఆశల వారధికి స్వాగతం

కొత్త లక్ష్యాలతో..
కొత్త వత్సరంలోకి..



కాల గమనం.. మరో ఏడాదికి నాంది పలికింది. 2018వ సంవత్సరం తొలిపేజీ తెరుచుకుంది. ఆశల సౌరభాలను.. ఆకాంక్షల లక్ష్యాలను నిర్దేశించింది. ఈ ఏడాది అంతా శుభమే జరగాలని.. అందరి కోరికలు ఈడేరాలని.. అభివృద్ధి పథాన జిల్లా ముందుకు సాగాలని కాంక్షిస్తూ..

నూతన సంవత్సర శుభాకాంక్షలు.



ఆఫర్ల మేళా

- మార్కెట్‌కు న్యూ ఇయర్ సందడి

-మధ్యపేజీల్లో..

నేతలు కారసులోస్తున్నారు

రాజకీయ రణ రంగంలో రాణించేందుకు ముందస్తు వ్యూహాలు


-15లో

తెగిన ఆధార్ లింకేజీ


- ఎన్టీఆర్ నగర్‌లో 1,163 మంది లబ్ధిదారులపై ప్రభావం
- క్షేత్రస్థాయిలో పరిశీలనకు మరో అవకాశం
- గడువు ఇచ్చేందుకు ఏపీ టిడ్కో సిద్ధం
- మీ సేవ ద్వారా సరిచేసుకోకుంటే అర్హత కోల్పోయినట్టే



-15లో







వార్తలు



ప్రథమ బహుమతి స్వీకరిస్తున్న ఉపాధ్యాయుడు ఎం. వెంకటస్వామి

రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక పోటీలకు ఎంపిక

చెరుకుమిల్లి (ఆకివీడు రూరల్, డిసెంబర్ 31): పాలకొల్లు మండలం ఉల్లంపర్రు గ్రామం మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఈ నెల 29, 30 తేదీల్లో జరిగిన జిల్లాస్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలో ఆకివీడు మండలం చెరుకుమిల్లి గ్రామానికి చెందిన జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు జిల్లా స్థాయిలో ప్రథమస్థానం పొందారు. బహుళ ప్రయోజనం గ్యాస్ స్టౌ యూనిట్ తో ఏకకాలం మూడు ప్రయోజనాలు పొందవచ్చునని, ఒకే కాలంలో సాధారణ వంట, వేడినీటిని కాచుకోవడం, ఆవిరిపై వంటలు చేసుకోవచ్చునని కె జాగృతిపూజ చేసి చూపించి జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతిని పొందింది. అలాగే ఉపాధ్యాయుల విభాగంలో గణిత విభాగం ప్రదర్శనలో ఒకే చట్రం 20 సిద్ధాంతాలు అనే అంశానికి ముత్యాల వెంకటస్వామి అనే గణిత ఉపాధ్యాయునికి ప్రథమ బహుమతి లభించింది. జనవరి 3,4,5తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు వీరు అర్హత సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె నారాయణరాజు, ఎంఇవో రవీంద్ర తదితరులు వీరిని అభినందించారు.

చేదు మరకలు

తారెత్తించిన టమాటాలు..
కన్నీళ్లు తెప్పించిన ఉల్లిపాయలు..
చింత కలిగించిన చింతపండు..
సలసల కాగిన నూనె ధరలు..
చుక్కలుతో పోటీ పడిన పప్పులు..
రక్త మోడిన రోడ్డు ప్రమాదాలు..
పసివాళ్లపై లైంగిక దాడులు..
చెలరేగిన ఇసుక బకాసురులు..
కన్నెత్తి చూడని ఖాకీలు
సాంప్రదాయం మాటున కోడి పందాలు
ఏరులై పారుతున్న మద్యం దుకాణాలు..
పేట్రేగి పోతున్న అక్రమార్కులు..
పైశాచికానందం పొందుతున్న
ప్రేమోన్మాదులు..
చట్టాలను వెక్కిరిస్తున్న మృగాలు
వెంటాడుతున్న చేదు మరకలు..
పదిల పరుచుకున్న తీపి జ్ఞాపకాలు
గడిచిన క్షణాలను నెమరేసుకుందాం
భవిష్యత్తు బంగరుమయం
చేసుకుందాం..
పాత సంవత్సరాన్ని వదిలేద్దాం
నవ సంవత్సరానికి స్వాగతం
పలుకుదాం..

- గాదిరాజు రంగరాజు, 87901 22275



మార్కెట్ ట్రెండ్

ఇటీవల ఎక్కడ చూసిన ఎక్కువగా వినిపిస్తున్న మాట బిట్‌కాయిన్. ఇటీవల హిందీ సినీప్రముడుడు ఈ కాయిన్‌పై పెట్టుబడి పెట్టి రూ.112 కోట్లు జాక్‌పాట్ కొంటారన్న అంశం వెలుగులోకి రావడంతో చాలామంది దీన్ని గురించి తెలుసుకునే ప్రయత్నంలో పడ్డారు.. అయితే జిల్లాలో మూడేళ్ళు నుంచి బిట్‌కాయిన్‌పై పెట్టుబడులు జోరుగా సాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువ మంది ఈ డిజిటల్ కరెన్సీ కొనుగోలు చేస్తున్నారు. విక్రయాలంతా ఇంటర్‌నెట్, సెల్‌ద్వారానే సాగిపోతోంది. ప్రత్యేకంగా స్టాక్ మార్కెట్‌లాగా సబ్ ట్రేడింగ్ సెంటర్లలంటూ లేవు. ఈకారణంగానే ఎంత మంది ఈ కాయిన్లపై పెట్టుబడులు పెడుతున్నారన్న సమాచారం బహిరంగం కాలేదు. అయితే చాలామంది ఈ కాయిన్లపై పెట్టుబడులు పెట్టి లక్షలు ఆర్జించినట్టు గుసగుసలు మాత్రం వినిపిస్తున్నాయి.

జిల్లాలో బిట్‌కాయిన్ జోరు

మూడేళ్ల నుంచి పెట్టుబడులు పెడుతున్న జిల్లావాసులు
సెల్ ద్వారానే ట్రేడింగ్.. మనీకి గ్యారెంటీ లేదు..

నరసాపురం, డిసెంబర్ 31 : రాష్ట్రంలోనే జిల్లా పెట్టుబడులకు పెట్టింది పేరు. రియల్ ఎస్టేట్, బ్యాంకులు, షేర్ మార్కెట్ వంటి రంగాల్లో జిల్లా వాసులు పెట్టుబడుల్లో ముందంజలో ఉన్నారు. ఈ కారణంగానే జిల్లాలో ఎక్కువగా స్టాక్ మార్కెట్‌కు సంబంధించిన ట్రేడింగ్ సెంటర్లు వెలిశాయి. అయితే అమెరికా, ఇతర దేశాలకు చదువు, వ్యాపార, ఉద్యోగరీత్యా వెళ్లి వచ్చిన చాలామందికి బిట్‌కాయిన్ పెట్టుబడులపై మంచి అవగాహన ఏర్పడింది. ఇది క్రమంగా జిల్లా వ్యాప్తంగా విస్తరిస్తూ వచ్చింది. మూడేళ్ళ నుంచి చాలామంది ఈ కాయిన్ ఎక్స్ఛేంజ్‌లలో పెట్టుబడులు పెడుతున్నారు. అయితే ఇదంతా నాలుగు గోడల మధ్యే సాగుతోంది. ఏ పట్టణంలోనూ ఇప్పటి వరకు ప్రత్యేకంగా ట్రేడింగ్ సెంటర్లంటూ పుట్టుకురాలేదు. అవగాహన ఉన్న కొందరు మాత్రమే ఈ కాయిన్ ట్రేడింగ్ చేస్తున్నారు. అది కూడా సెల్‌ఫోన్, ఇంటర్‌నెట్‌ల ద్వారానే గుట్టుగా సాగుతోంది. వీరి ద్వారా తెలుసుకున్న మరి కొందరు కూడా క్రమంగా ఈ కాయిన్‌పై పెట్టుబడులు పెడుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కువగా భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, ఏలూరు, జంగారెడ్డిగూడెం వంటి ప్రాంతాల్లోనే ఎక్కువ మంది ఈ ట్రేడింగ్ చేస్తున్నట్టు సమాచారం.

ట్రేడింగ్ ఇలా..

ప్రస్తుతం బిట్‌కాయిన్ కొనుగోలు అమ్మకాలకు ఎటువంటి ట్రేడింగ్ సెంటర్లు అంటూ లేవు. ప్రత్యేకంగా అన్‌లైన్‌లో కొన్ని వెబ్‌సైట్‌లు ఉన్నాయి. కాయిన్‌పై పెట్టుబడులు పెట్టాలనుకున్న వారు స్టాక్ మార్కెట్ తరహాలోనే బ్యాంకు ఖాతాతో పాటు అధార్, ఇతర వివరాలను అన్‌లైన్‌లో ఎక్స్ఛంజ్‌లో నమోదు చేయించుకోవాలి. వీరి పేరు రిజిస్ట్రర్ అయిన తరువాత ఖాతాదారుని పేరిట అకౌంట్ తెరుచుకుంటుంది. తరువాత కొనుగోలు, విక్రయాలంతా అన్‌లైన్‌లోనే జరుగుతాయి. మధ్యవర్తులంటూ ఎవరూ ఉండరు. ఈ కారణంగా పెట్టిన పెట్టుబడికి గ్యారంటీ కూడా ఉండదు. కనీసం అవతల వ్యక్తితో మాట్లాడుదామన్నా ఫోన్ నెంబర్ కూడా ఉండదు. అంతా నమ్మకం మీదే సాగుతుంది. ఒకవేళ వెబ్‌సైట్ మూసివేస్తే పెట్టిన పెట్టుబడుల్లో రూపాయి కూడా తిరిగి రాదు. ఈకాయిన్‌పై ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వలేదు. కేవలం కొందరు ప్రైవేట్ వ్యక్తుల ద్వారానే కొనుగోలు, అమ్మకాలు జరుగుతున్నాయి. దీనికోసం ప్రత్యేకంగా ఇంటర్నెట్‌లో కొన్ని ఎక్స్ఛేంజ్‌లు పుట్టుకొచ్చాయి. ఒక బిట్‌కాయిన్‌నే కాకుండా మరో 30 కాయిన్స్ కూడా ఉన్నాయి. వీటిలో లైయిట్ కాయిన్, రిఫల్, ఇత్తే ఇలా చాలారకాల కాయిన్స్ ఉంటాయి. నచ్చిన కాయిన్‌పై పెట్టుబడులు పెట్టుకోవచ్చు. ఉదాహరణ ఒక్క కాయిన్ విలువ రూ.50 అనుకుద్దాం. దానిపై ఒక మదుపుదారుడు రూ.10వేలు పెట్టుబడి పెట్టి 500 కాయిన్స్ కొనుగోలు చేస్తే... పెరిగిన ప్రతి రూపాయికి అతని పెట్టుబడి పెరుగుతూ ఉంటుంది. అలాగే తగ్గితే పెట్టుబడి విలువ క్షీణించుకుంటూ వస్తుంది. ఇలా 24 గంటలు ట్రేడింగ్ జరుగుతూనే ఉంటుంది.సెలవు దినాలంటూ ఉండవు. కొన్ని సమయాల్లో ఒక్కొక్క కాయిన్ పెరుగుతూ ఉంటుంది. అలాంటి సమయాల్లో పెట్టుబడులు పెట్టిన వారికి బాగా లాభాలు వస్తాయి. అయితే ఈ ట్రేడింగ్ లాభాదాయకంగా ఉండటంతో చాలామంది వీటిని కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. కానీ ఇటీవల కొన్నిచోట్ల మోసాలు వెలుగుచూడటంతో వీటిపై సెబీ, అదాయ పన్ను శాఖలు దృష్టి సారించాయి. దీంతో ఇప్పటి వరకు ట్రేడింగ్ చేస్తున్న వారు కూడా అప్రమత్తమయ్యారు.

ప్రభుత్వ నియంత్రణ ఉండాలి

షేర్ మార్కెట్ తరహాలో బిట్ కాయిన్ ఎక్స్ఛేంజ్‌లపై కూడా ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. ప్రస్తుతం జరుగుతున్న ట్రేడింగ్‌లు ఎక్కడ, ఎవరు నిర్వహిస్తున్నారో కూడా సమాచారం లేదు. అదే ప్రభుత్వ నియంత్రణ ఉంటే ఒకవేళ మోసం జరిగినా బాధితులకు న్యాయం జరుగుతుంది.

- ఎం. రవికుమార్, షేర్‌మార్కెట్ సబ్ ట్రేడర్



ఇది జూదం లాంటిది

బిట్ కాయిన్ ట్రేడింగ్ జూదం లాంటింది. వీటి ఉచ్చుల్లో పడి నష్ట పోయిన చాలా మంది చెప్పుకోలేక పోతున్నారు. ప్రభుత్వాలు నిఘా పెట్టాలి. బంగారం, వెండి, క్రూడాయిల్ వంటి ట్రేడింగ్ లాగా వీటిపై కూడా సెబీ కంట్రోల్ ఉండాలి.

- డి.వెంకటేశ్వరావు, అధ్యాపకుడు



అసలు బిట్‌కాయిన్ అంటే...

రూపాయి, డాలర్ లాగా బిట్‌కాయిన్ కరెన్సీ కాదు. చూద్దామంటే కరెన్సీ కాదు. ఒక మాటలో చెప్పాలంటే ఇది పూర్తిగా డిజిటల్ కరెన్సీ, కేవలం ఇంటర్నెట్‌లలో వాడుకునే ఒక కరెన్సీ. ఆన్‌లైన్‌లో మాత్రమే దీన్ని చూడగలం. మొట్టమొదటిసారిగా 2008లో సతోషినకమొటో అనేక వ్యక్తి దీనిని రూపొందించాడు. స్టాప్‌వేర్ డెవలపర్లతో కలసి ఈ కాయిన్‌ను మార్కెట్‌లోకి తీసుకొచ్చాడు. వీటి కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. అప్పటో ఈ కరెన్సీకి ఒక రేటంటూ లేదు. అయితే 2010 నుంచి ఈ కరెన్సీ అన్‌లైన్‌లో ట్రేడింగ్ మొదలైయింది. ఆరంభంలో ఈ కాయిన్ విలువ అమెరికా డాలర్‌తో కేవలం 0.0003 శాతం మాత్రమే ఉండేది. అనాధికాలంలోనే దీని విలువ లక్షల్లోకి పెరిగిపోయింది.

మామిడి కిలో రూ.200

మళ్ళీ పెరిగిన క్యారెట్



తాడేపల్లిగూడెం మార్కెట్, డిసెంబర్ 31 : మార్కెట్‌లో కూరగాయల ధరలు ఒకటి,రెండు తప్ప గత వారంతో పోల్చుకుంటే పెద్దగా వ్యత్యాసం లేదు. మొన్నటివరకు రూ.60ల వరకు దిగిన క్యారెట్ ఈ వారం మళ్ళీ రూ.80లకు చేరింది. క్యాప్సీకమ్ కూడా అదేబాట పట్టింది. మామిడికాయలు కిలో రూ.100 గతవారం ఉండగా ఈవారం రూ.200లకు పెరిగింది. గత వారం నాటుచిక్కుళ్ళు రూ.80లు ఉంటే ఈ వారం రూ.100లకు విక్రయించారు. ఉల్లి ధర కూడా కిలోకు రూ.5లు పెరిగింది. కర్నూలు ఉల్లి ఉత్పత్తి ఆగిపోయిన తరువాత ఇక మొత్తం మార్కెట్ అంతా మహారాష్ట్రపై ఆధారపడ్డారు. మహారాష్ట్ర నుంచి కొత్తఉల్లి గూడెం మార్కెట్‌కు వస్తోంది. గత రెండు వారాలుగా ఉల్లి వినియోగదారులకు తగ్గుముఖంగానే కనిపించింది. గతవారం రూ.30ల నుంచి రూ.35 టూ 40ల మధ్య విక్రయాలు సాగాయి. మేలు రకమైన ఉల్లి రూ.40లకు విక్రయించారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఏకంగా ఉల్లిని రూ.45లకు విక్రయిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో రెండు రకాల ఉల్లి మాత్రమే విక్రయాలు సాగుతున్నాయి. రూ.35, 45ల రకాల మాత్రమే విక్రయిస్తున్నారు. కొత్తఉల్లి వచ్చినా వినియోగదారులకు మాత్రం ధర పెరుగుదల ప్రభావం తగ్గలేదు. దీంతో వినియోగదారులకు ఉల్లి కన్నీరు పెట్టిస్తోంది.

కూరగాయలు

	గతవారం	ఈవారం
వంకాయలు	40	40
బీరకాయలు	40	40
టమాట	15	15
దొండకాయలు	30	30
దోసకాయలు	20	30
చిలకడదుంపలు	40	40
క్యారెట్	50	80
బీట్‌రూట్	50	50
క్యాప్సీకమ్	60	80
మిర్చి	30	30
మామిడికాయలు	100	200
బెండకాయలు	40	40
కొత్తిమీర కిలోల్లో	10	20
కాకరకాయలు కిలో	40	40
పొట్లకాయ ఒక్కటి	10	15
చామ	40	40
నాటుచిక్కుళ్ళు	80	100
బంగాళాదుంపలు	16	20
అల్లం	50	60

నేడు టీచర్లకు ఐచ్ఛిక సెలవు

ఏలూరు ఎడ్యుకేషన్, డిసెంబరు 30 : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అన్ని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలలు, టీచర్లకు సోమవారం ఐచ్ఛిక సెలవు (ఓహెచ్)ను ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత విద్యా సంవత్సరం (2017-18)కి గాను పాఠశాల విద్యాశాఖ ప్రకటించిన అకడమిక్ క్యాలెండర్‌లో సూచించిన ఐదు ఐచ్ఛిక సెలవుల్లో ఒక రోజును అంటే 2018 జనవరి 1వ తేదీని ఓహెచ్‌గా ప్రకటించేందుకు అనుమతించారు. టీచర్లు మంగళవారం నుంచి ప్రారంభమయ్యే జన్మభూమి కార్యక్రమానికి ఆటంకం కలగకుండా హాజరుకావాల్సి ఉంటుంది.

జన్మభూమికి ప్రత్యేక అధికారులు

ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, డిసెంబర్ 31 : జిల్లాలో మంగళవారం నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే జన్మభూమి కార్యక్రమానికి జిల్లాలోని 48మండలాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ఆచంట మండలానికి పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.గణపతి, ఆకివీడు పరిశ్రమల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ వి.ఆదిశేషు, అత్తిలి కెవిఐబి అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.వెంకటేశ్వరరావు, భీమడోలుకు గృహ నిర్మాణ సంస్థ పీడీ శ్రీనివాసరావు, భీమవరానికి మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.ఫణిప్రకాష్, బుట్టాయిగూడెంకు ఏడీ మైన్స్ సి.మోహనరావు, చాగల్లుకు వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ పి.ఎల్.వరలక్ష్మిలు ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు. చింతలపూడికి డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, ద్వారకాతిరుమలకు ఉద్యానశాఖ ఎడి-2 పి.బాలాజీకుమార్, దెందులూరుకు కెఆర్‌సీ డిప్యూటీ కలెక్టర్ వి.శైలజ, దేవరపల్లికి కొవ్వూరు వ్యవసాయశాఖ ఏడీ ఎస్.జె.వి.రామ్మోహన్, యలమంచిలికి పాలకొల్లు వ్యవసాయశాఖ ఏడీ ఎల్.బి.వి.సత్యనారాయణ, ఏలూరుకు జిల్లా ఉపాధి కల్పనా అధికారి ఆర్.రవికుమార్, గణపవరానికి డీఎస్‌వో సయ్యద్ యాసిన్, గోపాలపురానికి పోలవరం డిప్యూటీ కలెక్టర్ పి.శ్రీనివాసరావు, ఇరగవరానికి హేండ్ లూమ్స్ ఏడీ బి.ధనుంజయరావు ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు. జంగారెడ్డిగూడెంకు టెరిటోరియల్ డీఎఫ్‌వో ఎన్.నాగేశ్వరరావు, జీలుగుమిల్లికి ఏపీఎంఐపీ పీడీ కె.షాజానాయక్, కామవరపుకోటకు సోషల్ ఫారెస్టరీ డీఎఫ్‌వో ఎం.శ్రీనివాస్, కాళ్ళకు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కె.రమేష్, కొవ్వూరుకు ఇందిరాసాగర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, కొయ్యలగూడెంకు కె.ఆర్.పురం వ్యవసాయ శాఖ ఏడీ కె.కమలాకర శర్మ, లింగపాలెంకు డ్వామా పీడీ గణేష్‌కుమార్, మొగల్తూరుకు భీమవరం డివిజనల్ కో-ఆపరేట్ అధికారి మురళీకృష్ణ, నల్లజర్లకు జంగారెడ్డిగూడెం క్లస్టర్ డ్వామా పీడీ ఏపీడీ టి.నాగరాజు, నరసాపురానికి సెట్‌వెల్ సీఈవో సి.హెచ్.సుబ్బారెడ్డి ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు. నిడదవోలుకు జిల్లా సహకార శాఖ అధికారి భగవాన్, నిడమర్రుకు తాడేపల్లిగూడెం వ్యవసాయశాఖ ఏడీ పి.మురళీకృష్ణ, పాలకోడేరుకు ఏలూరు డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి ఎ.డి.వి.ప్రసాద్, పాలకొల్లుకు బీసీ కార్పొరేషన్ ఈడీ ఎన్.పుష్పలత, పెదపాడుకు పశుసంవర్ధక శాఖ జేడీ జి.విజయమోహన్, పెదవేగికి డీఈవో సి.వి.రేణుక, పెంటపాడుకు ఉద్యాన శాఖ డీడీ టి.వి.సుబ్బారావు, పెనుగొండకు మార్టేరు వ్యవసాయ శాఖ ఏడీ కె.రమేష్, పెనుమంట్రకు సోషల్ వెల్ఫేర్ డీడీ జె.ఆర్.లక్ష్మీదేవి, పెరవలికి జిల్లా బీసీ సంక్షేమాధికారి లక్ష్మీప్రసాద్, టి.నరసాపురానికి డీసీపీవో టీబీఎంఎం.కుమార్, తాడేపల్లిగూడెంకు డీపీవో ఎం.వి.రమణ, తాళ్ళపూడికి వ్యవసాయ శాఖ జేడీ గౌసియాబేగం, తణుకుకు అసిస్టెంట్ క్రేన్ కమిషనర్ ఎ.సీతారామారావు, ఉండికి డీఎస్‌డీవో సయ్యద్ అబ్దుల్ అజీజ్, ఉంగ్రాజవరానికి డిప్యూటీ కమిషనర్ లేబర్ ఎం.రామారావు, ఉంగుటూరుకు భూగర్భ జల శాఖ డీడీ ఎన్.రంగారావు, వీరవాసరానికి భీమవరం వ్యవసాయశాఖ ఏడీ ఎన్.శ్రీనివాసరావు, కుక్కునూరుకు ట్రైబల్ వెల్ఫేర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సి.హెచ్.వెంకటేశ్వరరావు, వేలేరుపాడు మండలానికి ఐటిడిఎ ప్రాజెక్టు వ్యవసాయశాఖాధికారి కె.ఆనందకుమార్‌లు ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు.

మునిసిపాలిటీలకు.. ఏలూరు నగరపాలక సంస్థకు డిప్యూటీ కలెక్టర్ కరుణకుమారి(9573216007), భీమవరం మునిసిపాలిటీకి అగ్రోనమి డీడీఏ టి.సుధారాణి(8886613024), జంగారెడ్డిగూడెం నగర పంచాయతీకి డివిజనల్ పంచాయతీ అధికారి వై.అమ్మాజీ(9441638669), కొవ్వూరుకు డ్వామా ఎపిడి ఎస్.వి.వి.సత్యనారాయణబాబు(9704600517), నరసాపురానికి లీగల్ మెట్రాలజి అసిస్టెంట్ కంట్రోలర్ ఎం.వెంకట్రావు(9398145564), నిడదవోలుకు డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎం.మోహన్‌రావు(9441143266), పాలకొల్లుకు దేవాదాయ శాఖ ఏసీ సి.హెచ్.దుర్గాప్రసాద్(9491000613), తాడేపల్లిగూడెంకు వ్యవసాయశిక్షణా కేంద్రం డీడీ జగ్గారావు(8886613014), తణుకు మునిసిపాలిటీకి వ్యవసాయశాఖ ఏడీ ఎం.పార్థసారథి (8886613005)లను నియమించారు. వీరంతా జన్మభూమి రోజువారీ నివేదికలను ఎప్పటికప్పుడు అందించాలని కలెక్టర్ సూచించారు.

వ్యాయామంతో ఆరోగ్యం, ఆయుష్షు

›› ఎస్‌పిఎఫ్ డీఐజి ఏసురత్నం

ఏలూరు క్రైం, డిసెంబర్ 31 : శారీరక వ్యాయామం వలన ఆరోగ్యంతోపాటు ఆయుష్షు కూడా పెంచుకోవచ్చని స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీఐజి కె.ఎస్.రత్నం అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ ప్రోత్సాహంతో ఎస్‌పీఎఫ్ సిబ్బంది శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు 1168 కిలోమీటర్ల అవగాహన సైకిల్ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ డిసెంబర్ 27న శ్రీకాకుళంలో ప్రారంభమైంది. జనవరి 7న ముగుస్తుంది. మార్గమధ్యలో ఏలూరుకు చేరుకున్న ఈ ర్యాలీ ఆదివారం ఉదయం ఏలూరు ఫైర్‌స్టేషన్‌లో తిరిగి ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సభలో ఎస్‌పీఎఫ్ డీఐజీ ఏసురత్నం మాట్లాడుతూ తమ శాఖలో ఐదువేల మంది ఉద్యోగులు ఉన్నారని, ఒక్కొక్క సైకిల్ 12 వేల నుంచి 50 వేల రూపాయల వరకు విలువ ఉంటున్నాయని, సిబ్బందికి 50 శాతం సబ్సిడీతో తమ డీజీ అందించారన్నారు. మూడేళ్ళ నుంచి తమ సిబ్బంది సైకిళ్ళను వినియోగిస్తున్నారని, దీని వల్ల వారు ఆరోగ్యవంతంగా ఉండడమే కాకుండా మెడికల్ క్లెయిమ్ బిల్లులు తగ్గిపోయాయన్నారు. ప్రతీ ఒక్కరూ శారీరక వ్యాయామం చేయడం వల్ల ఉల్లాసాన్ని పొందుతారని, ఆయుష్షును కూడా పెంచుకోవచ్చన్నారు. సైకిల్ తొక్కడం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని, వీలైనంత వరకు విధులకు సైకిల్‌ను వినియోగించాలని ఆయన సూచించారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్పీ కె.నరసింహులు మాట్లాడుతూ రోజుకు వంద కిలోమీటర్లు వంతున ఈ యాత్రను కొనసాగిస్తున్నామని చెప్పారు. 1500 మంది సిబ్బంది ఈ సైకిల్ యాత్రలో పాల్గొంటున్నారని అన్నారు. జిల్లా అదనపు ఎస్పీ వి.రత్న మాట్లాడుతూ సైకిల్‌ను వినియోగించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని అన్నారు. ఏఆర్ అదనపు ఎస్పీ ఎం.మహేష్‌కుమార్, ఏఆర్ డీఎస్పీ వి.ఎస్.వాసన్, ఏలూరు డీఎస్పీ కె.ఈశ్వరరావు, కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, ఫ్లాష్ టీమ్ సభ్యులు, మానవత సభ్యులు, వన్‌టౌన్ సీఐ అడపా నాగమురళీ, టూటౌన్ సీఐ జి.మధుబాబు, త్రీటౌన్ సీఐ పి.శ్రీనివాసరావు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. యాత్ర ఏలూరు నుంచి గుంటూరుకు వెళ్ళింది. అదనపు ఎస్పీలు వి.రత్న, ఎం.మహేష్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు.


ఏలూరులో సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్న దృశ్యం

మునిసిపల్ వర్కర్ల రాయబారాలు

ఏలూరు టూటౌన్, డిసెంబరు 31 : మునిసిపల్ పర్మినెంట్, కాంట్రాక్ట్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జనవరి 3న మునిసిపల్ కమిషనర్లు, చైర్మన్లతో రాయబారాలు జరపాలని వినతిపత్రాలు సమర్పించాలని ఏపీ మునిసిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. మున్సిపల్ పర్మినెంట్ సిబ్బందికి డీఏ బకాయిలు, జీపీఎఫ్ ఖాతాల వివరాలు ఇవ్వాలని, హెల్త్‌కార్డులు ఇవ్వాలని, కాంట్రాక్ట్ సిబ్బందికి జీవో 151 ప్రకారం కనీస వేతనాలు 12 వేలు ఇవ్వాలని, ఆగస్టు 2016 నుంచి ఎరియర్స్ ఇవ్వాలని, ఇంజనీరింగ్ సిబ్బందికి స్కిల్డ్, సెమిస్కిల్డ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ రాయబారాలు జరపాలని యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ధనాల వెంకట్రావు, బి.సోమయ్యలు తెలిపారు. ఏలూరు నగరపాలక సంస్థతోపాటు జిల్లాలోని ఎనిమిది మునిసిపాలిటీల్లో కార్మికులు రాయబారాలు జరుపుతారన్నారు.

చంద్రబాబు ప్రసంగాన్ని లైవ్ ద్వారా ప్రజలకు తెలియజేయండి

ఏలూరు కలెక్టరేట్, డిసెంబర్ 31 : జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు జరగనున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొనే గ్రామ సభలో ప్రసంగాన్ని లైవ్ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఎల్‌ఈడీ స్క్రీన్‌లు, టీవీ, ఇంటర్నెట్ సౌకర్యాన్ని సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి దినేష్‌కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ముఖ్యమంత్రి ప్రసంగ పాఠాన్ని స్వయంగా తిలకించి ఆలకించేలా చేసిన ఏర్పాట్లను ముందుగానే ప్రజలకు తెలియజేయాలన్నారు.



వైష్ణవాలయాల్లో విశేష పూజలు

ఏలూరు కల్చరల్, డిసెంబర్ 31 : నగరంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వైష్ణవ ఆలయాల్లో స్వామి వార్లను సర్వాంగ సుందరంగా అలంకరిస్తున్నారు. తెల్లవారు జాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. పలు ఆలయాల్లో ధనుర్మాస మహోత్సవాలు పురస్కరించుకుని ఆదివారం ధనుర్మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా స్థానిక అగ్రహారంలోని జనార్దన స్వామి ఆలయంలో స్వామివారు వరాహ అవతారంలో దర్శనమిచ్చారు. పవరుపేట వాసు దేవాలయంలో కూర్మావతారంలో స్వామివారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని శనివారపుపేట, చెన్నకేశవ స్వామి ఆలయంలో అమ్మవారినికి విశేష పూజలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణ, ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు విష్ణు, గోవింద నామం పారాయణం చేశారు.

సైకిల్ వినియోగంతో కాలుష్య నివారణ

ఏలూరు రూరల్, డిసెంబర్ 31 : ప్రతీ మనిషి మోటర్ సైకిల్‌ను విడనాడి సైకిల్ తొక్కడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని ఏలూరు నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యుడు పెదబాబు చెప్పారు. ఏలూరు విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కోసం 100 మంది సభ్యులతో ఏలూరు నగరంలో సైకిల్ ర్యాలీని ఆదివారం ఉదయం నర్సారావుపేట రోడ్డు ట్రాన్స్‌పోర్టు అధికారి సుబ్బారావు ప్రారంభించారు. నగరంలో రోజురోజుకు వాహనాల సంఖ్య పెరిగి కాలుష్యంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ మోటర్ సైకిల్‌ను విడనాడి సైకిల్‌పైవెళ్ళాలని సూచించారు. దీనివలన కార్బన్‌డయాక్సైడ్ గాలిలో తగ్గి వాతావరణ సమతుల్యత సాధ్యపడుతుందన్నారు. కో-ఆప్షన్ సభ్యుడు పెదబాబు మాట్లాడుతూ ఆరోగ్యం కోసం సైకిల్ తొక్కాలని, కాలుష్యం బారిన పడకుండా సమాజాన్ని రక్షించాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నాయకులు నాగభూషణం, సత్యం, పూడి భాస్కరరామం, డాక్టర్ రామకృష్ణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సాగు నీరందించాలి

ఏలూరు టూటౌన్, డిసెంబరు 31 : డెల్టాలో దాళ్వా సాగుకు శివారు ప్రాంతాలకు సాగునీరందక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ అన్నారు. స్థానిక అన్నేభవన్‌లో ఆదివారం కౌలు రైతుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వరినాట్లు పూర్తికాకుండానే వంతులవారీ విధానం అమలు చేస్తామని అధికారులు ప్రకటించడంతో రైతుల్లో ఆందోళన మొదలైందన్నారు. శివారు ప్రాంతానికి సాగునీరందించేలా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆయిల్ ఇంజన్లు ఏర్పాటు చేసి, నీరు తోడి రైతాంగానికి అందించాలన్నారు. ఖరీఫ్‌లో పంటరుణాలు ఇవ్వని కౌలు రైతులందరికీ రబీలో వడ్డీలేని పంటరుణాలు అందించాలన్నారు. కౌలు రైతులకు పంటరుణాలు ఇవ్వకుండా బ్యాంకర్లు మొండి చేయి చూపిస్తున్నారని ఆరోపించారు. సాగునీరు, పంటరుణాలు, రుణమాఫీ సమస్యలపై జన్మభూమిలో ప్రభుత్వాన్ని నిలదీయాలని కౌలు రైతులకు పిలుపునిచ్చారు.

పాలనలో ప్రజలకు భాగస్వామ్యం

ఏలూరు టూటౌన్, డిసెంబరు 31 : మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా పాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించేందుకు ప్రధానిమోదీ ప్రజలకు దగ్గరవుతున్నారని బీజేపీ రాష్ట్రసమితి సభ్యుడు చలమల సత్యనారాయణ తెలిపారు. ఆదివారం వన్ టౌన్‌లో గడియారపు స్తంభం వద్ద ప్రతీ నెల చివరి ఆదివారం 11గంటలకు జరిగే మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు తిలకించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.దుర్గారావు, పి.హరినారాయణ, యోగి వెంకటనరసింహారావు, జి.వీర్రాజు, యు.శ్రీకృష్ణ, శెట్టి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సైకిల్‌పై శబరిమలకు

ఏలూరు కల్చరల్, డిసెంబర్ 31 : ఏలూరు 48వ డివిజన్ లక్ష్మీవారపుపేటకు చెందిన ఐదుగురు అయ్యప్ప భక్తులు ఆదివారం సైకిల్‌పై శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్ళారు. అదే ప్రాంతానికి చెందిన యానా శ్రీనివాస్, చాగంటి దుర్గాప్రసాద్, శాంతా శివశంకర్, శాంతా నాగేశ్వరరావు, టి.వి.ఎస్.ఎన్.మూర్తి ఆదివారం ఉదయం శ్రీ మహాలక్ష్మమ్మ ఆలయంలో గొందేసి గోవిందస్వామి గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిలో టి.వి.ఎస్.ఎన్.మూర్తి మూడోసారి సైకిల్‌పై బృందంతో శబరిమల బయలుదేరి వెళ్ళారు. 1270కిలోమీటర్లను రోజుకు 100 కిలోమీటర్ల చొప్పున వెళ్ళి జనవరి 13వ తేదీ నాటికల్లా శబరిమల చేరుకుని జ్యోతి దర్శనం చేసుకుంటామన్నారు.

చెత్త సేకరణకు సహకరించాలి

ఏలూరు టూటౌన్ : నగరాన్ని పరిశుభ్రనగరంగా తీర్చిదిద్దేందుకు ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్ కోరారు. ఏలూరు కార్పొరేషన్ కార్యాలయంలో వాహనాలపై స్టిక్కర్లు అంటించి ప్రజలను చైతన్యపరిచే స్వచ్ఛభారత్ స్టిక్కర్లను మేయరు విడుదల చేశారు.

ఏలూరు



నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఏలూరు సిటీ, డిసెంబర్ 31 :నియోజకవర్గ ప్రజలంతా నూతన సంవత్సరంలో సుఖశాంతులతో సంతోషంగా గడపాలని ఎమ్మెల్యే బడేటి బుజ్జి తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలన్నారు. నియోజకవర్గ సమస్యలను తనకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తానన్నారు.

నేడు రిక్రియేషన్ క్లబ్ ప్రారంభం

ఏలూరు టూటౌన్, డిసెంబరు 31 : ఆలిండియా పోస్టల్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం రిక్రియేషన్ క్లబ్‌ను ప్రారంభించనున్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుజ్జి, తదితరులు హాజరవుతారని సంఘ కార్యదర్శి బాపిరాజు తెలిపారు.

న్యూ ఇయర్ జోష్..!

(ఏలూరు సిటీ) : న్యూఇయర్ వచ్చేసింది. మార్కెట్ అంతా సందడే. ఎక్కడ చూసినా బొకేలే దర్శనమిస్తున్నాయి. 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేయడం కోసం రకరకాల బొకేలను మార్కెట్‌లో అమ్మకాలకు ఉంచారు. వీటితోపాటు పండ్లతో ఆకర్షణీయంగా తయారు చేసిన బొకేలు కూడా మార్కెట్‌ను చుట్టుముట్టాయి. రకరకాల బొకేలను ఆఫర్ల ధరలకే అందిస్తున్నారు. యాపిల్, కమలాలు, బత్తాయిలు, దానిమ్మ, ద్రాక్ష, డ్రైఫ్రూట్స్ వంటి పండ్లను ఆకర్షణీయంగా ప్యాకింగ్ చేసి మార్కెట్‌లో అమ్ముతున్నారు. స్నేహితులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలిపేవారు ఎక్కువ సంఖ్యలో ఈ పండ్లను కొనుగోలు చేయడం కనిపిస్తోంది. వివిధరకాల బొకేలు మార్కెట్‌లో కనిపిస్తున్నాయి. వీటితోపాటు రకరకాల పూలతో తయారుచేసిన బొకేలకు కూడా డిమాండ్ పెరిగింది. వెదురుతో తయారుచేసిన బుట్టల్లో పెద్దపెద్ద బొకేలు మార్కెట్‌లో అమ్మకాలు జరుగుతున్నాయి. బొకేల ధరలు 50 రూపాయల నుంచి 500 రూపాయల వరకు ఉన్నాయి.

పర్యావరణానికి ప్రతీకగా బొకేల స్థానే మొక్కలు : పర్యావరణానికి దీటుగా బొకేలు స్థానే మొక్కలు దర్శనమిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ కోసం ఈ సారి కొత్తగా బొకేలు వదులు క్రోటాన్స్ మొక్కలను అమ్మకాలు చేస్తున్నారు. ఇలా జిల్లాలో పలుచోట్ల ఇదే రీతిలో అమ్మకాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ సారి పర్యావరణానికి ప్రాధాన్యత ఇచ్చి వాతావరణ సమతుల్యతను పెంచడానికి వీలుగా నూతన సమయంలో స్నేహితులకు, శ్రేయోభిలాషులకు, సోదరసోదరీమణులకు బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపేకంటే మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు చెబితే పర్యావరణాన్ని రక్షించినట్లు అవుతుందని ఆ విధంగా బొకేలు ఏర్పాటు చేశారు.

బిర్యానీ డిస్కౌంట్‌లు : న్యూఇయర్ పార్టీలకు సంబంధించి బిర్యానీ ప్యాకింగ్ చేసి రకరకాల ఆఫర్లతో అమ్ముతున్నారు. 180 రూపాయలకే బిర్యానీ ప్యాకెట్‌తోపాటు మరో బిర్యానీ ప్యాకెట్టు అమ్ముతున్నారు. ఒక బిర్యానీ ప్యాకెట్ కొంటే 750 ఎంఎల్ డ్రింక్ ఉచితంగా అందిస్తున్నారు.



వినియోగదారులతో రద్దీగా ఉన్న మార్కెట్

సందడంతా యువతదే..

ఏలూరు కల్చరల్, డిసెంబర్ 31 : నగరవాసులు నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి 7 గంటల నుంచి కొత్త సంవత్సర సందడి కనిపించింది. యువతలో ఉత్సాహం ఉరకలు వేసింది. కొంతమంది యువకులు బైక్‌పై విన్యాసాలు చేస్తూ సంబరాలు జరుపుకుంటే కుటుంబ సమేతంగా మహిళలు ఇళ్ళల్లో సరదాగా గడిపారు. నగరంలో ఎక్కడ చూసినా సందడిగా మారింది. రాత్రి 12 గంటలుకాగానే నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువకులు బాణాసంచా కాల్చారు.

వీధుల్లో మహిళల రంగవల్లులు .. కొత్త సంవత్సరం వేడుకలతో మహిళలు బిజీగా గడిపారు. ఇళ్ళ ముందు, అపార్టుమెంట్ల ప్రాంగణాల్లో ముగ్గులతో మహిళలు సందడి చేశారు. 2017కు గుడ్‌బై చెబుతూ కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు ముఖ్యంగా యువత వేడుకలు చేసుకున్నారు. వేడుకలను దైవ సన్నిధిలో జరుపుకోవాలని భావించిన వారంతా గుడికి, చర్చిలకు వెళ్ళి ప్రార్థనలు జరుపుకున్నారు. కొత్త సంవత్సరం తొలి గడియలు దేవుని సన్నిధిలో గడిపారు.



జానపద నృత్యం చేస్తున్న చిన్నారులు



వేంకటేశ్వర స్వామికి లక్ష తులసి పూజ చేస్తున్న భక్తులు

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం

ఏలూరు కల్చరల్, డిసెంబర్ 31 : స్థానిక రామచంద్రరావుపేటలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం స్వామివారికి లక్ష తులసి పూజతో విశేష పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలు చేసి పూజ చేశారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఏలూరుకు చెందిన శ్రీనివాస భజన మండలి వెంకటేశ్వర గానామృతం ఆకట్టుకుంది. తదుపరి అభినయ నృత్యభారతి నిర్వాహకులు డి. హేమసుందర్ శిష్య బృందంచే కూచిపూడి, జానపద నృత్యాలు ప్రేక్షకులను రంజింపజేశాయి.

భాష్యంలో నూతన సందడి

ఏలూరు ఎడ్యుకేషన్, డిసెంబరు 31 : బెనర్జీపేట భాష్యం హైస్కూల్‌లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. భాష్యం విద్యాసంస్థల జోనల్ అధికారి ఎ.శివన్నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ జి.కోటేశ్వరరావు 25 సంవత్సరాల భాష్యం విద్యాసంస్థల రజతోత్సవ కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ చదువులమ్మ చెట్టునీడలో ప్రతీ ఏటా ఒక నవ వసంతంలా విద్యలో ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు గ్రీటింగ్‌కార్డులు, మిఠాయిలను అందజేశారు. భాష్యం చాంప్స్ ప్రిన్సిపాల్ బి.సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.



కేక్‌ను కట్‌చేస్తున్న ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, తదితరులు

ఆపస్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఏలూరు ఎడ్యుకేషన్, డిసెంబరు 31 : స్వామి వివేకానంద ప్రథమ శిష్యురాలు నివేదిత 150వ జయంతి సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆమె ముఖచిత్రంతో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయసంఘం (ఆపస్) నూతన సంవ త్సర క్యాలెండర్‌ను ముద్రించడం అభినందనీయమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఆర్.సూర్యారావు అన్నారు. ఆదివారం ఏలూరులోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఆపస్ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. భారతీయ సంస్కృతి పట్ల ఆకర్షితురాలైన నివేదిత దేశ ధార్మిక వికాసానికి కృషి చేశారని భార తీయ విజ్ఞాన వేదిక నాయకుడు చంద్రశేఖర్ అన్నారు. కార్యక్రమంలో ఆపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కెఎస్‌వికె రాజ్‌కుమార్, ఘంటసాల గణపతి, మహిళా విభాగం నాయకురాలు విఎస్ఎస్‌కె కళ్యాణి, నాగరాజు, జగదీష్, శ్రీరాములు పాల్గొన్నారు.

ఏడాదికి 500 ఆలయాలు నిర్మిస్తాం

మంత్రి పైడికొండల మాణిక్యాలరావు

మొగల్తూరు, డిసెంబర్ 31 : రాష్ట్రంలో గిరిజన, ఎస్సీ, ఎస్టీ, బీసీ నివాస ప్రాంతాల్లో ఏడాదికి 500 దేవాలయాలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు తెలిపారు. ఆదివారం మొగల్తూరు మండలం మోడిలో బీజేపీ మండలాధ్యక్షుడు దాసరి బాబి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన, బీసీ, ఎస్సీ, ఎస్టీలు కోరుకున్న దేవుడి ఆలయాన్ని రూ.5 నుంచి 8లక్షలతో దేవాదాయ శాఖ, టీటీడీ సహకారంతో నిర్మాణాలు చేపట్టామన్నారు. ఇప్పటి వరకూ 150 ఆలయాల నిర్మాణం పూర్తి చేశామని, మిగిలినవి త్వరలో నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రాలైన శ్రీశైలం మల్లిఖార్జునస్వామి ఆలయాన్ని రూ.250 కోట్లు, విజయవాడ కనదుర్గమ్మ ఆలయం రూ.200 కోట్లు, శ్రీకాళహస్తి ఈశ్వరుడు ఆలయాన్ని రూ.150కోట్లు వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అన్ని పుణ్యక్షేత్రాల్లోనూ అన్నప్రసాదం అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని దేవాదాయశాఖకు చెందిన 2లక్షల ఎకరాలు అన్యాక్రాంతమైనట్టు గుర్తించగా ఆ భూములపై సర్వోన్నత న్యాయస్థానం వరకూ వెళ్ళి ఈ ఏడాది 50వేల ఎకరాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. దేవాలయాల్లో ఆధ్యాత్మిక చింతన కలగచేయడంతో పాటు, విద్య, ఆరోగ్య, సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

● పూర్ణకుంభ స్వాగతంపై నిబంధనలు...

దేవాదాయ దర్శనానికి వచ్చే వీఐపీల విషయంలో పూర్ణకుంభ స్వాగతం చేసే విషయంలో కొత్త నిబంధనలు విధించామని మంత్రి మాణిక్యాలరావు తెలిపారు. మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు ఎన్ని సార్లు ఆలయాన్ని దర్శించుకున్నా ఒకసారి వచ్చినప్పుడు మాత్రమే పూర్ణకుంభం స్వాగతం పలుకుతారని ముఖ్యమంత్రి, గవర్నర్, హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి హోదా కలిగిన వారు ఎన్నిసార్లు స్వామి దర్శనానికి వచ్చినా వారికి అన్నిసార్లు పూర్ణకుంభ స్వాగతం ఉంటుందన్నారు.సమావేశంలో నరసాపురం, తాడేపల్లిగూడెం నియోజకవర్గ బీజేపీ కన్వీనర్‌లు గునిశెట్టి శ్రీనివాస్, నరిసే సోమేశ్వరరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి మాణిక్యాలరావు

సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	31	18
భీమవరం	30	18
తణుకు	30	20
తాడేపల్లిగూడెం	30	20
నరసాపురం	30	19
పాలకొల్లు	30	19
నిడదవోలు	30	20
కొవ్వూరు	30	19
జంగారెడ్డిగూడెం	30	20

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	14
రాణి చిన్నయమ్మారావు సదనం	28
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	6
ఆండాళ్ సదనం	3
పద్మావతి సదనం	3
ధర్మ అప్పరాయ సదనం	108
కాటేజీలు	15

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	89.00
లైవ్ రిటైల్	104.00
విత్ స్కిన్	146.00
స్కిన్ లెస్	172.00

గుడ్డు ధర ఒక్కింటికి రూ. 3.65

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	30,260
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	28,400
వెండి (కేజీ)	39,560

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 70
శనగపప్పు	రూ. 65
వేపుడు శనగపప్పు	రూ. 75
పెసర పప్పు	రూ. 70

మౌజన్ హత్య హేయమైన చర్య : షరీఫ్

ఏలూరురూరల్, డిసెంబర్ 31 : రాజమహేంద్రవరంలో మసీదు మౌజన్‌ను అతి దారుణంగా హత్య చేయడం హేయమైన చర్యని శాసన మండలి విప్, ఎమ్మెల్సీ షరీఫ్ అన్నారు. ఏలూరు అంజుమన్-ఎ-ముహాఫిజుల్ ఆధ్వర్యంలో షరీఫ్‌కు శాసన మండలి విప్‌గా నియమించడం పట్ల ఆదివారం సత్కారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవిత్రమైన మసీదులో మౌజన్ హత్య సభ్య సమాజం తలదించుకునే దారుణ సంఘటనగా ఆయన అభివర్ణించారు. కులమతాలకతీతంగా ఇటువంటి ఘటనలు ప్రతీ ఒక్కరూ ఖండించాలన్నారు. హత్యపై ఐదు బృందాలతో ప్రభుత్వం విచారణ నిర్వహిస్తుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు తీసుకునేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. అలాగే రాష్ట్రంలో ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. 660 ఉర్దూ టీచర్ పోస్టులు భర్తీకి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఇమామ్ ఇస్లాముద్దీన్ సల్ఫీ, అంజుమన్-ఎ-ముహాఫిజుల్ సెక్రటరీ ఎం.డి.సాదిక్, అధ్యక్షుడు ఎస్.ఎం.అక్బర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ షరీఫ్‌ను సత్కరిస్తున్న అంజుమన్-ఎ-ముహాఫిజుల్ సభ్యులు

గృహ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలి



విలేకరులతో మాట్లాడుతున్న రామ్మోహన్

తణుకు : పట్టణ పరిధిలోని మూడవ వార్డులో గల పి.వేమవరం, ద్వారకానగర్ లేఅవుట్‌లో గృహ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని కొనుగోలుదారులు అధికారులను కోరారు. ఆదివారం తణుకు మూడో వార్డులోని ద్వారకానగర్ లేఅవుట్‌లో గల స్థలం వద్ద పలువురు కొనుగోలు దారులు విలేకరులతో మాట్లాడారు. 2010వ సంవత్సరంలో అప్పటి ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఎన్.వెంకట సుబ్బారావు, కె.పెద్దిరాజు, జి.నర్సింహరావు స్థలాలను ప్లాట్‌లుగా విడదీసి విక్రయించారన్నారు. అయితే సంబంధిత లేఅవుట్‌లకు డెవలప్‌మెంట్‌కు సంబంధించి ఫీజులు చెల్లించకపోవడం వల్ల మునిసిపల్ అధికారులు లేఅవుట్‌లలో కొనుగోలు చేసిన వారికి ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం లేదన్నారు. డెవలప్‌మెంట్‌కు సంబంధించి నిధులు చెల్లించకపోవడం వల్ల ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం లేదని ఇదే విషయం లేఅవుట్‌లు వేసి వారికి పురపాలక సంఘ అధికారులకు తెలియజేసినా ఫలితం లేదన్నారు. దీనివల్ల సంవత్సరాలు గడుస్తున్నా ఇల్లు కట్టుకోవడానికి అనుమతులు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. స్థలాలు విక్రయించే సమయంలో అనుమతులు లేని లేఅవుట్‌లలో స్థలాలు అమ్మి మోసం చేశారని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని బాధితులు కోరుతున్నారు. కార్యక్రమంలో బొద్దాని శ్రీనివాస్, వి.రామ్మోహన్, చిలుకూరి రాంబాబు, నెక్కంటి పకీర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలి

పోలవరం, డిసెంబర్ 31 : పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసం ప్రధాన మంత్రి కార్యాలయంలో ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీని కోరినట్టు ఆర్థికవేత్త పెంటపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం పోలవరంలో నిర్వాసితులతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి నూరు శాతం నిధులు అందించడం శుభపరిణామమన్నారు. అయితే ప్రాజెక్టు పనులు నేరుగా కేంద్రం నుంచి వచ్చిన పలు శాఖల అధికారులు పరిశీలిస్తున్నట్టుగానే నిర్వాసితులకు అందించే పునరావాసంపై కూడా వారు దృష్టి సారించాలన్నారు. ప్రాజెక్టు వ్యయం 8 వేల కోట్ల నుంచి 75 వేల కోట్లకు పెంచినప్పుడు నిర్వాసితులకు అందించే పునారావాస ప్యాకేజీని ఎందుకు పెంచరని ఆయన ప్రశ్నించారు. పోలవరం వల్ల ఐదు లక్షల మంది నిరాశ్రయులవుతున్నారని, వీరందరికీ న్యాయం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో చొరవ చూపడం లేదన్నారు. నిర్వాసితులకు పునరావాసం అందించి ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాల్సి ఉన్నా ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. ముంపు గ్రామాల్లో నిర్వాసితులను ఖాళీ చేయించిన అధికారులకు పునరావాస గ్రామంలో ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇలా అన్నీ విషయాలపై గత నెలలో ప్రధాని మోదీని కలిసి వివరించానని అన్నారు. కనీసం కొత్త సంవత్సరంలో నైనా నిర్వాసితులకు న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



పుల్లారావుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.

కర్కాటకరాశి: (జూన్22-జులై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

సింహరాశి: (జులై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ప్రమాదాలు

రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వృద్ధుడి మృతి

నిడదవోలు, డిసెంబరు 31: నిడదవోలు శివారులో ఆదివారం గుర్తు తెలియని రైలు నుంచి గుర్తు తెలియని వృద్ధుడు జారిపడి మృతి చెందాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ పరమహంస తెలిపిన వివరాల ప్రకారం నిడదవోలు శివారులో సుమారు 75 సంవత్సరాల వయస్సు గల వృద్ధుడు గుర్తు తెలియని రైలు నుంచి జారిపడి సంఘటనా స్థలంలోనే మృతి చెందాడని, అతని వద్ద గోదావరి స్టేషన్ నుంచి నిడదవోలు రైల్వే స్టేషన్‌కు టికెట్ ఉందని తెలిపారు. మృతుడి ఒంటిపై తెల్ల లుంగీ, పొడుగు చేతుల తెలుపు రంగు చొక్కా, దానిపై ఆలీవ్‌గ్రీన్ రంగు చొక్కాను కూడా ధరించి ఉన్నాడని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. వివరాలు తెలిసిన వారు 92474 03097 నెంబరులో సంప్రదించాలన్నారు.

బస్సును ఢీకొన్న బైక్.. ఇద్దరికి గాయాలు

తాడేపల్లిగూడెం క్రైం, డిసెంబరు 31: తాడేపల్లిగూడెం రెండవ ఫ్లైఓవర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలికి తీవ్రగాయాలు కాగా మోటార్‌సైకిలిస్టుకు గాయాలు అయ్యాయి. ఆసుపత్రి సిబ్బంది తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాడేపల్లిగూడెం నుంచి పడాల వైపు మోటార్‌సైకిల్‌పై వెళ్తున్న మీనవల్లూరుకు చెందిన గుణ్ణం మల్లికార్జునరావును ప్రత్తిపాడుకు చెందిన గేదెల కోటమ్మ లిఫ్ట్ అడిగి మోటార్‌సైకిల్ ఎక్కింది. రెండో ఫ్లైఓవర్ సమీపంలోకి వచ్చేసరికి బస్సును ఢీకొని మోటార్‌సైకిల్ పడిపోవడంతో కోటమ్మకు తీవ్ర గాయాలు కాగా మల్లికార్జునరావుకు గాయాలయ్యాయి. వీరిని 108లో ఏరియా ఆసుపత్రికి తరలించారు. కోటమ్మ పరిస్థితి విషమంగా ఉండటంతో తణుకులోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

మోటార్‌సైకిల్ ఢీకొని వాచ్‌మన్‌కు గాయాలు

తాడేపల్లిగూడెం అర్బన్, డిసెంబరు 31: నడుచుకుంటూ రోడ్డు దాటుతున్న వ్యక్తిని మోటార్ సైకిల్‌తో ఢీకొట్టడంతో గాయాలైన సంఘటన తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్డులోని కన్యకాపరమేశ్వరీ ఆలయం వద్ద ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, ఆసుపత్రి సిబ్బంది తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొబ్బరితోటకు చెందిన పిడుగు నాగేశ్వరరావు ఒక లాడ్జీవద్ద వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి పనికి వెళ్తుండగా మోటార్‌సైకిల్ వెనుక నుంచి ఢీకొట్టడంతో అతనికి గాయాలయ్యాయి. వెంటనే అతన్ని ప్రైవేటు వాహనంలో తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

గోదావరి లంకలో గుర్తుతెలియని మృతదేహం

తాళ్లపూడి, డిసెంబరు 31: బల్లిపాడు గోదావరి లంకలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయ్యిందని ఎస్‌ఐ కే అశోక్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం ఈ సమాచారం పోలీసులకు అందడంతో లంకలో నుంచి మృతదేహాన్ని వెలికితీశారు. ప్రాథమిక ఆధారంగా మృతుడు హైదరాబాద్‌కు చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

భర్త వేధింపులు భరించలేక భార్య ఆత్మహత్య

» జిన్నూరు శివారులో ఘటన

» కుమారుడి ఫిర్యాదు.. తండ్రిపై కేసు

పోడూరు, డిసెంబర్31: భర్త వేధింపులు తట్టుకోలేక ఒక వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. పోడూరు ఎస్‌ఐ కె.రామకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పోడూరు మండలం జిన్నూరు శివారు భూపయ్యచెర్వుకు చెందిన గిరిగి ఏసుబాబు, ఈశ్వరి(41) భార్యాభర్తలు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కొద్దిరోజుల నుంచి భార్య ఈశ్వరిని ఆమెపేరు మీద ఉన్న సెంటున్నర స్థలం అమ్మేద్దామంటూ రోజూ భర్త ఏసుబాబు వేధిస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు. ఈక్రమంలోనే శనివారం రాత్రి ఏసుబాబు భార్య ఈశ్వరిని దుర్భాషలాడి వేధించాడని దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగగా బంధువులు పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈశ్వరి మృతి చెందిందన్నారు. మృతదేహానికి పంచనామా నిర్వహించినట్టు ఆయన తెలిపారు. కుమారుడు సత్యప్రకాష్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి



రోడ్డు పక్కన వెంకన్న మృతదేహం

ఆకివీడు, డిసెంబర్31: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆకివీడులో చోటు చేసుకుంది. స్థానిక శాంతినగర్‌కు చెందిన బొంగు వెంకటేశ్వరరావు అనే వెంకన్న (49) ఆదివారం రాత్రి అయిభీమవరం రోడ్‌లోని శివసాయి రైస్‌మిల్లు సమీపంలో రోడ్డు పక్కన మృతి చెంది ఉన్నాడు. వెంకన్న కూలిపని చేస్తుంటాడు. మోటారు సైకిల్ ఢీకొట్టి వెళ్ళిపోయినట్టు స్థానికులు తెలుపుతున్నారు. వెంకన్నకు భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. పెద్ద కుమార్తెకు పెళ్ళి చేశాడు. ఇటీవల వెంకన్న భార్యతో గొడవ పడడంతో కుమార్తెను తీసుకుని ఆమె శ్రీకాకుళం వెళ్ళిపోయినట్టు తెలిపారు. వెంకన్న అక్క వద్ద ఉంటున్నాడని తెలిపారు. వెంకన్న తల వెనుక భాగంలో తీవ్ర గాయం ఉందని పోలీసులు తెలిపారు. ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లాకు పేటలో భారీ అగ్ని ప్రమాదం

» సుమారు రూ.18 లక్షల ఆస్తి నష్టం

» విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణం..?

నరసాపురం, డిసెంబర్ 31: పట్టణంలోని లాకుపేటలో ఆదివారం రాత్రి రియల్ ఎస్టేట్ వ్యాపారి కటకంశెట్టి ముత్యాలరావు నివాసంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సుమారు రూ.18 లక్షలు ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా వేస్తున్నారు. సుమారు 40 కాసుల బంగారంతో పాటు పాస్ పోర్టులు, ఏసీ, వాషింగ్ మిషన్, టీవీ ఇతర గృహోపకరణలు మంటలకు దగ్ధమయ్యాయి. ఇటీవల ముత్యాలరావు అల్లుడు పడాల మురళి దుబాయి నుంచి పండగకు వచ్చాడు. ఆయన, కుటుంబ సభ్యుల పాస్‌పోర్టుతో పాటు బట్టలు కూడా కాలి బూడిదయ్యాయి. ప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా భావిస్తున్నారు. సమాచారం తెలిసిన వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి మంటల్ని అదుపు చేశారు.

కారు ధ్వంసం చేశారంటూ ఫిర్యాదు

భీమవరంక్రైం, డిసెంబర్31: పార్క్ చేసిన తన కారును బొలేరో ట్రక్కు వాహనం గల డ్రైవర్ అతివేగంగా నడిపి ఢీకొట్టి ధ్వంసం చేశాడంటూ కాళ్ళ మండలం లక్ష్మీనరసింహపురానికి చెందిన వీరవల్లి శ్రీనివాస్ వన్‌టౌన్ పోలీసులకు ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. శ్రీనివాస్ తన స్నేహితుడితో కలిసి తన డిజైర్ కారుపై భీమవరం పట్టణం వచ్చి పృథ్వీ డిజిటల్ షాపు సమీపంలో పార్క్ చేసి లోపలికి వెళ్లారు. బయటకు వచ్చేసరికి ఒక బొలేరో ట్రక్కు వాహనం డ్రైవర్ తన వాహనాన్ని ఢీకొట్టి ధ్వంసం చేసి వెళ్ళిపోయినట్టుగా అక్కడి వారు చెప్పడంతో శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ ట్రక్కు వాహనం పాలకొల్లు వైపు వెళ్ళినట్టుగా ఫిర్యాదు చేశారు. అతనిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హెచ్‌సీ ఎస్.వెంకట్రావు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

ఏలూరుక్రైం, డిసెంబర్ 31: పేకాట ఆడుతున్నట్టు ఏలూరురూరల్ సీఐ కె.వెంకటేశ్వరరావుకు సమాచారం అందడంతో ఆయన ఆదేశాల మేరకు రూరల్ ఎస్‌ఐ కె.నాగేంద్రప్రసాద్ తన సిబ్బందితో దాడి చేశారు. ఏలూరు రూరల్ మండలం వెంకటాపురం పంచాయతీ గ్రీన్‌సిటీ వెనుక కాల్వ గట్టుపై పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.3,790లు నగదును స్వాధీనం చేసుకున్నారు.

మండపాకలో ఆరుగురు..

తణుకు, డిసెంబర్ 31: తణుకు మండలం మండపాక గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్టు రూరల్ ఎస్‌ఐ సీహెచ్‌వీ రమేష్ తెలిపారు. ఆదివారం మండపాక సమీపంలో పేకాట ఆడుతున్నట్టు వచ్చిన సమాచారం మేరకు దాడి చేశామన్నారు. వారి నుంచి రూ.5,110 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.

జిల్లాలో పోలీస్ యాక్ట్ 30 విధింపు

ఏలూరుక్రైం, డిసెంబర్ 31: జిల్లాలోని శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం ఇండియన్ పోలీస్ యాక్ట్ 1860లోని సెక్షన్ 30ని విధిస్తూ జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ఉన్న ఏలూరు, నరసాపురం, కొవ్వూరు, జంగారెడ్డిగూడెం, పోలవరం సబ్ డివిజన్ల పరిధిలో ఉన్న అన్ని ప్రాంతాల్లో పోలీసు యాక్ట్ అమలవుతుందన్నారు. ఎవరైనా ర్యాలీలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, బహిరంగ సభలు నిర్వహించకూడదన్నారు. మైకులను వినియోగించకూడదని, ఎవరైనా అవసరాన్ని బట్టి వినియోగించాలంటే ముందస్తుగా పోలీసు అనుమతి పొందాలన్నారు. పేకాటలు, కోడిపందాలు, గుండాటలు నిషేధమని, ఎవరైనా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టప్రకారం అరెస్టు చేస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపినా, ప్రజా జీవనానికి ఇబ్బందులు కలిగించినా, రోడ్లపై తాగి తిరుగుతూ ఇతరులకు ఇబ్బంది కలిగించినా, ఎక్కువ శబ్దాలతో వాహనాలు నడిపినా, సైలెన్సర్లు తీసి వాహనాలు నడిపినా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని ఎస్పీ తెలిపారు. పోలీసు యాక్ట్ అమలు ఒకటవ తేదీ నుంచి 31వ తేదీ అర్ధరాత్రి వరకు అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ తెలిపారు. జిల్లాలోని పోలీసు అధికారులు నిబంధనలు పటిష్ఠంగా అమలు చేయాలంటూ ఆదేశాలను ఎస్పీ జారీ చేశారు.

మద్యం మత్తులో...

» ఎస్‌ఐతో పాటు సిబ్బంది పైనా తాగుబోతు దాడి... కేసు నమోదు



పోలీసులపై దాడికి పాల్పడిన వ్యక్తి (మధ్యలో వ్యక్తి)

తణుకు, డిసెంబర్ 31: రాష్ట్రపతి రోడ్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ముక్కోటి ఏకాదశి ఉత్సవాల నేపథ్యంలో శనివారం అర్ధరాత్రి పోలీసులకు, సాయి కుమార్ అనే వ్యక్తికి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఘర్షణలో హోంగార్డు, కానిస్టేబుల్ తోపాటు ఎస్‌ఐపైన దాడి చేశారు. సాయి కుమార్ మద్యం తాగి ఉండటం వల్లనే పోలీసులపై దాడి చేశారని చెబుతున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రోడ్డుపక్కన ఏర్పాటు చేసిన వేదిక వద్ద శనివారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమం పూర్తిఅయిన తరువాత పోలీసులు అక్కడికి చేరుకుని అందరికి వెళ్లిపోమన్న సందర్భంలో వేల్పూరుకు చెందిన జక్కంశెట్టి సాయికుమార్‌కు హోంగార్డు బోసు, కానిస్టేబుల్‌మూర్తిల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో మాటామాటా పెరగడంతో పోలీసులపై సాయికుమార్ చెయ్యి చేసుకున్నాడు. ఈ విషయం పట్టణ ఎస్‌ఐ ఆదినారాయణకు తెలియడంతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ అప్పటికే అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొనిఉంది. ఎస్‌ఐ సర్దిచెప్పబోగా సాయికుమార్ ఎస్‌ఐపైన దురుసుగా ప్రవర్తించడంతో పాటు చెయ్యి చేసుకున్నట్టు స్థానికులు చెబుతున్నారు. కానిస్టేబుల్ మూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జక్కంశెట్టి సాయి కుమార్‌పై కేసు నమోదు చేశారు. కేసును ఎస్‌ఐ ఆదినారాయణ దర్యాప్తు చేస్తున్నారు.

సంతోషంగా.. సాగిపోవాలి

Happy New Year 2018

పాలకొల్లు టౌన్/తాడేపల్లిగూడెం అర్బన్ /కొవ్వూరు

టాటా వీడుకోలు.. బైబై ఇంక సెలవు.. అంటూ 2017 వెళ్లిపోయింది... వస్తున్నా.. వస్తున్నా.. మీకోసం వస్తున్నా అంటూ 2018 వచ్చేసింది. మరి కొత్త సంవత్సరం వచ్చిందంటే మాటలా.. ఉల్లాసంగా.. ఉత్సాహంగా

కొత్త.. సందడే!

గడపాల్సిందే.. పాత సంవత్సరానికి గుడ్‌బై చెబుతూ.. కొత్త సంవత్సరానికి ఆనందంగా స్వాగతం పలికాల్సిందే.. అందుకే ఈ హడావుడంతా.. నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు పూల, పండ్లు, బేకరీ, స్వీటు షాపులు, బిర్యానీ, వస్త్రాలు, బోకేల షాపుల వారు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు.

ప్రశాంతమైన జిల్లాగా తీర్చిదిద్దుతా..



పశ్చిమగోదావరి జిల్లా అంటే ప్రశాంతతో పాటు పచ్చదనంతో నిండి ఉండే జిల్లాగా కీర్తిగడించింది. ఇలాంటి జిల్లాలో అసాంఘిక శక్తులు చెలరేగడంతో అశాంతత ఏర్పడింది. ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరించి ప్రజల సహకారంతో ప్రశాంతమైన జిల్లాగా తీర్చిదిద్దుతాం.. ప్రశాంతమైన జిల్లాలో ప్రజలంతా సుఖ శాంతులతో నూతన సంవత్సరంలో తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించి ఆరోగ్యంగా ఉండాలి.

- రవిప్రకాష్, జిల్లా ఎస్పీ

మీకు ఆహ్లాదం.. మాకు ఆనందం...

అధికారులు, నాయకులు, మిత్రులకు అభినందనలు తెలిపేందుకు తమ స్థాయికి తగ్గట్టుగా పూలబోకేలు, దండలు ఇవ్వడం ఆనవాయితీ. ఈ రోజు వీటికి కూడా డిమాండ్ ఎక్కువే. పూలదండలు సాధారణ సైజువి రూ. 120 నుంచి రూ. 150 వరకూ ఉన్నాయి.గజమాలలు ఆర్డర్‌పై తయారు చేస్తు న్నారు. ఒక్కో దండ ధర వెయ్యి రూపాయల పైమాటే. గులాబీల ధరలు కూడా దేశవాళీ వాటివి అయితే కిలో రూ.1200, బెంగళూరు రకం అయితే ఒకొక్కటీ రూ.10లు. అదే విధంగా బోకేలు సైజుని బట్టి రూ. 120 నుంచి ప్రారంభమై రూ.4 వేల వరకూ వివిధ రకాల బోకేలను సిద్ధం చేస్తున్నారు. అయితే రూ.4 వేలు విలువైన పూలబోకేను 125 గులాబీలతో తయారు చేశారు. అధిక ధరకు విక్రయించే బోకేలను మాత్రం ఏవరైనా ఆర్డర్ ఇస్తేనే తయారుచేస్తారు.



తాడేపల్లిగూడెంలో కిటకిటలాడుతున్న బేకరీ



తాడేపల్లిగూడెంలో స్వీట్స్‌తో నిండుగా..

పండు తింటేనే ఆరోగ్యం.. చాలా మంది కొత్త ఏడాదిలో తమకు ఇష్టమైన వారికి పండ్లు ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది.. అయితే డిమాండ్‌కి అను గుణంగా ధరలు పెంచేస్తున్నారు.. కమలా పండ్లు 12కి (డజను)

పండ్లుతిని.. ఆరోగ్యంగా ఉండండి...

రూ. 100 నుంచి 250లు వరకూ ఉండగా యాపిల్ పండ్లు 12కి రూ. 150 నుంచి 250 వరకూ, దానిమ్మ సైజును బట్టి 12కి రూ. 100 నుంచి 250లు, కివి పండ్లు 12కి రూ.200ల నుంచి 250లు, ద్రాక్ష పండ్లు (కిస్మిస్) 1 కిలో రూ. 80లు, అంజూర పండ్లు 1 కిలో రూ. 150లకు విక్రయిస్తున్నారు.



ఏలూరు మార్కెట్‌లో సందడి

పాలకొల్లులో రూ. 4,500 బొకే

పండ్లు రెడీ



కొత్త సంవత్సరంలో పువ్వులు కానుకగా ఇస్తే ఏముంటుంది.. ఒక్కరోజుతో పోతోంది.. అదే మొక్క ఇస్తే అది ఉన్నంత కాలం గుర్తుచేస్తూనే ఉంటుంది.. ఏలూరులో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు.

ఎంతో మంది ఏడాదంతా ఎదురుచూసేది ఈ ఒక్కరోజు కోసమే.. ఎందుకంటే ఆ రోజులో ఉన్న మజాయే వేరు.. పాత లోకాన్ని వీడి కొత్త లోకంలో అడుగుపెడతాం.. అందుకే ఆ రోజుకంత డిమాండ్.. చిన్నా లేదు.. పెద్దా లేదు.. ఆడా లేదు.. మగా లేదు.. ఎక్కడెక్కడో ఉన్న స్నేహితులందరినీ కలిపేది ఈ ఒక్కరోజే.. అందుకే అందరికీ ఆనందమే.. మందుబాబులైతే అర్ధరాత్రి 12 గంటలు దాటే వరకూ టాటా వీడుకోలు.. బైబై ఇంక సెలవు అంటూ పాత ఏడాది వెళ్లిపోతుందనే బాధతో మందెయ్యాలి.. 12 గంటలు దాటిన తరువాత వస్తున్నా.. వస్తున్నా.. మీ కోసం వస్తున్నా అంటూ ఆనందంగా వచ్చే కొత్త సంవత్సరానికి తీపితో స్వాగతం పలకాలి.. అందుకే కేకులు కట్ చేసి పంచేయాలి.. స్వీట్స్ తినేసి శుభాకాంక్షలు చెప్పకోవాలి.. ఆదివారం అర్ధరాత్రి ఇదే జరిగింది.. ఎందుకంటే ఆ ఒక్కరోజు డిసెంబర్ 31.. పాత సంవత్సరం 2017కి గుడ్ బై చెబుతూ... కొత్త సంవత్సరం 2018కి ఉల్లాసంగా ఉత్సాహంగా స్వాగతం పలికారు..

ముక్కతో ముగించాలని..

నాన్‌వెజ్ ప్రియులకు పండగే.. డిసెంబర్ 31 రాత్రి బిర్యానీ పాయింట్లు ఆఫర్లతో అలరిస్తాయి.పెద్ద పెద్ద హోటళ్ళలో సైతం ఫ్యామిలీ ప్యాక్‌లతో ఆకర్షించాయి.జిల్లా వ్యాప్తంగా వందలాది బిర్యానీ సెంటర్లు వెలిశాయి. బిర్యానీ రూ.80లు నుంచి రూ. 220లు వరకు విక్రయిస్తున్నారు. స్పెషల్ బిర్యానీ, జాయింట్, ఫ్రై, దమ్ బిర్యానీ పేర్లతో మాంసాహార ప్రియులను ఆకర్షించేందుకు తమ కౌంటర్లు ముందు భారీగా బ్యానర్లను ఏర్పాటు చేశారు. కొత్తసంవత్సరాన్ని పురస్కరించుకుని భోజన ప్రియులకు నిర్వాహకులు ఆఫర్లపై ఆఫర్లు ఇచ్చారు. ఒక బిర్యానీ కొంటే మరో బిర్యానీ, ఒక కర్రీ కొంటే మరో కర్రీ, కొన్ని చోట్ల 1+2 కూడా ఇచ్చారు. ప్రధాన కూడళ్లలో స్టాల్స్ ఏర్పాటు చేసి ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే మైక్‌ల ద్వారా వారు అందించే ఆఫర్లను ప్రచారం చేశారు.దీంతో షాపుల వద్ద జనం క్యూ కట్టారు. క్వాలిటీ ఎలా ఉన్నా ఆఫర్లపై మోజు పడ్డ విని యోగదారులు కొనేందుకు ఎగబడ్డారు.

ప్రతీ ఇంటా ఘుమఘుమలే...

ఆదివారం వచ్చిందంటే ప్రతీ ఇంటా ఘుమఘుమలే.. మామూలు రోజుల్లోనే ఇలా ఉంటే.. ఒక డిసెంబర్ 31కి ఆదివారం వస్తే ఎలా ఉంటుంది.. ఈ ఏడాది అదే జరిగింది.. రాక రాక ఆదివారం వచ్చింది. దీంతో మాంసాహార దుకాణాలన్నీ కిటకిటలాడాయి. కోడిమాంసం ఉదయం స్కిన్‌తో రూ.140, స్కిన్‌లెస్ రూ.160లచొప్పున విక్రయించారు. సాయంత్రానికి ఇది కొరత రావడంతో స్కిన్ రూ.160 స్కిన్‌లెస్ రూ.180ల వరకు విక్రయించారు. ఒక సమయంలో అయితే చికెన్ సెంటర్‌లో చికెన్ దొరక్కపోవడం గమనార్హం. చేపల ధరలు కూడా గతంతో పోల్చుకుంటే కిలోకి రూ.25 నుంచి రూ.50ల వరకు పెచ్చుగా విక్రయించారు. మటన్ బోన్‌లెస్ కిలో రూ.700, విత్‌బోన్ రూ.600లకు పైగా విక్రయాలు సాగాయి. రొయ్యలు, పీతలు అసలు మార్కెట్‌లో దొరకలేదు. ఉదయం నుంచే మాంస ప్రియులు వీటి కోసం గాలించి పట్టుకుపోయారు.



తాడేపల్లిగూడెంలో కిటకిటలాడుతున్న బేకరీ

సుఖసంతోషాలు తేవాలి



నూతన సంవత్సరం రాష్ట్ర ప్రజలందరికీ సుఖసంతోషాలు కలుగజేయాలి. 2017 సంవత్సరం అత్యంత సంతోషంగా సాగింది.నూతన సంవత్సరంలో కూడా రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించేందుకు ప్రభుత్వానికి అధికారులు, ప్రజలు పూర్తిస్థాయిలో సహకారం అందించాలి. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులకు నూతన సంవత్సరం సంపూర్ణ సంతోషాలను కలుగజేయాలి.

- కెఎస్ జవహర్, ఎక్సయిజ్ శాఖ మంత్రి

కొత్త ఏడాదంతా తీపిగా ఉండాలి.. ఇదీ ప్రతీ ఒక్కరి ఆశ.. అందుకే నూతన సంవత్సరంలో స్వీట్ షాపులు, బేకరీలు కళకళలాడుతుంటాయి. కేక్‌లు అర కిలో నుంచి 15 కిలోల వరకూ తయారు చేస్తున్నారు. వీటి ధర

ఈ ఏడాది మీకు తీపి పంచాలని..

కిలో రూ.200 వరకూ అమ్మకాలు చేస్తున్నారు. స్వీట్ షాపుల్లో సాధారణంగా కిలో రూ. 120లు నుంచి రూ. 800ల వరకు రకాలను బట్టి అమ్ముతుంటారు. అయితే నూతన సంవత్సరం సందర్భంగా కిలో రూ. 160 నుంచి రూ. 1000ల వరకు ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు.

రంగదే బసంతి...

గుడ్‌బై 2017, వెల్‌కమ్ 2018 అంటూ వివిధ ఆకృతులతో రంగురంగుల ముగ్గులను తమ వాకిట్లో వేసేందుకు మహిళలు రంగులు కొనుగోలు చేస్తారు. అంతే కాకుండా ధనుర్మాసం సందర్భంగా డిసెంబర్ 31 నుంచి జనవరి 16వ తేదీన వచ్చే ముక్కనుమ పండుగ వరకు వివిధ ఆకృతులతో ముగ్గులను వేస్తారు. ముక్కనుమ రోజున రథం ముగ్గుతో రంగవల్లుల సీజన్ ముగుస్తుంది. ఈ సీజన్‌లో రంగుల అవసరాలను గుర్తించి తోపుడు బండ్లపై రకరకాల రంగులను ముగ్గుల్లో వినియోగించేందుకు రూ. 10లు నుంచి రూ. 50లు వరకు రంగులను అమ్ముతున్నారు.

ఆనందం రెండింతలు కావాలి.. బాధలు జీరో కావాలి.. కలిసొచ్చే అంశాల్లో నెంబర్ వన్‌గా ఉండాలి.. బాషా సినిమాలో రజనీకాంత్ చెప్పినట్టు ఏ ఎనిమిదిలో ఉన్నావో చూసుకోవాలి.. 2018ని ఒక ప్రణాళికా బద్ధంగా ప్రారంభించాలి.. వ్యవసాయంలో దిగుబడులు రెండింతలు రావాలి.. నష్టాలు జీరో కావాలి.. వ్యాపారంలో నెంబర్ వన్‌గా ఉండాలి.. నిరుద్యోగులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.. విద్యార్థులు చదువులో నెంబర్‌వన్‌గా ఉండాలి..ఈ కొత్త ఏడాది ఆశలు.. ఆశయాలు ఫలించి.. అందరి ఆనందంగా ఎనిమిదింతలు కావాలని... 'ఆంధ్రజ్యోతి' నూతన సంవత్సర శుభాకాంక్షలు..



తాడేపల్లిగూడెంలో 'ఆంధ్రజ్యోతి' కుటుంబం ముగ్గు వేస్తున్న యువతులు

అందరికీ మంచి జరగాలి



పశ్చిమగోదావరి జిల్లా ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు. 2018లో ప్రతీ ఒక్కరికీ మంచి జరగాలని ఆ భగవంతుడిని మన సారా కోరుకుంటున్నా. కొత్త సంవత్సరంలో రాష్ట్రం ఆర్థిక ఒడిదుడుకుల నుంచి బయటపడాలి. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులుకు, కార్మిక సోదరులకు, ప్రజలకు, పార్టీ శ్రేణులకు నూతన సంవత్సరంలో ప్రతీ ఒక్కరికి శుభం కలగాలని ఆశిస్తూ. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

- పితాని సత్యనారాయణ, కార్మిక శాఖ మంత్రి

ఏడాది తొలిరోజు ఏం చేస్తే ఏడాదంతా అదే జరుగుతుందని చాలా మంది నమ్మకం. అందుకే తొలిరోజున బంగారం కొనేవారుంటారు..బట్టలు కొనే వారుంటారు.. బైక్‌లు కొనేవారుంటారు.. హోమ్‌నీడ్స్

కొత్త.. కొత్తగా ఉండాలని..

కొనేవారుంటారు. చెప్పులు కొనేవారుంటారు.. ఇలా ఎవరి తాహతకు తగినట్టు వారు కొత్త వస్తువులను సమకూర్చుకోవడం ఆనవాయితీ వస్తున్నది. దీంతో వ్యాపారులు ఆఫర్లతో ఆకర్షిస్తున్నారు.. డిస్కౌంట్లతో వినియోగదారులను ఆకట్టుకుంటున్నారు.

మీ విజయం.. మీ చేతుల్లో!

ఏం జీవితమో.. ఏమిటో.. మన జీవితంలో మరో ఏడాది వేస్ట్ చేసేశాం.. కొత్త ఏడాదిలో అడుగు పెట్టేశాం.. ఏం సాధించామని.. వెనుతిరిగి చూస్తే జీరో... ఇలా బాధపడుతున్నారా.. బాధపడుతూ కూర్చోకండి.. మరేం చేయమంటారంటారా.. మీరేం చేయవద్దు.. రేపటి 'ఆంధ్రజ్యోతి' సంచికను చూడండి.. మీ కోసం ప్రణాళికా రెడీ..!! **- వివరాలకు రేపు చూడండి**



కొత్త వేడుక : 'ఆంధ్రజ్యోతి' తాడేపల్లిగూడెం యూనిట్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న బీఎం బి.హరిబాబు, ఆర్ఎం శ్రీనివాస్, ఎడిషన్ ఇన్‌చార్జి రామకృష్ణ, యాడ్ మేనేజర్ రాజు, టెక్నికల్ ఇన్‌చార్జి శ్రీనివాస్



రక్త సంబంధాలు



Panditi Meenakshi pavan
Senior Faculty

ప్రస్తుత పోటీ పరీక్షల్లో రక్తసంబంధాలపై మూడు లేదా నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటున్నాయి. వివిధ ప్రశ్నల తీరును అభ్యర్థి సులువుగా అర్థంచేసుకొని స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలనే ఉద్దేశంతో ఈ టాపిక్‌కు సంబంధించి ఐదు విధాల ప్రశ్నలను, వివరణలను అందిస్తున్నాం. ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో అభ్యర్థి నూరు శాతం మార్కులు సాధించడానికి రక్త సంబంధాలపై (fundamentals) పూర్తి అవగాహన అవసరం. కొన్ని ముఖ్య ఫండమెంటల్స్‌ను ఈ దిగువ తెలియజేస్తున్నాం. అభ్యర్థి జాగ్రత్తగా అవగాహన చేసుకొని సమాధానాన్ని గుర్తించాలి.

ఫండమెంటల్స్

1. తల్లి సోదరుడు - మేనమామ
2. మేనమామ భార్య - అత్తయ్య
3. తండ్రి సోదరి - మేనత్త
4. మేనత్త భర్త - మామయ్య
5. భార్య లేక భర్త తండ్రి - మామగారు
6. భార్య లేదా భర్త తల్లి - అత్తగారు

ఈ ఆరు సంబంధాలు చాల జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి.

తండ్రి సోదరుడు - పెదనాన్న లేదా చిన్నాన్న
తల్లి లేదా తండ్రి కుమారుడు - సోదరుడు
తల్లి లేదా తండ్రి కుమార్తె - సోదరి
తల్లి లేదా తండ్రి ఏకైక కుమారుడు - అతనే (Himself)
తల్లి లేదా తండ్రి ఏకైక కుమార్తె - ఆమెనే (Herself)
తల్లి తల్లి - అమ్మమ్మ
తండ్రి తల్లి - నాయనమ్మ
తల్లి సోదరి - పెద్దమ్మ లేదా చిన్నమ్మ లేదా పినతల్లి
కుమారుని భార్య - కోడలు
కుమార్తె భర్త - అల్లుడు
మేనత్త లేదా మేనమామ కుమారుడు - కజిన్
మేనత్త లేదా మేనమామ కుమార్తె - కజిన్
భర్త లేదా భార్య సోదరి -వదిన లేదా మరదలు
భర్త సోదరుడు - బావ లేదా మరిది
భార్య సోదరుడు - బావమరిది
అన్న భార్య - వదిన
తమ్ముని భార్య - మరదలు
సోదరి భర్త - బావ
మా తాతగారి ఏకైక కుమారుడు - తండ్రి
చెపుతున్న వ్యక్తి పురుషుడు అయినప్పుడు: సోదరి కొడుకు - మేనల్లుడు; సోదరి కూతురు - మేనకోడలు
చెపుతున్న వ్యక్తి స్త్రీ అయినప్పుడు: సోదరుడి కుమారుడు - మేనల్లుడు; సోదరుడి కుమార్తె - మేనకోడలు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమారుడు - మనవడు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమార్తె - మనుమరాలు

మోడల్ - 1

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలు డైరెక్ట్‌గా గాని అంటే ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, పార్కులో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, రోడ్డుపై వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ రేడియో వింటున్న వ్యక్తిని చూపిస్తూ అని ఈ విధంగా ఇన్‌డైరెక్ట్‌గా గాని ఉంటాయి. కాబట్టి అభ్యర్థి చాల నిశితంగా పరిశీలిస్తూ అవగాహన చేసుకొని పూర్తిగా జాగ్రత్తగా సమాధానం గుర్తించాల్సి వుంటుంది.

1. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు" అయిన అజయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) తండ్రి బి) కుమారుడు
సి) సోదరుడు డి) ఎవరూకాదు

సమాధానం : (బి)

వివరణ : ప్రశ్నలో అతను అంటే ఫొటోలోని వ్యక్తిగాను, నా అంటే చెపుతున్న వ్యక్తి అజయ్‌గాను భావించాలి.
అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు
నా తల్లి భర్త అంటే అజయ్ తల్లికి భర్త అంటే అజయ్ తండ్రి.
నాతల్లి భర్త కుమార్తె అంటే అజయ్ తండ్రికి కుమార్తె అంటే అజయ్‌కు సోదరి
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుడు అంటే అజయ్ సోదరికి ఏకైక సోదరుడు అజయ్‌యే.
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు అంటే అజయ్‌కు కుమారుడు
కాబట్టి ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు కుమారుడు అవుతాడు.

2. అనిల్‌ను పరిచయం చేస్తూ సునీల్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు" అయితే సునీల్‌కు అనిల్ ఏమవుతాడు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) కజిన్

సమాధానం : (డి)

వివరణ : అతను అంటే పరిచయం అవుతున్న వ్యక్తి అనిల్ నా అంటే పరిచయం చేస్తున్న వ్యక్తి సునీల్.
నా తండ్రి తల్లి అంటే సునీల్ తండ్రికి తల్లి అంటే సునీల్‌కు నాయనమ్మ
నా తండ్రి తల్లి ఏకైన కుమార్తె అంటే సునీల్ నాయనమ్మకు కుమార్తె అంటే సునీల్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు అంటే సునీల్‌కు మేనత్త కుమారుడు అంటే కజిన్.
కాబట్టి సునీల్‌కు అనిల్ కజిన్ అవుతాడు.

3. రేడియో వింటున్న ఒక బాలుని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లికి తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు" అయిన అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనల్లుడు బి) మనవడు
సి) సోదరుడు డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే రేడియో వింటున్న బాలుడు. నా అంటే చెపుతున్న వ్యక్తి అవినాష్.
నా తల్లి తల్లి అంటే అవినాష్ తల్లికి తల్లి అంటే అవినాష్ అమ్మమ్మ.
నా తల్లి తల్లి కుమారుడు అంటే అవినాష్ అమ్మమ్మకు కుమారుడు అంటే అవినాష్‌కు మేనమామ.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త అంటే అవినాష్ మేనమామకు ఏకైకసోదరి అనగా అవినాష్ తల్లికి భర్త అనగా అవినాష్‌కు తండ్రి.
నా తల్లికి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు అనగా అవినాష్ తండ్రికి కుమార్తె అనగా అవినాష్‌కు సోదరి.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు అంటే అవినాష్‌కు సోదరి కుమారుడు అంటే అవినాష్‌కు మేనల్లుడు.
అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి మేనల్లుడు అవుతాడు.

4. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిశాంత్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త" అయితే నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) మామయ్య
సి) మేనల్లుడు డి) బావ

సమాధానం : (బి)

వివరణ : అతను అంటే ఫొటోలోని వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిశాంత్.
నా తండ్రి తల్లి అంటే నిశాంత్ తండ్రికి తల్లి అంటే నిశాంత్‌కు నాయనమ్మ.
నా తండ్రి తల్లి భర్త అంటే నిశాంత్ నాయనమ్మకు భర్త అంటే నిశాంత్‌కు తాతగారు.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుడు అంటే నిశాంత్ తాతగారికి ఏకైక కుమారుడు అంటే నిశాంత్‌కు తండ్రి.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి అంటే నిశాంత్ తండ్రికి సోదరి అంటే నిశాంత్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త అంటే నిశాంత్ మేనత్తకు భర్త అంటే నిశాంత్‌కు మామయ్య.
కాబట్టి నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి మామయ్య అవుతాడు.

5. పార్కుకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త" అయిన పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

సమాధానం : (సి)

వివరణ: అతను అంటే పార్కుకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిరంజన్.
నా తండ్రి అత్త అంటే నిరంజన్ తండ్రికి అత్త అంటే నిరంజన్‌కు అమ్మమ్మ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్ అమ్మమ్మ భర్తకు ఏకైక కుమారుడు" అంటే నిరంజన్ తాతయ్యకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్‌కు మేనమామ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త అంటే నిరంజన్ మేనమామకు ఏకైక సోదరి భర్త" అంటే నిరంజన్ తల్లికి భర్త అంటే నిరంజన్‌కు తండ్రి.
అంటే నిరంజన్‌కు పార్కుకు వెళుతున్న వ్యక్తి తండ్రి ప్రశ్నలో పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు అని ఉంది. పార్కుకి వెళుతున్న వ్యక్తి నిరంజన్‌కు తండ్రి కాబట్టి అతనికి నిరంజన్ 'కుమారుడు" అవుతాడు.

రీజనింగ్

6. సినిమాకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ సుష్మ ఇలా అంటున్నది. "అతను నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు". అయితే సుష్మకు సినిమాకు వెళుతున్న వ్యక్తి ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) బావ డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే సినిమాకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి సుష్మ.
నా తండ్రి అత్త అంటే సుష్మ తండ్రికి అత్త అంటే సుష్మకు అమ్మమ్మ.
నా తండ్రి అత్త ఏకైన కుమార్తె అంటే సుష్మ అమ్మమ్మకు ఏకైక కుమార్తె అంటే సుష్మకు తల్లి.
నా తండ్రి అత్త ఏకైక కుమార్తెకు భర్త అంటే సుష్మ తల్లికి భర్త అంటే సుష్మకు తండ్రి.
నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు అంటే సుష్మ తండ్రికి కుమారుడు అంటే సుష్మకు సోదరుడు అవుతాడు.

7. వేదికపై ఉన్న మహిళను పరిచయం చేస్తూ అనుపమ్ ఇలా అంటున్నాడు, "ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైన కుమారుడు" అయితే అనుపమ్‌కు వేదికపై ఉన్న మహిళ ఏమవుతారు?

ఎ) మేనకోడలు బి) సోదరి
సి) భార్య డి) కుమార్తె

సమాధానం : (సి)

వివరణ : ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ
నా అంటే చెపుతున్న వ్యక్తి అనుపమ్.
ఆమె కుమారునికి తండ్రి అంటే ఆమెకు భర్త.
ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైక కుమారుడు.
ఆమెకు భర్త అనుపమ్ తండ్రికి ఏకైక కుమారుడు అంటే అనుపమే
ఆమెకు భర్త అనుపమే. కాబట్టి అనుపమ్‌కు ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ భార్య అవుతుంది.

8. ఒక మహిళను పరిచయం చేస్తూ మోహన్ ఇలా అంటున్నాడు, "ఆమె నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య" అయితే ఆ మహిళకు మోహన్ ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) తాతగారు
సి) భర్త డి) మామగారు

సమాధానం : (డి)

వివరణ: ఆమె అంటే మహిళ. నా అంటే చెపుతున్న వ్యక్తి మోహన్.
నా తండ్రి భార్య అంటే మోహన్ తండ్రికి భార్య అంటూ మోహన్‌కు తల్లి.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుడు అంటే మోహన్ తల్లికి ఏకైక కుమారుడు అంటే మోహనే.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య అంటే మోహన్‌కు భార్య.
నా తండ్రి భార్యకు ఏకైన కుమారుని భార్య కుమారుడు అంటే మోహన్ భార్యకు కుమారుడు అంటే మోహన్ కుమారుడు.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య అంటే మోహన్ కుమారునికి భార్య అంటే మోహన్‌కి కోడలు. మోహన్‌కు ఆమె కోడలు అవుతుంది. ప్రశ్నలో ఆ మహిళకు మోహన్ ఏమవుతారు అని ఉంది. కాబట్టి ఆమెకు మోహన్ మామగారు అవుతారు.

9. విక్రమ్‌ను పరిచయం చేస్తూ ఉష ఇలా అంటున్నది, " అతను నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు" అయితే ఉషకు విక్రమ్ ఏమవుతాడు?

ఎ) కుమారుడు (బి) మేనల్లుడు
సి) అల్లుడు డి) మనుమడు

సమాధానం : (బి)

వివరణ: అతను అంటే విక్రమ్
నా అంటే చెబుతున్న వ్యక్తి
నా సోదరులలో ఒక సోదరుడు అంటే ఉష సోదరులలో ఒక సోదరుడు అంటే ఉషకు సోదరుడే
నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు అంటే ఉషకు సోదరుని కుమారుడు అంటే ఉషకు మేనల్లుడు.

అడ్మిషన్స్

ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీ

విజయవాడలోని డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పిహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: మోడ్రన్ మెడిసిన్, డెంటల్ సైన్సెస్, ఆయుష్, ఫిజియోథెరపీ, నర్సింగ్, నేచురోపతి, అలైడ్ సైన్సెస్.
అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 20
చిరునామా: Convener, Ph.D. Admissions - 2017-18, Dr. NTR University of Health Sciences, Vijayawada.
వెబ్‌సైట్:http://ntruhs.ap.nic.in/Admissions/2017/phd/PhDNotification2017.htm

ఎఫ్‌టిఐఐ & ఎస్‌ఆర్‌ఎఫ్‌టిఐ జెఇటి-2018

కోల్‌కతాలోని ఫిల్మ్ & టెలివిజన్ ఆఫ్ ఇండియా(పుణె), సత్యజిత్‌రే ఫిల్మ్ & టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(కోల్‌కతా) సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి.

జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్(జెఇటి)-2018

ఫిల్మ్ కోర్సులు

విభాగాలు: డైరెక్షన్ & స్క్రీన్‌ప్లే రైటింగ్, సినిమాటోగ్రఫి, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & సౌండ్ డిజైన్, ఆర్ట్ డైరెక్షన్ & ప్రొడక్షన్ డిజైన్, యార్టింగ్, ఫీచర్ ఫిల్మ్ స్క్రీన్‌ప్లే రైటింగ్, ప్రొడక్షన్ - ఫిల్మ్ &టెలివిజన్, యానిమేషన్ సినిమా.

టీవీ కోర్సులు

విభాగాలు: డైరెక్షన్ - ప్రొడక్షన్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫి, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & టెలివిజన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్, రైటింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 25
వెబ్‌సైట్: http://www.ftiindia.com/admission.html

Define population and community

CHAPTER-13

ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. **Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?**

Ans. Some soil or sediment is present in secondary succession.

2. **Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?**

Ans. Lichens are pioneer species.

3. **Give any two examples of xerarch succession.**

Ans. Newly cooled larva, bare rock, desert.

4. **Name the type of land plants that can tolerate the salinities of the sea.**

Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. **Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.**

Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. **Define population and community.**

Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.

Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. **Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?**

Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.

2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. **Hydrophytes show reduced xylem. Why ?**

Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. **What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?**

Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.

Hydrophytes are 5 types based on the way of developing in water.

1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.

2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.

3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia

4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria

5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. **Enumerate the morphological adaptations of hydrophytes.**

Ans. Morphological adaptations in hydrophytes :

1) Roots may be absent or poorty developed.

2) In some plants submerged leaves compensate for roots.

3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots

Jr. Inter Botany

are well developed with distinct root caps.

4) In some plants, root caps are replaced by root pockets.

5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.

6) Stem is long, slender and flexible.

7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.

8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. **List out the anatomical adaptations of hydrophytes.**

Ans. Anatomical Adaptations :

1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.

2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.

3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.

4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).

5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.

6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.

7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.



Y.Somaprasad Reddy
Senior Faculty

4. **Write a brief account on classification of xerophytes.**

Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes. Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.

1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus

2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and store in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.

Eg : (a) Root succulents - Asparagus;

(b) Stem succulents - Opuntia;

(c) Leaf succulents - Bryophyllum, Aloe

3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. **Enumerate the morphological adaptations of xerophytes.**

Ans. Morphological adaptations in xerophytes :

1) Roots are long with extensive branching spread over wide areas.

2) Root hairs and root caps are very well developed.

3) Stems are usually covered by hairs and or waxy coatings.

4) Stems are stunted, woody, hard and covered with thick bark.

5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. **Give in detail the anatomical adaptations shown by xerophytes.**

Ans. Anatomical adaptations :

1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.

2) Epidermal cells are thick walled and may have silica crystals.

3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.

4) Leaves and stem of Calotropis consists of waxy coating.

5) Stomata are generally confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.

6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.

7) Mechanical tissues are very well developed.

8) Vascular tissues are very well developed.

Lok Sabha Research Fellowships 2018-19

Category: National

Description: To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.

Eligibility: The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.

Prizes & Rewards:INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.

Last Date to Apply: January 10, 2018

Application: Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.

Short Source URL: http://www.b4s.in/AJ/LSR3

Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

Category: National

Description: Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.

Eligibility: Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.

Scholarship Alert

Prizes & Rewards: Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.

Last Date to Apply: January 15, 2018

Application: Application can be submitted online.

Short Source URL: http://www.b4s.in/AJ/VTM1

Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



Category: National

Description: Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.

Eligibility: Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.

Prizes & Rewards: Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.

Last Date to Apply: January 15, 2018

Application: Applications can be made online only.

Short Source URL: http://www.b4s.in/AJ/HAS3

Courtesy: www.buddy4study.com

చింతలపూడి

చింతలపూడి - కామవరపుకోట
లింగపాలెం
నియోజకవర్గం



గోదాదేవికి అభిషేకం

కామవరపుకోట, డిసెంబర్ 25 : చిన్న భద్రాద్రిగా పిలవబడుతున్న తూర్పుయడవల్లి రామాలయంలో ఆదివారం నిర్వహించిన ధనుర్మాస పూజలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 4 గంటలకు కవాట ఉద్ఘాటన, గోదా అమ్మవారికి అభిషేకం చేశారు.

'నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం'



చింతలపూడి, డిసెంబరు 31 : నూతన సంవత్సరంలో చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకున్నాను. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేయించి రైతులకు సాగునీరు అందించడం, ఆంధ్ర కాలువకు సాగునీటి సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవడమే నా ముందున్న లక్ష్యం. నియోజకవర్గంలో ప్రతీ రోడ్డు మెరుగుపరిచే విధంగా పథకాలు అమలు చేయడం, ప్రతీ అర్హుడైన వ్యక్తికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే నా ధ్యేయం. 2018లో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని నూతన సంవత్సర శుభాకాంక్షలు మనసారా తెలియజేస్తున్నా.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ముస్లింల డిమాండ్

చింతలపూడి, డిసెంబరు 31 : రాజమండ్రి లాలాచెరువు సంఘటనకు నిరసనగా చింతలపూడిలో ముస్లింలు ఆదివారం శాంతిర్యాలీ నిర్వహించారు. మసీదులో ప్రార్థన అనంతరం పాతబస్టాండ్ నుంచి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. అనంతరం బోసుబొమ్మసెంటర్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా వివిధపార్టీలకు చెందిన నాయకులు, ముస్లిం పెద్దలు మాట్లాడుతూ లాలాచె రువులో మసీదులో నిద్రిస్తున్న పర్యవేక్షకుడు మహ్మద్ ఫారుక్‌ను హత్యచేసిన దుండగులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో శాంతిభద్రతలను ఇటువంటి సంఘటనలు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ కాల్చివేయడం అమానుషచర్య అని, హిందువులు, ముస్లింలు కలిసి ఉండే మన రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు జరగ డం బాధాకరమైన విషయమని, దుండగులను వెం టనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.రాజేష్‌కు, ఎస్‌ఐ సీహెచ్ వెంకటేశ్వరరావులకు వినతిపత్రాలను అందజేశారు. అంజుమ్ మహఫీజుల్ ఇస్లాం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ముస్లిం పెద్దలు సయ్యద్ రియాజ్‌పాషా, రుహుల్లా, నవాబ్, ఎస్‌కె.ఆజాద్, అక్బర్ ఆలీ, రజాక్, ఖాజా, టీడీపీ నాయకులు బి.ఆశీ ర్వాదం, కాంగ్రెస్ నాయకులు మారుమూడి ధాముస్, వైసీపీ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, గంధం చంటి, సీపీఐ నాయకులు కె.గురవయ్య, సీపీఎం నాయకులు ఆర్.సత్యనారాయణ, లోక్‌సత్తా నాయ కులు అప్పారావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గాంధీ, దళితసంఘం నాయకులు కాకర్ల సత్యనారాయణ, వీరాస్వామి, సర్వేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

టీడీపీ అనుబంధ కమిటీల ఎంపిక

చింతలపూడి, డిసెంబరు 31 : మండలంలో టీడీపీ అనుబంధ కమిటీల నియామకాలు పూర్తిచేశామని పార్టీ మండల అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. తెలుగు యువత అధ్యక్షుడిగా గోల్కొండ సురేష్, ఉపాధ్యక్షుడిగా కె.తిరుపతిరావు, తెలుగు రైతు అధ్యక్షుడిగా అడపా గంగరాజు, మహిళా అధ్యక్షురాలిగా మర్రిపూడి నాగేశ్వరమ్మ, టీఎన్‌టీయూసీ అధ్యక్షుడిగా టి.ప్రసాద్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా హెచ్. ఉయ్యూరు, కార్యదర్శిగా డి.కొండ్రు, వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా బి.ఏడుకొండలు, క్రిస్టియన్ కమిటీ అధ్యక్షుడిగా వి.విజయ్‌కుమార్, మైనార్టీ అధ్యక్షుడిగా సయ్యద్ రహీమ్‌తుల్లా, కార్యదర్శిగా సయ్యద్ సిరాజ్, బీసీ సెల్ అధ్యక్షుడిగా పి.సాంబమూర్తి, కల్లుగీత సంఘం అధ్యక్షుడిగా కాగిత ధర్మకోటేశ్వరరావులను నియమించామని ఆయన తెలిపారు.

'విద్యాతోనే అభివృద్ధి'

లింగపాలెం, డిసెంబర్-31 : ప్రతీ ఒక్కరూ విద్యావంతులై ఉండాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు డాక్టర్ కర్రా రాజారావు అన్నారు. లింగపాలెం మండలం శింగగూడెంలో మండల స్థాయిలో నిర్వహించిన సివిల్ రైట్స్‌డే సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన పౌరహక్కులను ఎస్సీ, ఎస్టీలు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా వాటి ఫలాలు ఎస్సీ, ఎస్టీలకు సక్రమంగా అందడం లేదన్నారు. కోనేరు రంగారావు కమిటీ సిఫారసుల మేరకు దళితుల అభివృద్ధి, హక్కుల గురించి తెలియపరిచి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడేందుకు సమావేశాలను నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు, తహసీల్దార్ బి.సోమశేఖర్, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ టి.కటుంబరావు, ధర్మాజీగూడెం ఎస్ఐ వి.క్రాంతికుమార్, సర్పంచ్ సేవా మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కర్రా రాజారావు

పొలం ఆక్రమణ యత్నంపై ఫిర్యాదు

కామవరపుకోట, డిసెంబర్ 31 : అక్రమంగా పొలంలో ప్రవేశించి దౌర్జన్యానికి పాల్పడుతున్నారని మొండూరుకు చెందిన రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్టు ఏఎస్ఐ ఎన్.వి.సత్యనారాయణ తెలిపారు. బల్లు లక్ష్మీరమేష్‌కు తడికలపూడి పంచాయతీ పాపయ్యపాలెంలో సాగు భూమి ఉంది. సదరు పొలంలో బొట్ల వెంకటేశ్వరరావు, బొట్ల నాగేశ్వరరావు, వీర్రాజు అనే ముగ్గురు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి అడిగితే చంపుతామని బెదిరిస్తున్నారని లక్ష్మీరమేష్ ఇచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు చేస్తున్నా మని ఏఎస్ఐ తెలిపారు.

అటు....ఇటూ....

అగ్ని బాధితులకు ఆర్థిక సాయం

ద్వారకాతిరుమల, డిసెంబర్ 31: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా మండలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తృత పర్చనున్నట్టు సంస్థ అధ్యక్షుడు పోశేపల్లి అప్పారావు అన్నారు. గుణ్ణంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మహదేవపురం గ్రామానికి చెందిన కంకిపాటి గంగరాజు తాటాకు ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. నిరాశ్రయులైన కుటుంబ సభ్యులకు మూడు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. సర్పంచ్ ఎం. రూనీరాణి బట్టలు, దుప్పట్లు, వైస్ ఎంపీపీ జంగా ప్రసాద్‌రెడ్డి, టీడీపీ గ్రామ అధ్యక్షుడు సంక్రాంతి శ్రీనివాసరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాస్టర్ జోజి

మంచి నిర్ణయాలు తీసుకోవాలి

నల్లజర్ల : గత ఏడాది చేసిన తప్పిదాలను దేవుని ఎదుట ఒప్పుకుని నూతన సంవత్సరంలో మంచి నిర్ణయాలను తీసుకోవాలని యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ (యూపీకే) మండలాధ్యక్షుడు పాస్టర్ మరపట్ల జోజి అన్నారు. ఆదివారం రాత్రి చీపురుగూడెం విన్ అఫ్ ప్రేయర్ హౌస్ వద్ద ఉత్సవాలు నిర్వహించారు.

దెందులూరు

దెందులూరు -పెదవేగి - పెదపాడు

నియోజకవర్గం

కొత్త ఏడాది ఆనందంగా సాగాలి



పెదవేగి, డిసెంబరు 31 : నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రభుత్వవిప్ చింతమనేని ప్రభాకర్ పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చింతమనేని మాట్లాడుతూ కొత్తసంవత్సరం అందరికీ విజయాలను, ఆనందాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు.

వార్తలు



అమ్మవారి సన్నిధిలో భక్తులు

శ్రీరాట్నాలమ్మకు విశేష పూజలు

పెదవేగి, డిసెంబరు 31 : పెదవేగి మండలం రాట్నాలకుంట శ్రీరాట్నాలమ్మవారిని భక్తులు ఆదివారం అధికసంఖ్యలో దర్శించుకున్నారు. విశేషసంఖ్యలో హాజరైన భక్తులు అమ్మవారికి పాలపొంగలిని నైవేద్యంగా సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకుల లలితా సహస్రనామ సహిత దేవీఖడ్గమాలార్చన పూజలు చేశారు. అలాగే అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి భక్తులు రూ.32,619 విరాళాలు అందించారని ఆలయ కమిటీ చైర్మన్‌విజయవెంకట భాస్కరరావు, ఈవో ఎం.అరుణ్‌కుమార్ తెలిపారు.

నేడు మీకోసం..

పెదపాడు : ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు గాను ప్రతి సోమవారం నిర్వహించే మీ కోసం కార్యక్రమాన్ని జనవరి 1వ తేదీ సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్నట్లు పెదపాడు తహసీల్దారు జీజేఎస్‌కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

దెందులూరు, డిసెంబరు 31 : యువతతోపాటు విద్యార్థులు నూతన సంవత్సరంలో ప్రణాళికాబద్ధంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలని దెందులూరు విజయనగేష్ బీఈడీ కళాశాల కరస్పాండెంట్ సుగ్గిశెట్టి నూకరాజు అన్నారు. ఆదివారం దెందులూరు విజయనగేష్ కళాశాలలో సీనియర్ ఉపాధ్యాయుడు సత్యనారాయణ, ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరానికి సంబంధించి ప్రత్యేక ముగ్గుల కార్యక్రమం, పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం 10 కేజీల కేక్‌ను నూతన సంవత్సరం సందర్భంగా కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రహదారులకు తూట్లు

● అరకొరగా మరమ్మతులు... పలువురి విమర్శలు

పెదపాడు : లక్షలాది ప్రజాధనం వెచ్చించి నిర్మించిన రోడ్లు కాలం తీరకుండానే కాలగర్భంలో కలిసిపోతున్నాయి. రోడ్లు నిర్మించిన కొద్ది కాలానికే అడుగడుగునా గోతులతో అధ్వానంగా మారడంతో ఆ దారిలో ప్రయాణించేవారు నిత్యం నానా అవస్థలు పడాల్సిన దుస్థితి. రోడ్ల నిర్మాణ సమయంలో అధికారుల సరైన పర్యవేక్షణ కొరవడటం, నాసిరకంగా రోడ్ల నిర్మాణం జరగడమేనని ఇందుకు ప్రధాన కారణంగా పలువురు పేర్కొంటున్నారు. కొత్తగా నిర్మించిన రోడ్లు నెలల వ్యవధిలోనే రాళ్లు లేచి గోతులు పడి వాహనదారులకు నరకం చూపుతున్నాయి. ఇది కూడా కొందరికి కలిసి వస్తోందనే విమర్శలున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లోని రోడ్లు ఇలాగే ఉన్నాయి. రోడ్లకు నిర్వహణ బాధ్యతలు చేపట్టాల్సిన గడువు ఉన్నా మరమ్మతులు చేపట్టకపోవడం, లేదా నామమాత్రంగానే చేస్తున్నారు. కొన్ని మరమ్మతులు చేయాల్సి వస్తే అందులో సగం మాత్రమే చేసి మిగతాది గాలికొదిలేస్తున్నారు. మరమ్మతులు కూడా నాసిరకంగానే ఉంటున్నాయి. గోతుల్లో తారు చల్లి దానిపై కంకర వేస్తుండటంతో పదును తేలిన రాళ్ల కొనలు తగిలి పలువురు గాయాలపాలవుతున్నారు. వాహనాల టైర్లు మరమ్మతులకు గురవుతున్నాయి. రహదారుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.



పెదపాడులో రోడ్లకు మరమ్మతులు చేస్తున్న చిత్రం



పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న సీజ్ చేసిన వాహనాలు

కోళ్ల వ్యర్థాలు తరలిస్తున్న వాహనాలు సీజ్

వీరమ్మకుంట (పెదపాడు) : చేపల ,చెరువుల్లో కోళ్ల వ్యర్థాలను వేసేందుకు తీసుకువెళుతుండగా వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు పెదపాడు ఎస్సై కె.రామకృష్ణ తెలిపారు. పెదపాడు మండలం వీరమ్మకుంట పరిసరాల్లో చేపల చెరువులకు కోళ్ల వ్యర్థాలను ఏపీ 16 టీజీ 5292 నెంబరు గల బొలేరో వాహనంలో తీసుకువెళుతుండగా తనిఖీలు నిర్వహించి వాహనాన్ని సీజ్ చేశారు. వాహనంలోని కోళ్లవ్యర్థాలను గొయ్యి తీసి పూడ్చించారు. అలాగే వీరమ్మకుంట పరిసరాల్లోని చేపల చెరువుల్లో కోళ్లవ్యర్థాలను వేస్తున్నారని గ్రామ రెవెన్యూ అధికారి తలారి రాజారత్నం స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడులు నిర్వహించారు.



ఆత్మగౌరవదీక్షపై అవగాహన కలిగిస్తున్న ప్రజాప్రతినిధులు

ఆత్మగౌరవ దీక్షపై అవగాహన ర్యాలీ

దెందులూరు, డిసెంబరు 31 : ప్రతీ ఒక్కరూ ఆరుబయట మల మూత్రవిసర్జన జరగకుండా చూడడంతోపాటు పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను వాడాలని దెందులూరు ఎంపీపీ పప్పుల సుశీల, జడ్పీటీసీ ముమ్మిడి సక్కుకుమారి అన్నారు. ఆదివారం ఆత్మగౌరవదీక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలో ప్రజాప్రతినిధులతో కలిసి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. మరుగుదొడ్లు తప్పనిసరిగా వాడాలని, మొక్కలు నాటాలని, సంరక్షించాలని అవగాహన కలిగిస్తూ దెందులూరు, కొవ్వలి, తదితర గ్రామాల్లో పర్యటించారు. కార్యక్రమంలో దెందులూరు మండల టీడీపీ అధ్యక్షుడు మాగంటి నారాయణప్రసాద్, జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు ధూళిపాల నాగేంద్రవరప్రసాద్, పలువురు టీడీపీ నేతలు ఉన్నారు.

5 నుంచి పెదవేగిలో జన్మభూమి సభలు

పెదవేగి, డిసెంబరు 31 : పెదవేగి మండలంలో 5వ విడత జన్మభూమి - మా ఊరు గ్రామసభలు జనవరి 5వ తేదీనుంచి మూడురోజుల పాటు నిర్వహిస్తామని పెదవేగి ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య తెలిపారు. 5వతేదీ శుక్రవారం కె.కన్నాపురం, తాళ్లగోకవరం, వేగివాడ, చక్రాయగూడెం, ముండూరు, కొప్పులవారిగూడెం, రామశింగవరం, కూచింపూడి, న్యాయంపల్లి, పెదవేగి గ్రామాల్లో గ్రామసభలు జరుగుతాయని చెప్పారు. 6వ తేదీ శనివారం లక్ష్మీపురం, గార్లమడుగు, రాట్నాలకుంట, కొండలరావుపాలెం, రాయన్నపాలెం, విజయరాయి, బాపిరాజుగూడెం, నడిపల్లి, కవ్వగుంట, వంగూరు గ్రామాల్లో గ్రామసభలు ఉంటాయని చెప్పారు. అలాగే 7వ తేదీ ఆదివారం బి.సింగవరం, అంకన్నగూడెం, కొప్పాక, దుగ్గిరాల, పినకడిమి, పెదకడిమి, అమ్మపాలెం, భోగాపురం, జానంపేట, జగన్నాథపురం గ్రామాల్లో గ్రామసభలు జరుగుతాయని, అధికారులు తమశాఖలకు సంబంధించిన పూర్తిసమాచారంతో గ్రామసభలకు హాజరుకావాలని ఎంపీపీ తెలిపారు.



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థినులు

విజ్ఞాన్ విద్యార్థుల ఆనందహేల

పెదవేగి, డిసెంబరు 31 : పెదవేగి మండలం భోగాపురంలోని విజ్ఞాన్ గ్లోబల్‌జెన్ స్కూల్‌లో ఆదివారం సాయంత్రం నూతన సంవత్సర వేడుకలు వైభవంగా జరిగాయి. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపాధ్యాయుల గీతాలాపనలు, ఆటపాటల నడుమ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, ముగిసిన ఏడాదికి వీడ్కోలు, నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బీవీఎన్ఎస్.మణి మాట్లాడుతూ కొత్త సంవత్సరం వేడుకలు అంటే గడచిన ఏడాదిలో జరిగిన తప్పొప్పులను సరిచేసుకోవడమన్నారు. గత ఏడాది విజయాలు స్ఫూర్తిగా కొత్త సంవత్సరంలో మరిన్ని విజయాలకు దిశానిర్దేశం చేసుకోవాలని సూచించారు. పాఠశాల మేనేజర్ బి.అప్పారావు మాట్లాడుతూ ఏ రంగంలోనైనా చిత్తశుద్ధి ఉంటేనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న పూర్వవిద్యార్థులు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు క్యాంప్ ఫైర్ విశేషంగా ఆకట్టుకుంది. తొలుత విద్యార్థులతో కేక్‌కట్ చేయించి, నూతన సంవత్సర వేడుకలను ప్రారంభించారు.

నేడు ప్రజాప్రతినిధులు, మతపెద్దలతో సమావేశం

పెదపాడు : ఆత్మ గౌరవ దీక్ష కార్యక్రమాల్లో భాగంగా 4వ రోజు జనవరి 1న ఆయా గ్రామ పంచాయతీల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, మతపెద్దలతో సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని పెదపాడు ఎంపీడీవో ఎస్. ఆశీర్వాదం తెలిపారు. గ్రామస్థాయి అధికారులు, నిఘా కమిటీ సభ్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొనే ఈ సమావేశంలో సంపూర్ణ పారిశుధ్యం, దానిని సాధించేందుకు తీసుకుంటున్న చర్యలు, మరుగుదొడ్ల ఆవశ్యకత, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డను నిర్మించుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న నగదు ప్రోత్సాహకాలను వివరించడం జరుగుతుందని ఎంపీడీవో ఆశీర్వాదం చెప్పారు.



వైఎస్ జగన్‌తో వైసీపీ రాష్ట్ర యువజనశాఖ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన కామిరెడ్డి నాని

కామిరెడ్డి నానికి కొఠారు అభినందనలు

దెందులూరు, డిసెంబరు 31 : వైసీపీ రాష్ట్రయువజనశాఖ ప్రధాన కార్యదర్శిగా దెందులూరు మండలం శ్రీరామవరం గ్రామానికి చెందిన కామిరెడ్డి వెంకట నరసింహారావును నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు అందజేసిందని వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ కొఠారు రామచంద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా కామిరెడ్డి నాని మాట్లాడుతూ తన మీద నమ్మకంతో రాష్ట్ర కమిటీకి నియమించి నందుకు రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డికి యుకె, యూరప్ దేశాల కన్వీనర్ అబ్బాయ్‌చౌదరికి, జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. వైసీపీ అభివృద్ధి, క్షేత్ర స్థాయిలో బలోపేతానికి పూర్తిస్థాయిలో పనిచేస్తానని నాని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళతానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు ఉన్నారు.

వైకుంఠస్వామికి పూజలు

దెందులూరు, డిసెంబరు 31 : మండలంలోని రామారావుగూడెంశివారు మలకచర్లలో కొన్నిరోజులుగా కలియుగ వెంకటేశ్వరుడు దుస్వపోతు రూపంలో వైకుంఠస్వామిగా వెలిశాడంటూ ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నూతన సంవత్సరం కావడంతో భక్తుల తాకిడి ఎక్కువైంది. ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో వైకుంఠస్వామిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ నున్న వెంకన్న, గౌరవాధ్యక్షుడితోపాటు మాజీ సర్పంచ్ పుల్లా శ్రీనివాసరావు, తదితరులు వైకుంఠస్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.



365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మనకిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్ధకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసిన వారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం

2.horse

3. घोड़ा



సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ





పొడుపు కథలు


పళ్లున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ

పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.



జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....


జవాబులు

1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS

సూక్తి

జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్



తెగిన ఆధార్ లింకేజీ

- ఎన్టీఆర్ నగర్‌లో 1,163 మంది లబ్ధిదారులపై ప్రభావం
- మీసేవలో ఆధార్ సరిచేసుకోవాల్సిందే
- గడువు ఇచ్చేందుకు ఎపిటిడ్కో సిద్ధం ఆలోగా సరిచేయాల్సిందే
- లేదంటే అర్హత కోల్పోయినట్టే

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వ సంక్షేమ పథకాల నుంచి... బ్యాంకు లావాదేవీలు... డ్రైవింగ్ లైసెన్స్‌లు ... ఇలా ప్రభుత్వం కల్పించే ప్రతి సేవా రంగంలోనూ ఆధార్ కీలకమైపోయింది. ఆధార్ లేనిదే అడుగు ముందుకు వేసే పరిస్థితి లేదు. అదే ఆధార్ ఇప్పుడు ఎన్టీఆర్ నగర్ లబ్ధిదారులకు ఇబ్బంది కరంగా మారింది. జిల్లాలో భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం పట్టణాల్లో నిర్మిస్తున్న ఎన్టీఆర్ నగర్‌లకు సంబంధించి ఆధార్ లింకేజీ సక్రమంగా లేకపోవడంతో లబ్ధిదారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సేవలకు వినియోగిస్తున్న ఆధార్ సక్రమంగా ఉన్నప్పటికీ ఎన్టీఆర్ నగర్‌లో ఇళ్లకు మాత్రం సరిపోలడం లేదు. దాంతో మొత్తంపైన 1163 మంది లబ్ధిదారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇలా 24వేల మంది లబ్ధిదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటిని సరిచేసుకోవాల్సిందిగా ఎపిటిడ్కో అధికారులు దిశానిర్దేశం చేస్తున్నారు. అయితే ఆధార్ కార్డులను ఎన్టీఆర్ నగర్‌లకు అనుగుణంగా మార్చడానికి సమయాభావం నెలకొంటోంది. కనీసం 45 రోజులకు గానీ ఆధార్ సరిదిద్దే అవకాశం లేదని నిర్వాహకులు చెపుతున్నారు. దాంతో లబ్ధిదారుల్లో గుబులు నెలకొంది. ప్రజాప్రతినిధులపైనా ఈ విషయంలో ఒత్తిడి పెరుగుతోంది.

డీడీలపై అదనపు భారం

మరోవైపు చెల్లించిన డీడీల గడువు ముగుస్తోంది. దాంతో అదనంగా మరో రూ.400లు చెల్లించి కొత్తగా డీడీ తీసుకోవాల్సి వస్తోంది. ఎన్టీఆర్ నగర్‌లో 300 చదరపు అడుగుల కేటగిరీ లబ్ధిదారులు రూ. 500లు డీడీ సమర్పించారు. తాజాగా డీడీ మార్చాలంటే రూ. 300లు చెల్లిస్తేనే మార్పు చేస్తున్నారు. లబ్ధిదారుల డీడీల వ్యవహారం కూడా అదనపు భారాన్ని మోపుతోంది. సొమ్ములు లేకపోవడంతో రూ. 500లు డీడీ చెల్లించేందుకే అప్పు చేసిన పేదలు ఉన్నారు. అటువంటి డీడీల గడువు ముగియడంతో అదనంగా మరోసారి రసుము చెల్లించాల్సి వస్తోంది.

రెండు మున్సిపాలిటీల్లో ఆధార్ ఇబ్బంది

వాస్తవానికి మూడు పురపాలక సంఘాల్లోనూ లబ్ధిదారులు పూర్తి స్థాయిలో డీడీలు చెల్లించలేదు. చెల్లించిన లబ్ధిదారుల్లో ఇప్పుడు ఆధార్ లింకేజీ ఆందోళన కలిగిస్తోంది. భీమవరం పురపాలక సంఘంలో 677 మంది లబ్ధిదారులు, తాడేపల్లిగూడెంలో 476 మంది లబ్ధిదారులకు ఆధార్ ఇబ్బందులు ఎదురయ్యాయి. పాలకొల్లు పురపాలక సంఘంలో మాత్రం కేవలం 10 మందికి మాత్రమే ఆధార్ సక్రమంగా లేదు. దానిని ముందస్తుగానే సరిదిద్దే ప్రయత్నం చేశారు. డీడీలు చెల్లించే విషయంలోనూ పాలకొల్లు పురపాలక సంఘం ముందంజలో ఉంది. పాలకొల్లు స్థలానికి సరిపడా 6,784 ఇళ్లను కేటాయించారు. మరో వంద మంది మాత్రమే డీడీలు సమర్పించాల్సి ఉంది. తాడేపల్లిగూడెంలో 5,376 ఇళ్లు కేటాయిస్తే ఇప్పటిదాకా దాదాపు 4,600 మంది లబ్ధిదారులు డీడీలు చెల్లించారు. మరో 776 మంది లబ్ధిదారులు డీడీలు సమర్పించాలి. భీమవరం పురపాలక సంఘంలో 8,152 ఇళ్లు కేటాయిస్తే ఇప్పటిదాకా 7,600మందికి పైగా డీడీలు చెల్లించారు. వాస్తవానికి భీమవరం పురపాలక సంఘంలో మొత్తంపైన 14వేల మంది అర్బన్ హౌసింగ్ స్కీమ్‌లో దరఖాస్తు చేసుకున్నారు. తొలి విడతగా కేటాయించిన ఇళ్లకు సంబంధించి డీడీలు సమర్పించకపోతే కొత్తవారికి చోటు కల్పించనున్నారు. తాడేపల్లిగూడెంలోనూ అదే పరిస్థితి. రెండో విడతలో మరో 2000 మంది దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు. తొలివిడత ఇంకా 776 మంది డీడీలు చెల్లించాలి. గడువులోగా డీడీలు చెల్లించకపోతే కొత్తవారికి అవకాశం ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మూడు పట్టణాల్లో నిర్మిస్తున్న ఎన్టీఆర్ నగర్‌లో ప్రాజెక్ట్‌ను సకాలంలో పూర్తి చేసేందుకు అవసరమైన డీడీలను త్వరితగతిన సమర్పించేలా చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు వచ్చే అక్టోబర్‌నాటికే ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి ఎల్ అండ్‌టీ కంపెనీ ప్లాట్ల నిర్మాణాన్ని వేగవంతం చేసింది.

ఎన్టీఆర్ నగర్ నిర్మాణ ఫొటో



మౌలిక వసతులు అదే సంస్థకు..!

ప్రస్తుతం ప్లాట్‌ల నిర్మాణ బాధ్యతను మాత్రమే ఎల్‌అండ్‌టీ చేపడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ నగర్‌లలో మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక భారాన్ని భరిస్తోంది. భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు పురపాలక సంఘాల్లో దాదాపు రూ. 160 కోట్లతో రహదారులు, డ్రైయిన్‌లు, తాగునీటి సౌకర్యం వంటి వసతులు కల్పించనున్నారు. దానికోసం అంచనాలు పూర్తి చేశారు. ఎపిటిడ్కో త్వరలోనే టెండర్‌లు పిలవనుంది. అయితే మౌలిక వసతుల కల్పన కూడా ఎల్‌అండ్‌టీ కంపెనీకే అప్పటించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఒకవైపు ఫ్లాట్‌లు పూర్తయితే దానికి సమాంతరంగా మౌలిక వసతుల కల్పనకూడా అదే కంపెనీ అయితే త్వరితగతిన పూర్తి కానున్నాయని అధికారులు భావిస్తున్నారు. మౌలిక వసతులు పూర్తయితేనే లబ్ధిదారులు కొత్త ఇంటిలోకి ప్రవేశించేందుకు అవకాశం ఉంటుంది. అలా కాకుండా ముందుగా ఇళ్లు కేటాయించినా వెళ్లే పరిస్థితి ఉండదు. ఆ ఉద్దేశంతోనే మౌలిక వసతుల కల్పనకు ఆగమేఘాలపై అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి సమర్పించారు.

వారసులొస్తున్నారు

- ఇప్పటి నుంచే సిద్ధం
- రాజకీయ బరి గీశారు
- ఆశీస్సులే తరువాయి

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

:తెలుగుదేశం పార్టీలో సీనియర్లు తమ వారసులను రంగంలోకి దింపే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే దీనిపై పక్కా ప్రణాళిక రూపొందించారు. ఒక క్రమ పద్ధతిలో తమ వారిని పార్టీలోకి ఇమిడిస్తున్నారు. ఎవరికీ ఎటువంటి పొర పచ్చాలు లేకుండా జాగ్రత్త పడు తున్నారు. నిన్నమొన్నటిదాకా ముం దస్తు ఎన్నిక లంటూ ఊగారు. యువరక్తం కావాలంటూ పార్టీ కూడా ఆరాట పడుతున్న సమయంలో పని పూర్తి చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. సాధారణంగా రాజకీయ వార సత్వాలు ఆనవాం ఖ తీయే. కాని ప్రస్తుత రాజకీయాల్లో ఆర్థిక బలం ఉన్న వారికే పెద్ద పీట. సామాజిక పరంగా, ఆర్థిక పరంగా రెండింటా ప్లస్ మార్కులు పడితే అటువంటి వారికి తిరుగే ఉండదు. ఆ కోవలోనే మరికొందరు వేచి చూసే ధోరణి లో ఉన్నారు. బోళ్ళ బుల్లిరామయ్య మనువడు బోళ్ళ రాజీవ్ ఇప్పటికే ఈ విషయంలో ఒక అడుగు ముందుకు వేశారు. మొదటి నుంచి పార్టీలో క్రియాశీలకంగానే వ్యవహరిస్తున్నారు. అంతకంటే మించి తెలుగుదేశం పార్టీతో బుల్లిరామయ్య, ఆయన కుటుంబం యావత్తు ఇప్పటికే అనుబంధంగా ఉంది. ఎన్నికల సమయంలో వీరి మాటకు విలువ ఉంది. అందుకనే ఏలూరు లోక్‌సభ స్థానం నుంచి పోటీకి రాజీవ్ చాన్నాళ్ళ నుంచి ఉవ్విళ్ళూరు తున్నారు. ఆయన కుటుంబీకులు, బంధు వర్గం కూడా దీనికే మద్ధతు పలికింది. పార్టీ కీలక సమా వేశాలకు ఆయన ఈ మధ్యన విధిగా హాజరవుతున్నారు. ఏలూరు ఎంపీ మాగంటి బాబుకు ప్రత్యామ్నాయంగా రాజీవ్‌ను రంగంలోకి దింపు తున్నట్టు ఇప్పటికే పార్టీలో ప్రచారంలో ఉంది. ఆయన మాత్రం ఈ విషయంలో వివా దాలకు పోకుండా తటస్థంగానే పార్టీ కార్యక్రమాలకు హాజర వుతున్నారు. ఒకవేళ ఎంపీ మాగంటి బాబుకు రాజ కీయంగా ఏదైనా ప్రత్యామ్నాయ మార్గం చూపుతారా, యధా విధిగా ఏలూరు ఎంపీ టికెట్ కేటాయిస్తారా అనే విషయంలో పార్టీలోనే భిన్నాభిప్రా యాలున్నాయి. బోళ్ళ కుటుంబం నుంచి రాజీవ్ మద్ధతు పెరగడంతో మాగంటి బాబు విషయంలో ఊహలన్నీ చిలువలు, పలవలుగా మారు తున్నాయి. ఇదే సందర్భంలో మాగంటి తనయుడు మాగంటి రాంజీ రాజకీయంగా వారసత్వం అందిపుచ్చుకోవాలని భావి స్తున్నారు. మాగంటి కుటుంబంతో జిల్లా అంతటా బంధుత్వం, స్నేహం ఇమిడి ఉండడంతో ఒకవేళ వచ్చే ఎన్నికల్లో వీలు కుదిరితే, రాజకీయంగా అన్ని ఆనుపానులు గుర్తించి మాగంటి రాంజీకి ఏదొక నియోజకవర్గం కేటాయించే అవకాశాలు లేక పోలేదన్న ప్రచారం ఈ మధ్యన మరింత ముదిరింది. ఈ విషయంలో ఎంపీ మాగంటి బాబు మాత్రం ఎలాంటి కామె ంట్లు చేయకుండా వచ్చే ఎన్నికల్లో తాను పోటీకి సిద్ధం అన్న ట్టుగా సంకేతాలు ఇస్తున్నారు. బోళ్ళ, మాగంటి కుటు ంబాల రాజకీయం ఇప్పుడు తెలుగుదేశం పార్టీలోనే హాట్ టాపిక్. ఇంకోవైపు పార్టీ జిల్లా అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యు రాలు సీతారామలక్ష్మి తనయుడు తోట జగదీష్ భీమవరం రాజ కీయాల్లో చురుకైన పాత్ర పోషించేందుకు సిద్ధమ వుతున్నారు. పార్టీలో కొంతకాలంగా ఇదే చర్చనీయాంశం. పార్టీ నుంచి నూటికి నూరు శాతం మార్కులు పొందిన సీతారామలక్ష్మి సైతం ఈ విషయంలో కొంత అనుకూలంగానే ఉన్నారు. అంత కంటే మించి సామాజిక వర్గంగా గట్టి మద్ధతు సైతం జగదీష్ కూడగట్టుకునే ప్రయత్నంలో ఉన్నారు. రాజ కీయాల్లో మచ్చ లేకుండా ఎదిగిన సీతారామలక్ష్మి వ్యక్తిత్వం కూడా ఆయ నకు అనుకూలంగా ఉంటుందని ఒక అంచనా. కొన్నాళ్ళ క్రితం స్వచ్ఛంద కార్యక్రమాల్లో క్షణం ఖాళీ లేకుండా జగదీష్ దూసు కెళ్ళారు. దీని తరువాత కొందరు పార్టీ అధ్య క్షురాలు సీతారామలక్ష్మికి రాజకీయంలో వారసుడు జగదీష్ అని ప్రచారం ప్రారంభించారు. మంత్రి పితాని సత్య నారాయణ తనయుడు వెంకట్ కూడా కొన్నాళ్ళ క్రితం రాజకీయాలవైపు దూసుకొచ్చే ప్రయత్నం చేశారు. అప్పటికే మంత్రి పితాని జిల్లా రాజకీయాల్లో కేంద్ర బిందువుగా మారారు. బీసిల పక్షాన గట్టి పట్టున్న నేతగా స్థిరపడ్డారు. ఆచంట నియోజకవర్గంలో వరుస విజయాలు సాధించడం, తాజా రాజకీయాల్లో సైతం దూసుకు వెళ్తున్నప్పుడు కొంత బాధ్యతను వెంకట్‌కు అప్పగించారు. ఇదంతా పితాని మంత్రి పదవి చేపట్టక ముందు మాట. వెంకట్ రాజకీయపరంగా కాకుండా వ్యాపార పరంగా ఎద గాలని భావిస్తున్నా వీలు చిక్కితే క్రియాశీలక రాజకీయాల్లో ఆయన కూడా చొచ్చుకొచ్చే అవకాశాలున్నాయి. ఇలా వారసులుగా ముందుకు వచ్చే ప్రయత్నాలే కొనసాగుతున్నాయి.

రుణ లక్ష్యం నెరవేరేనా

- కౌలు రుణాలు అంతంతమాత్రమే
- లెక్కలు మాత్రం అమోఘం
- పంట రుణాల టార్గెట్ రూ.7,694.26 కోట్లు
- డిసెంబరు వరకు ఇచ్చింది రూ.5,100 కోట్లు
- కౌలు రైతులకు ఇచ్చిన రుణాలు రూ.684 కోట్లు
- ఇతర వ్యవసాయ రుణాలు రూ.1,050 కోట్లు
- పరిశ్రమలకు ఇచ్చింది రూ.850 కోట్లు
- ఇతర బ్యాంకు రుణాలు రూ.3,870 కోట్లు

(ఏలూరు సిటీ) :

బ్యాంకు రుణాల లక్ష్యం పూర్తిస్థాయిలో నెరవేరేనా అనే విషయం చర్చనీయాంశమైంది. బ్యాంకు అధికారులు చెబుతున్న లెక్కలకు, వాస్తవ పరిస్థితులకు పొంతన లేదని చెబుతున్నారు. దీనికి ప్రధాన కారణం కౌలు రైతులకు అంది ంచిన రుణాలు అంతంత మాత్రమేనని కౌలు రైతు సంఘాలు పేర్కొంటున్నాయి. బ్యాంకు అధికారులు చెప్పిన లెక్కల ప్రకారం కౌలు రైతులకు రూ.684 కోట్లు అందజేశారని చెబు తుండగా, కౌలు రైతు సంఘాలు మాత్రం 100నుంచి 150 కోట్లు మాత్రమే ఇచ్చారని, అవి కూడా గతంలో ఇచ్చిన రుణాలను రెన్యువల్ చేశారని, కొత్తగా ఇచ్చిన రుణాలు ఏమి లేవని చెబుతున్నారు. కౌలు రైతులకు రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు తాత్సారం చేస్తున్నాయనే విమర్శలు కూడా సర్వత్రా వినవస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా రుణ ప్రణాళికను అనుసరించి 2018 మార్చి 31వ తేదీలోగా జిల్లా వ్యాప్తంగా రూ.16558.91 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయి ంచుకోగా, ఇప్పటివరకు వివిధ బ్యాంకు రుణాల కింద రూ.10820 కోట్లు ఇచ్చినట్లు బ్యాంకు అధికారులు చెబుతున్నారు.

పంట రుణాలు వితరణ రూ.5100 కోట్లు :

పంట రుణాలకు సంబంధించి ఈ ఏడాది లక్ష్యం నెరవేరేటట్టు కనిపించడం లేదు. మొత్తం పంట రుణాలు కింద రూ.6525.47 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.5100 కోట్లు రుణాలుగా అందించినట్టు బ్యాంకు అధికారులు చెబుతున్నారు. మార్చి 31 వరకు సమయం ఉన్నా ఆ లోగానే పూర్తి స్థాయిలో పంట రుణాలు రైతులకు అంద జేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే రబీ సీజన్ ఇప్పటికే ప్రారంభమైంది. రైతులు పంట లకు పెట్టుబడులు పెట్టుకోవాలంటే రుణాలు త్వరితగతిన అందజేయాల్సిన అవసరం ఉంది. అయితే ఆ మేరకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వడం లేదని రైతులు విమర్శలు చేయడం కనిపిస్తోంది. ఇదిలావుండగా వ్యవసాయ రుణాలకు సంబంధించి దీర్ఘ కాలిక రుణాలు రూ.3225.89 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.850 కోట్లు మాత్రమే అందజేశారు. వ్యవసాయ అనుబంధ రుణాలు కింద రూ.800.28 కోట్లు ఇవ్వాల్సి ఉం డగా రూ.200 కోట్లు మాత్రమే రుణాలను అంద జేశారు. ఇక పరిశ్రమలకు సంబంధించి రూ.850 కోట్లు, విద్యారుణాలు రూ.60 కోట్లు, హౌసింగ్ రుణాలు రూ.480 కోట్లు, ఇతర రుణాలు రూ.80 కోట్లు, నాన్‌ప్రియార్టీ సెక్టార్‌కు సంబంధించి రూ.3200 కోట్లు రుణాలుగా అందజేశారు.

లక్ష్యం నెరవేరేనా :

కౌలు రైతులకు సంబంధించి రుణాలు ఇవ్వడంలో బ్యాంకర్లు తాత్సారం చేస్తున్నారని కౌలు రైతు సంఘాలు విమ ర్శిస్తున్నాయి. బ్యాంకు అధికారులు చెప్పేలెక్కలకు, వాస్తవ పరిస్థితులకు పొంతన లేదని జిల్లా కౌలు రైతుసంఘ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ విమర్శించారు. ఇటీవల కౌలు రైతులకు 684 కోట్ల రూపాయలు రుణాలు అందజేశారని బ్యాంకు అధికారులు లెక్కలు చెప్పగా వాస్తవంగా 150 కోట్ల రూపా యలు మాత్రమే రుణాలు అందజేశారని ఆయన పేర్కొ న్నారు. అవి కూడా కొత్తగా కౌలు రైతులకు రుణాలు ఇవ్వ లేదని, గతంలో ఇచ్చిన రుణాలను రెన్యువల్ చేయడం జరిగి ందని చెబుతున్నారు. కౌలు రైతులకు రుణాలు ఇవ్వడంలో బ్యాంకర్లు జాప్యం చేయడం వల్ల కౌలు రైతులు రబీ పంట సాగులో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. కొంతమంది రైతులు రుణాలు అందక ప్రైవేటు అప్పులు చేయాల్సిన పరిస్థితి కూడా ఏర్పడిందన్నారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలకు రాష్ట్ర మంత్రులు పితాని సత్యనారాయణ, కె.ఎస్.జవహర్, పైడికొండల మాణిక్యాలరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందచేస్తూ సందేశాలను అందించారు. కొత్త ఏడాదిలో జిల్లా అన్ని రంగాల్లో ప్రగతి సాధించి ప్రజలంతా సుఖ సంతోషాలతో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్, ఎంపీ మాగంటి బాబు, ఎమ్మెల్యే బడేటి బుజ్జి, ఎమ్మెల్సీలు రాము సూర్యారావు, ఆళ్ల నాని, నగర మేయర్ షేక్ నూర్జహాన్‌లు శుభాకాంక్షలు తెలిపారు.



సమన్వయంతో నిర్వహించాలి

‘జన్మభూమి-మాఊరు’ నిర్వహణపై టెలీ కాన్ఫరెన్స్‌లో మంత్రి ప్రత్తిపాటి

ఏలూరు సిటీ, డిసెంబర్ 31 : జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. ఆదివారం జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, మండల, మునిసిపల్ స్పెషల్ అధికారులు, తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులతో మంత్రి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్థికేతర సమస్యలను ముందుగానే పరిష్కరించుకుని ఆర్థికపరమైన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళేలా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ అంశాలపై జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు తెలిపిన విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళడంతోపాటు సంబంధిత శాఖాధికారులతో సమీక్షించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు మంత్రి పుల్లారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతీ ఏటా నిర్వహించుకుంటున్న జన్మభూమి-మా ఊరు ఐదో విడత కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అందరూ సహకరించాలన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్. జవహర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ఉపాధి కల్పన, కార్మిక సంక్షేమ శాఖ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేసేందుకు అధికారులకు ఆదేశాలివ్వాలని సూచించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాల రావు మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన పేదలందరికీ ఇళ్ళ స్థలాలు మంజూరు చేసేందుకు భూమి కొనుగోలు విషయంపై ముఖ్యమంత్రి వారితో సంప్రదించి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోనూ నిర్వహించే జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పర్యటించాల్సిందిగా కోరారు. కలెక్టర్ భాస్కర్ మాట్లాడుతూ రబీ సాగునీటి ఎద్దడి విషయంలో సీలేరు నుంచి వెయ్యి క్యూసెక్కుల నీరు విడుదల చేసేందుకు, దొంగరావిపాలెం వద్ద లిఫ్ట్ మంజూరు విషయంలో జలవనరుల శాఖ మంత్రితో, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ వారితో మాట్లాడామన్నారు. రేషన్‌కార్డుల విషయంలో తగు ఆదేశాలిచ్చి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి పుల్లారావును కలెక్టర్ కోరారు. ఎంపీలు తోట సీతారామలక్ష్మి, ఎంపీ మాగంటి మురళీమోహన్ మాట్లాడుతూ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చెప్పిన విధంగా జిల్లాలో అర్హులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతీ నియోజకవర్గానికి రెండు వేల పింఛన్లు ఇచ్చారని, కొన్ని నియోజకవర్గాల్లో అంతకుమించి పింఛన్లు మంజూరు చేయాల్సి ఉందని, ఈ విషయంపై ముఖ్యమంత్రితో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌రావు, ఎమ్మెల్యేలు నిమ్మల రామానాయుడు, బూరుగుపల్లి శేషారావు, ఆరిమిల్లి రాధాకృష్ణ, బండారు మాధవనాయుడు, గన్ని వీరాంజనేయులు, ముప్పిడి వెంకటేశ్వరరావు, సీపీవో బాలకృష్ణ, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



అలరించిన గోదా కల్యాణ నృత్యరూపకం

ఏలూరు కల్చరల్, డిసెంబర్ 31 : ధనుర్మాసం సందర్భంగా ఆదివారం రాత్రి వైఎంహెచ్‌ఏ హాలులో ప్రదర్శించిన ‘గోదా కల్యాణం’ కూచిపూడి నృత్య రూపకం ప్రేక్షకులను రంజింపజేసింది. ప్రముఖ నృత్య దర్శకుడు, నాట్యాచార్య కె.వి.సత్యనారాయణ నృత్య దర్శకత్వంలో రూపొందించిన ఈ నృత్య రూపకాన్ని అమెరికాలో నివసిస్తున్న సోదరీమణులు శ్రీల హైందవి చదలవాడ రంగనాథ స్వామిగా, శ్రీయ బాలిక చదలవాడ గోదాదేవి పాత్రలతో రూపకాన్ని రక్తికట్టించారు. విష్ణుమూర్తిగా శ్రీనివాస్, బ్రహ్మగా సాయి మనోజ్, పార్వతిగా లోహిత, శివుడిగా వెంకట్, సరస్వతిగా అంజలితోపాటు ఫ్లోరిడాకు చెందిన గీతారాజ్ ఇతర పాత్రలలో సహకరించారు. గోదా దేవి ధనుర్మాసంలో శ్రీ మహా విష్ణువును సేవించి వివాహమాడిన సందర్భాన్ని కళ్ళకు కట్టినట్లు అద్భుతమైన హావభావాలు రాగయుక్తంగా విన్యాసాలతో అలరింపజేశారు. ముఖ్య అతిథిగా దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు హాజరయ్యారు. ఎమ్మెల్సీ రాము సూర్యారావు, ఎఫ్‌డిసి చైర్మన్ అంబికా కృష్ణ, ఉషా గ్రూపు సంస్థల చైర్మన్ బి.వి.బాలకృష్ణారావు, వైఎంహెచ్‌ఎ ట్రస్టు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

ఆకివీడు



ప్రజలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

ఉండి డిసెంబర్ 31: ప్రజలందరికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు అందిస్తున్నట్లు ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు తెలిపారు. ఆదివారం రాత్రి ఉండి మార్కెట్‌యార్డు చైర్మన్ సాంబశివరాజు ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్‌చేశారు.

సంక్షిప్తంగా...



యోగాతోనే ఆరోగ్యం

ఆకివీడు డిసెంబరు 31: సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రతి ఒక్కరికీ యోగా తప్పనిసరని అష్టాంగ యోగా మాస్టారు సత్యం అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమందిరంలో ఆదివారం ఆయన శిష్యులతో యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సమస్యలు వచ్చినప్పుడే ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతారని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులతో పాటు రోజూ గంట సమయం యోగాకు కేటాయించి శరీరానికి శ్రమ కల్గిస్తే నిరంతరంగా ఆరోగ్యవంతులుగా జీవిస్తారన్నారు. పతంజలి ఆరోగ్య కేంద్రంలో గత 35 సంవత్సరాలుగా యోగా అందిస్తున్న యోగాసనాచార్య కందుల సత్యనారాయణను సన్మానించారు. కార్యక్రమంలో ఆకివీడు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుర్రం లక్ష్మణరావు, డీసీ దాట్ల రామరాజు, వైద్యురాలు కేవిఎల్ మాధవి, గొంట్లా కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.



దాతల సహకారంతోనే అభివృద్ధి

ఉండి, డిసెంబర్ 31: పూర్వపు విద్యార్థులు, దాతల సహకారం మరులేనిదని ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయుడు ముదునూరి శివరామరాజు అన్నారు. శతాబ్ది ఉత్సవాలు నిమిత్తం పూర్వ విద్యార్థి గుండా బత్తుల సుబ్బారావు అందించిన విరాళాన్ని, అలాగే 1991 బ్యాచ్‌కు చెందిన ఖండాపు శ్రీనివాసరావు, పెద్దింటి శ్రీను, కరిమెరక వెంకన్న ఆధ్వర్యంలో పూర్వపు విద్యార్థులు రూ. 20వేలు అందించినట్లు తెలిపారు. ఇంకా ఇవ్వవలసిన వారు తమను సంప్రదించాలని ఆయన కోరారు.

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	ఎంసీఏ
విజయ మినీ ఏసీ	హలో
వెంకటలక్ష్మి	ఒక్కక్షణం
సంగీత	లండన్ దొరలు
శ్రీవెంకట గంగారత్నం	---



ఆకివీడులో పండ్ల దుకాణాల్లో సందడి



సిద్ధంగా ఉన్న బొకేలు



పెద అమిరం లూథరన్ చర్చి విద్యుత్ కాంతులు

నూతన సంవత్సరం వేడుకలకు ఏర్పాట్లు

- జోరుగా బిర్యానీ, శీతల పానీయాల అమ్మకాలు
- పలు ఆఫర్లతో ఆకట్టుకునే యత్నాలు

పాలకోడేరు, డిసెంబర్ 31: నూతన సంవత్సరాన్ని స్వాగతించేందుకు యువత ఉత్సాహంగా ఉన్నారు. బిర్యానీ, ఐస్‌క్రీమ్, కేక్, డ్రింక్‌ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఒక్కొక్క గ్రామంలో మూడు, నాలుగు సెంటర్లలో బిర్యానీ వ్యాపారం జోరుగా సాగుతోంది. అదే విధంగా యువత సైతం ఎక్కడ ఆకర్షణీయంగా ఆఫర్లు పెట్టారో అక్కడ కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. గొల్లలకోడేరు గ్రామంలో ఓ బిర్యానీ సెంటర్‌లో రూ.499లకే రెండు బాస్‌మతీ బిర్యానీ ప్యాకెట్లు, అరకేజీ కేకు, అరలీటరు డ్రింక్, ఓ ఐస్‌క్రీమ్ ఏర్పాటు చేయడంతో ఆ సెంటర్‌లో బిర్యానీ కోసం యువత ఆసక్తిగా చూస్తున్నారు. ఇలా ఎవరికి వారు పోటీ పడుతూ ఆకర్షణీయమైన బిర్యానీలను సిద్ధం చేస్తూ ఎవరికి వారు పోటీ పడుతున్నారు. అదే విధంగా మహిళలను ఆకర్షించే విధంగా రంగురంగుల ముగ్గులను ఆకర్షణీయంగా కూడళ్ళల్లో ఏర్పాటు చేశారు. ఇక మహిళలు రంగవల్లులు తీర్చిదిద్దేందుకు పలుచోట్ల రంగులు

కాళ్ళ, డిసెంబర్ 31: ఆదివారం రాత్రి ప్రధాన చర్చిలపై విద్యుత్ ధగధగలతో ముస్తాబయ్యాయి. క్రైస్తవ సోదరులు 2017సంవత్సరానికి స్వస్తి పలుకుతూ 2018సంవత్సరాన్ని స్వాగతిస్తూ చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ప్రత్యేక గీతాలు ఆలపించారు. 2018సంవత్సరంలో అంతా మేలు జరగాలంటూ ఏసుప్రభువును వేడుకొన్నారు. కాళ్ళ సెయింట్‌ఫాల్ లూథరన్ చర్చి, పెదఅమిరం లూథరన్ చర్చి, కాళ్ళ ఏసుక్రీస్తు ప్రార్ధనా మందిరం వద్ద ఏర్పాటు చేసిన లైటింగ్ ఆకట్టుకున్నాయి.



పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన దృశ్యం

పేదలకు దుప్పట్లు వితరణ

చెరుకుమిల్లి(ఆకివీడు రూరల్, డిసెంబర్ 31): ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత భాగాన్ని సేవ చేయడానికి ఉపయోగించాలని మద్దిరాల దీనమనసు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పేదలకు దుప్పట్లు పంచిపెట్టినట్టు మద్దిరాల దీనమనసు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో పేదలు ఆనందంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఈ దుప్పట్లు పంపిణి చేసినట్లు తెలిపారు. ప్రతి ఏటా తనకున్న దానిలో పేదలకు సహాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముందుగా కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లు అందజేశారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

పాలకోడేరు, డిసెంబర్ 31: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఒక వరమని ఉండి ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. విస్సాకోడేరు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం సహాయనిధి చెక్కులను అందించే కార్యక్రమాన్ని విస్సాకోడేరులో చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ పెన్మెత్స శ్రీనివాస రాజు, ఉపసర్పంచ్ బొల్లా శ్రీను, దుండి అశోక్, టీడీపీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి గోపాలకృష్ణంరాజు, ఎంపీటీసీలు కె శ్రీను, గెడ్డం జోషి, దుండి మరియమ్మ, మహంకాళి, భూపతిరాజు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

కాళ్ళ, డిసెంబర్ 31: క్రీస్తు బోధనలను అనుసరించి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివ రామరాజు అన్నారు. కోపల్లెలో ఆదివారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుప్రభువు ప్రేమ, దయ, కరుణ గుణాలను ప్రతి ఒక్కరూ కలిగి వుండాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. కోపల్లె గ్రామ టీడీపీ అధ్యక్షుడు పెన్మెత్స విశ్వనాథరాజు, సొసైటీ మాజీ అధ్యక్షుడు దంతులూరి కోటేశ్వరరాజు, ఏఎంసీ డైరెక్టర్ బూడి వెంకటపరాలు, పాస్టర్ నీరిక్షణరావు, సామ్యేల్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి జన్మభూమి సభలిలా...

కాళ్ళ, డిసెంబర్ 31: జనవరి 2న కాళ్ళ మండలంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ఎన్‌వి శివప్రసాద్‌యాదవ్ తెలిపారు. 2న పెదఅమిరం, జక్కరం గ్రామాల్లో, 3న వేంపాడు, కోపల్లె, 4న బొండాడ, బొండాడపేట గ్రామాల్లో జరుగుతాయన్నారు. 5వ తేదీన ఆనందపురం, ఎల్‌ఎన్ పురం, 6న మాలవానితిప్ప, బోసుకాలనీ, 8న కలువపూడి, పల్లిపాలెం, ప్రాతాళ్ళమెరక. 9వ తేదీన ఏలూరుపాడు, జువ్వలపాలెం గ్రామాల్లో, 10వ తేదీన కొలనపల్లి, కోమటిగుంట, సీసలి గ్రామాల్లోను, 11వ తేదీన దొడ్డనపూడి, కాళ్ళకూరు, కాళ్ళ గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు

కాళ్ళ, డిసెంబర్ 31: 2017లో ఆఖరి ఆదివారం రావడంతో క్రైస్తవ సోదరులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. సంవత్సరంలో ఆఖరిరోజు ఆదివారం రావడం అరుదు. దీంతో ఆదివారం నాడు చర్చిలు విశ్వాసులతో కిటకిటలాడాయి. సంవత్సరమంతటా జరి గిన మేలులను ఈ సందర్భంగా చర్చిల్లో సాక్ష్యాల రూపంలో చెప్పారు. మండలంలో ప్రధానంగా లూథరన్, ఆర్‌సీఎం, సీఎస్ఐ, సీబీఎన్‌సీ, ఏసుక్రీస్తు ప్రార్ధనా మందిరం, ఏసుక్రీస్తు సహవాస సంఘం, బేతస్థ, బేతేలు ప్రార్ధనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు.

కమ్యూనిస్టు నాయకుడు నాగిడి సాంబమూర్తికి నివాళులు

భీమవరం రూరల్,డిసెంబర్ 31 : తీర ప్రాంత ప్రజల ఆరాధ్యుడు నాగిడి సాంబమూర్తని, ఆయన ఆశయాలను కొనసాగించడమే వారికి అందించే నిజమైన నివాళి అని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ నెక్కంటి సుబ్బారావు అన్నారు. భీమవరం రూరల్ నాగిడి పాలెంలో ఆదివారం నాగిడి 14వ వర్ధంతి సభ నాగిడి జయసుందర్రావు అధ్యక్షతన జరిగింది. నెక్కంటి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీలో తీర ప్రాంత నాయకుడిగా ఎదిగి పూర్వం రోజుల్లోనే ప్రజలనుభవిస్తున్న కష్టాలను అధిగమమించాలని భావించి, ఆ ప్రాంతంలోని ఫారెస్ట్ భూములను ప్రజలకు అందేలా చేశారన్నారు. నాగిడిపాలెంకు సర్పంచ్‌గా రెండుసార్లు పని చేసి అభివృద్ధికి కృషి చేశారన్నారు. తొలుత ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో సీతారామ్ ప్రసాద్, రంగారావు, మల్లుల శ్రీనివాసరావు, నాగిడి తులసీరావు, ఆకుల కొండాజీ, వేల్పుల నాగేశ్వరరావు, వెంకట నారాయణ, కామేశ్వరరావు, నరసింహస్వామి పాల్గొన్నారు.



విద్యా గణపతి ఆలయం వద్ద పూజలు చేస్తున్న చిన్నారులు

చిన్నారుల గొబ్బెమ్మ పూజలు

భీమవరం టౌన్, డిసెంబర్ 31 : ధనుర్మాసం సందర్భంగా గునుపూడి విద్యా గణపతి ఆలయం వద్ద ఆదివారం సాయంత్రం గునుపూడి బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వ ర్యంలో గొబ్బి పేరంటం నిర్వహించారు. యడవల్లి నాగ నర్శింహ శర్మ పూజలు చేయించారు. చిన్నారులు పాడిన గొబ్బి పాటలు ఆకట్టుకున్నాయి. గునుపూడి బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షుడు వేలూరి బుజ్జి ఆధ్వర్యంలో చిన్నారులకు బాక్సులు పంపిణీ చేసారు. యామిజాల శేషారావు, బ్రహ్మజోశ్యుల బాబిష్, కొమ్ము శ్రీనివాస్ పాల్గొన్నారు.

భీమవరం వార్తలు



కోదండ రామాలయం వద్ద గోపూజ నిర్వహిస్తున్న భక్తులు

ఘనంగా గోపూజ

భీమవరం టౌన్, డిసెంబర్ 31 : ధనుర్మాసం సందర్భంగా గునుపూడిలోని సోమేశ్వర స్వామి ఆలయం పక్కన ఉన్న కోదండ రామాలయం దగ్గర జాన్సీలక్ష్మి మహిళా సంఘం ప్రోత్సాహంతో ఆదివారం గోపూజ నిర్వహించారు. 18వ వార్డు మాజీ కౌన్సిలర్ కోడే యుగంధర్ దంపతులచే ఆలయ అర్చకులు గోపూజ చేయించారు. లోకం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షతో పూజలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆకుల సుబ్బలక్ష్మి, సోంబాబు, కామేష్, ప్రయాగ కన్నా, చిట్టిబాబు,పెద బుజ్జి పాల్గొన్నారు.



పార్టీ అభివృద్ధికి మరింతగా కృషి చేయాలి

శిక్షణ పొందిన కార్యకర్తలకు ఎమ్మెల్యే అభినందనలు

భీమవరం, డిసెంబర్ 31 : టెక్నాలజీని వినియోగించుకుని అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్ళాలని, ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా పార్టీ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కోరారు. ఇటీవల సోషల్ మీడియా విభాగంలో టీడీపీ వర్క్‌షాపులో పాల్గొని ధృవీకరణలు పొందిన నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే తన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ అభివృద్ధి పనులపై ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని, దాన్ని సోషల్ మీడియా ద్వారా తిప్పికొట్టాలని కోరారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య మాట్లాడుతూ ఫేస్‌బుక్, వాట్సప్, ట్విట్టర్ ద్వారా ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు తెలియచేయాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్యకర్తలందరూ అభివృద్ధికి, పార్టీ ప్రగతికి కృషిచేయాలని కోరారు. ఎమ్మెల్యే రామాంజనేయులుకు, చైర్మన్ గోవిందరావుకు కార్యకర్తలు మద్దతుగా నిలవాలని కోరారు. కాగా వర్క్‌షాపులో పాల్గొన్న పట్టణ ప్రధాన కార్యదర్శి ఉప్పులూరి చంద్రశేఖర్, బీసీ సెల్ అధ్యక్షుడు గంటా త్రిమూర్తులు, వాణిజ్యవిభాగం అధ్యక్షుడు మిర్తిపాటి గున్నేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్య క్షుడు మాతా సురేష్‌బాబు, యువత కార్యదర్శి మద్దుల సాయివెంకటకృష్ణమూర్తి, సాయిమణికంఠ, కెవాసు, సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ కాసరనేని మధు, చిక్కాల వెంకటేశ్వరరావు, అంగర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


శిక్షణలో ఇచ్చిన ధృవీకరణ పత్రాలను చూపిస్తున్న కార్యకర్తలు

రైల్వే ఏడీఆర్‌ఎంకు రైల్వేగేటు సాధనసమితి అభినందనలు

భీమవరంఅర్బన్, డిసెంబర్ 31: భీమవరం పట్టణానికి రైల్వేగేటు ఒక మధుర కానుక అని, 2018లో నూతన రైల్వేగేటు త్వరితగతిన నిర్మించాలని విజయవాడ డివిజన్ రైల్వే ఏడీఆర్‌ఎం రామరాజుకు రైల్వేగేటు సాధన కమిటీ నాయకులు అభినందనలు తెలిపారు. సాధన సమితి కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతీ సంవత్సరం ఎన్నో అభివృద్ధి పనులు చేస్తుంటాయని, రైల్వేశాఖ భీమవరం పట్టణంలో అనేక సంవత్సరాలుగా పరిష్కారం నోచుకోని బైపాస్ రోడ్డు రైల్వేగేటు నిర్మాణానికి అనుమతివ్వడం , ముఖ్యంగా ఇఆర్‌ఎం, ఏడిఆర్‌ఎంల కృషి అభినందనీయమన్నారు. మైలాబత్తుల ఐజాక్‌బాబు, మాదా సురేష్, ఈపి శేషు, చెల్లబోయిన గోవిందు, రైల్వేస్టేషన్ మేనేజర్ దేవకుమార్,స్టేషన్ మాష్టర్ సత్తిరాజు, రవికిషోర్, నరేంద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన నరసాపురం డీఎస్పీ

భీమవరంక్రైం, డిసెంబర్ 31 : భీమవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆదివారం నరసాపురం డీఎస్పీ ప్రభాకరబాబు తనిఖీ చేశారు. స్టేషన్‌లో ఉన్న రికార్డులను, కేసుల పెండింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రౌడీషీటర్ల వివరాలను, రౌడీషీటర్లు ప్రతీ శనివారం స్టేషన్‌కు హాజరవుతున్నారా, లేదా అనే అంశాలను వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వరరావు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ అప్పారావు, రైటర్ వైవీ సత్యనారాయణ, సిబ్బంది తదితరులు ఉన్నారు.


















భీమవరం
నియోజకవర్గం



నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధి : ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం, డిసెంబర్ 31 : నూతన సంవత్సరంలో నియోజకవర్గంలో మరింత అభివృద్ధి పనులు చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రామాంజనేయులు (అంజిబాబు) పేర్కొన్నారు. నియోజకవర్గంలో రూ.300 కోట్ల విలువైన పనులు చేపట్టాన్నారు. రానున్న ఏడాదిన్నరలో వివిధ పథకాలను ప్రజలకు అందజేస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ నూతన సంవత్సరంలో సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

పార్టీని మరింత పటిష్టం చేయాలి


సీఎంకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షురాలు సీతారామలక్ష్మి

భీమవరం, డిసెంబర్ 31 : రాబోయే రోజుల్లో పార్టీ మరింత పటిష్టం కావాలని, ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించినట్టు టీడీపీ తోట సీతారామలక్ష్మి తెలిపారు. అమరావతిలో ముఖ్యమంత్రి నివాసానికి వెళ్ళి ఆదివారం సీఎంకు బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జనవరిలో జరిగే మాఊరు-జన్మభూమి కార్యక్రమానికి జిల్లాలో జరిగే సదస్సులకు హాజరు కావాలని సీఎంని కోరినట్టు తెలిపారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి తప్పక హాజరు అవుతానని చెప్పారన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఉన్న లోపాలను సరి చేయాలని కూడా ముఖ్యమంత్రి సూచించారన్నారు. ఇందుకు తాను వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పానన్నారు. జిల్లా ప్రజలందరికీ ముఖ్యమంత్రి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారని తోట సీతారామలక్ష్మి పేర్కొన్నారు.



ముఖ్యమంత్రి నివాసంలో చంద్రబాబుకి ఆదివారం శుభాకాంక్షలు తెలియజేస్తున్న సీతారామలక్ష్మి



పూలకే డిమాండ్

భీమవరం అర్బన్, డిసెంబర్ 31 : నూతన సంవత్సర సందర్భంగా బొకేలకు, పూలకు డిమాండ్ పెరిగింది. వివిధ రకాల పూలబొకేలు రూ.50 నుంచి రూ.5 వేల వరకు అమ్ముతున్నట్లు వ్యాపారస్తులు చెబుతున్నారు. వివిధ ప్రాంతాల్లో ఈ బొకేల దుకాణాలను ఏర్పాటు చేశారు.

గోపాలపురం

గోపాలపురం దేవరపల్లి
ద్వారకాతిరుమల నల్లజర్ల
నియోజకవర్గం



నూతన సంవత్సర శుభాకాంక్షలు

దేవరపల్లి, డిసెంబర్ 31 :నియోజకవర్గ ప్రజలంతా నూతన సంవత్సరంలో సుఖశాంతులతో సంతోషంగా గడపాలని ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలన్నారు. నియోజకవర్గ సమస్యలను తనకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తానన్నారు.



తొళక్కం వాహనంపై స్వామి వారి ఊరేగింపు

శ్రీవారికి ప్రత్యేక పూజలు

ద్వారకాతిరుమల, డిసెంబర్ 31 : వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం స్వామి, అమ్మవార్లను ప్రత్యేక ఆభరణాలతో అలంకరింపచేసి తొళక్కం వాహనంపై ఆసీనులు గావింప చేసి మేళ తాళాలు, మంగళ వాయిద్యాలతో పురవీధుల్లో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో అధ్యయనోత్సవాలు నిర్వహించి గ్రామోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

చిన వెంకన్న ట్రస్టుకు
రూ.1,00,116 విరాళం

ద్వారకాతిరుమల, డిసెంబర్ 31 : వెంకటేశ్వరస్వామి అన్నదాన ట్రస్టుకు దేవరపల్లి మండలం సంగాయిగూడెంకు చెందిన ఆచంట వెంకట సత్యకృష్ణ, ఆచంట పెద సత్యనారాయణ, సోమమ్మ పేరున లక్షా 116 రూపాయలను ఆదివారం అందజేశారని ఆలయ ఈవో వేండ్ర త్రినాధరావు తెలిపారు. దాతలకు స్వామి వారి అంతరాలయ దర్శనం, ఉచిత అన్నదాన ప్రసాదాలను అందచేశారు. అన్నదాన సూపరింటెండెంట్ కె.కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు

ఐదుగురు జూదరుల అరెస్టు

నల్లజర్ల : నల్లజర్ల మండలం పుంటావారిగూడెంలో పేకాట ఆడుతున్న బృందంపై నల్లజర్ల ఎస్‌ఐ తమ సిబ్బందితో దాడి చేసి ఐదుగురిని అరెస్ట్ చేశారు. ఆదివారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్టు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి పట్టుకున్నట్టు ఎస్‌ఐ సీహెచ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. వీరి వద్ద నుంచి రూ. 4800 స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	9.00	10.00
50 కేజీల బస్తా..		
	450	500

సినిమా గైడ్

దేవరపల్లి :	
త్రినాథ్	ఎంసీఏ
రామనాథ్	హలో
యర్నగూడెం :	
శ్రీరామ జేజేశ్వర	ఆక్సిజన్
నల్లజర్ల :	
శ్రీనివాస	ఒక్క క్షణం
అనంతపల్లి :	
అన్నపూర్ణ	ఎంసీఏ



అమ్మకానికి సిద్ధం చేసిన పండ్ల దుకాణం



కేక్, మాంసం దుకాణాల వద్ద ప్రత్యేక ధరల ఫ్లెక్సీలు

మార్కెట్‌లో ఆఫర్ల సందడి

» పూలు, పండ్ల ధరలకు రెక్కలు » డిస్కౌంట్ ఫ్లెక్సీలతో బిర్యాని షాపులు

నల్లజర్ల/దేవరపల్లి, డిసెంబర్ 31 : మార్కెట్‌లో న్యూఇయర్ ఆఫర్ల సందడి కనిపించింది. ఆదివారం సెలవు దినం కావడంతో మరింత రద్దీ పెరిగింది. పూలు, పండ్లు, బేకరీ దుకాణాల వద్ద హడావుడిగా కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా అధికారులు తమ ఉన్నతాధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు బొకేలు ఆర్డర్లు ఇస్తున్నారు. పూల షాపులకు మరింత డిమాండ్ ఏర్పడింది. దీంతో ధరలు చుక్కలనంటాయి. ఇక వీధికొక బిర్యాని షాపు వెలిశాయి. కేక్‌లపై డిస్కౌంట్, కోడి మాంసం కేజీ రూ. 140 వంటి ఆఫర్లతో ఫ్లెక్సీలు వెలిశాయి. విద్యుత్ కాంతులతో స్టాల్స్ ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఇక రంగు రంగుల ముగ్గు అమ్మకాలు కూడా జోరుగా సాగాయి. సాయంత్రం నుంచి ఏ ఇంటి ముందు చూసిన కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగు, రంగు ముగ్గులు వేసే సందడిలో మహిళలు కనిపించారు. దేవరపల్లి రోడ్డు పక్కన పలావు సెంటర్లు వెలిశాయి, పూలదండలు, బొకేల తయారీ షాపుల వద్ద రద్దీ కనిపించింది.



కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

'రైతులకు అండగా టీడీపీ'

గోపాలపురం , డిసెంబర్ 31 : రైతులకు అండగా టీడీపీ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం సాయంత్రం గుడ్డిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో చింతలపూడి కాలువలో భూములు కోల్పోయిన బాధిత రైతులతో ఆయన సమావేశమయ్యారు. కార్యక్రమంలో రైతులు 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యేను వేడుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల వద్ద ఉన్న పత్రాలను అందించాలని అవసరమైతే అధికారులను గుడ్డిగూడెం రప్పించి సమావేశం ఏర్పాటు చేసి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని కలెక్టర్ భాస్కర్, జంగారెడ్డిగూడెం ఆర్డీవో మోహన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మేణ్ణి సుధాకర్, కార్యదర్శి ముప్పిడి ఆశోక్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఈలి శరత్‌బాబు, టీడీపీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు జామి సూర్యచంద్రం, బాధిత రైతులు, సర్పంచ్ ఆకుల రాము, పాల్గొన్నారు.

'పేదల సంక్షేమమే ధ్యేయం'

దేవరపల్లి, డిసెంబర్ 31 : పేదల సంక్షేమమే ధ్యేయమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం దేవరపల్లిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గంలోని 16 మందికి వైద్యం కోసం సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



నల్లజర్ల రాస్తారోకో చేస్తున్న ముస్లిం నాయకులు

ముస్లింల నిరసన ర్యాలీ

» దోషులను శిక్షించాలంటూ ధర్నా, రాస్తారోకో

నల్లజర్ల : భారతీయ సంస్కృతిని తూట్లు పొడిచే విధంగా కొందరు ముష్కరులు కుట్ర చేస్తున్నారని నల్లజర్ల సర్పంచ్ యలమాటి శ్రీనివాసరావు అన్నారు. రాజమహేంద్రవరంలో ముస్లిం మత గురువును దారుణంగా హత్య చేసిన సంఘటనకు నిరసనగా ఆదివారం ముస్లిం సోదరులు శాంతియుత నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రైస్తవ సోదరులు ఐక్యతగా సమాజంలో జీవిస్తున్న తరుణంలో ఇటువంటి దురాగతాలకు పాల్పడడం సమంజసం కాదన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి పరిస్థితులు చోటుచేసుకోకుండా దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. ముందుగా నల్లజర్ల మీనార్ మసీదు వద్ద నిరసన తెలియజేసి ర్యాలీగా నల్లజర్ల సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. అనంతరం ధర్నా, రాస్తారోకో నిర్వహించి నల్లజర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ఎస్ఎం ఆలీ సాహెబ్, ఎండీ ఇలియాజ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ మీరా. మండల ముస్లిం వెల్ఫేర్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, దూబచర్ల ముస్లిం నాయకులు సయ్యద్ మునాఫ్, నల్లజర్ల మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బషీర్, అనంతపల్లి, దూబచర్ల, పోతవరం మసీద్ కమిటీ అధ్యక్షులు వలీ, ఖలీషా, సిరాజ్, షేక్ అల్లావుద్దీన్ పాల్గొన్నారు.



అగ్ని బాధితులకు ఆర్థిక సాయం

ద్వారకాతిరుమల, డిసెంబర్ 31 : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా మండలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తృత పర్చనున్నట్టు సంస్థ అధ్యక్షుడు పోనేపల్లి అప్పారావు అన్నారు. గుణ్ణంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మహదేవపురం గ్రామానికి చెందిన కంకిపాటి గంగరాజు తాటాకు ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. నిరాశ్రయులైన కుటుంబ సభ్యులకు మూడు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. సర్పంచ్ ఎం. ఝాన్సీరాణి బట్టలు, దుప్పట్లు, వైస్ ఎంపీపీ జంగా ప్రసాద్ రెడ్డి, టీడీపీ గ్రామ అధ్యక్షుడు సంక్రాంతి శ్రీనివాసరావు, చాట్రాయి శ్రీనివాసరావు, గంజి కాశీ విశ్వనాథం ఐదు వందల రూపాయల చొప్పున అందజేశారు. స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పావులూరి ప్రభాకరరావు, కార్యదర్శి అక్కిశెట్టి సుధాకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాస్టర్ జోజి

మంచి నిర్ణయాలు తీసుకోవాలి : పాస్టర్ జోజి

నల్లజర్ల : గత ఏడాది చేసిన తప్పిదాలను దేవుని ఎదుట ఒప్పుకుని నూతన సంవత్సరంలో మంచి నిర్ణయాలను తీసుకోవాలని యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ (యూపీకే) మండలాధ్యక్షుడు పాస్టర్ మరపట్ల జోజి అన్నారు. ఆదివారం రాత్రి చీపురుగూడెం విన్ ఆఫ్ ప్రేయర్ హౌస్ వద్ద ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైబిల్ ఆదేశాల ప్రకారం జీవించు వారికి మెండైన దీవెనలు కలుగుతాయన్నారు. అనంతరం చిన్నారుల నృత్యాలు, నాటికలు అలరించాయి.



ఎమ్మెల్యే శుభాకాంక్షలు



నూతన ఏడాదిలో నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకున్నానని ఎమ్మెల్యే పీతల సుజాత అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదేతన ధ్యేయమన్నారు.. 2018లో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

హ్యాపీ న్యూ ఇయర్..



» ఆహ్వానం పలికేందుకు యువత ఏర్పాట్లు » జోష్‌గా సాగుతున్న వ్యాపారాలు

జంగారెడ్డిగూడెం, డిసెంబర్ 31 : పాత సంవత్సరానికి గుడ్ బై చెబుతూ.. నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు చేస్తున్న ఏర్పాట్లు పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి.. చిన్న, పెద్ద అంతా నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. పాత జ్ఞాపకాలను తలుచుకుంటూ.. నూతన జీవితానికి ఆహ్వానం పలికేందుకు యువతరం సిద్ధమైంది.. ఇక మందుబాబుల సందడి ఇప్పటికే ప్రారంభమైంది. నూతన సంవత్సరాన్ని క్యాష్ చేసుకునేందుకు ఒక పక్క వ్యాపారులూ ఏర్పాట్లు చేసుకున్నారు. తమ షాపులను సుందరంగా అలంకరించుకుని కొత్త సరుకును నింపుకున్నారు. నూతన సంవత్సర వేడుకల్లో ఆదివారం కలిసిరావడంతో మాంసాహార వ్యాపారులు కొత్తరకాల వంటకాలతో సిద్ధమయ్యారు. ఇక కేక్‌లు, స్వీట్ దుకాణాలన్నీ కిటకిటలాడాయి..

బిజీబిజీగా బేకరీలు..

కేక్‌ల విక్రయించే బేకరీలు బిజీబిజీగా ఉన్నాయి. కేజీ నుంచి 10 కేజీలకు పైగా కేక్‌లను ప్రత్యేక ఆకర్షణగా ఉంచారు.. చాలావరకు ఇప్పటికే ఆర్డర్ ఇచ్చి తయారుచేయించుకుని పట్టుకెళ్లారు. అలాగే పూల బుకేలు.. స్వీట్స్ దుకాణాలు కూడా కిటకిటలాడాయి.

వంటకాలు అదుర్స్..

పాత ఏడాదికి వీడ్కోలు పలికే సమయంలో రుచికరమైన ఆహారాన్ని సిద్ధం చేసుకున్నారు. అన్ని రకాల మాంసాహార వంటకాలు మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. 31వ తేదీ అర్ధరాత్రి పట్టణంలో వందల సంఖ్యలో మాంసాహార దుకాణాలు వెలిశాయి. బిర్యాని, పలావ్‌ను పోటీపడి విక్రయిస్తున్నారు. హోటళ్లలో బిర్యానీ రూ.150కి విక్రయిస్తుంటే రోడ్ల వెంట పెట్టినవారు రూ.50కి ఇస్తామంటూ ఆహ్వానం పలుకుతున్నారు. ఇలా తక్కువ ధరకు విక్రయిస్తున్న ఆహార పదార్థాల్లో ఎంతవరకు నాణ్యత ఉంటుందంటూ ఆందోళన వ్యక్తమవుతోంది. సొమ్ము చేసుకునేందుకు ఇలా నాణ్యత లేని ఆహారాన్ని విక్రయించేవారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

యువత ఉత్సాహం..

నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికే సమయంలో యువత వాహనాలపై సందడి చేస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి మోటార్ సైకిళ్లపై ఇష్టానుసారం తిరిగితే చర్యలు తప్పవని మరోవైపు పోలీసులు హెచ్చరిస్తున్నా యువత వినేలా లేదు. పోలీసులు తల్లిదండ్రులకు కూడా సూచిస్తున్నారు. యువకులకు మోటార్ సైకిళ్లు ఇచ్చి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దంటున్నారు. అలాగే మద్యం మత్తులో ఎవరైనా వాహనాలు నడిపితే చర్యలు తప్పవంటూ హెచ్చరిస్తున్నారు.

మందుబాబుల్లో ఫుల్ జోష్..

డిసెంబర్ 31వ తేదీ అంటే మందుబాబులకు పెద్ద పండుగ.. మందు ముట్టుకోనివారు కూడా ఆ రోజు కిక్కుమీద ఉంటున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.. ఈ క్రమంలో ఆదివారం ఉదయం నుంచి మద్యం దుకాణాలు కిటకిటలాడుతున్నాయి.. పాత సంవత్సరాన్ని ఒక బాటిల్‌తో బైబై చెప్పి.. కొత్త సంవత్సరాన్ని మరో బాటిల్‌తో ఆహ్వానం పలికే పనిలో మందుబాబులు నిమగ్నమయ్యారు.

సంక్షిప్తం



ముగ్గుల పోటీలు

జంగారెడ్డిగూడెం టౌన్, డిసెంబర్ 31 : నూతన సంవత్సరం సందర్భంగా ముగ్గులు, డ్రాయింగ్ పోటీలను నిర్వహించినట్టు సాయి సత్యన్ మోటార్స్ హీరో షోరూం యాజమాన్యం ఆలపాటి నాని తెలిపారు.ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ బంగారు శివలక్ష్మి, సీఐ బాలరాజు హాజరయ్యారన్నారు. శివలక్ష్మి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ విష్ణువర్ధన్, ట్రాఫిక్ ఎస్ఐ ఆనందరెడ్డి, రాజానపండు, పసుమర్తి రమాదేవి, సాయి సత్యన్ మోటార్స్ హీరో షోరూం ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



డ్రెయిన్ల పరిశీలన..

జంగారెడ్డిగూడెం టౌన్, డిసెంబర్ 31 : హామీలను నెరవేరుస్తూ టీడీపీ ప్రభుత్వం రాకెట్‌లా దూసుకుపోతోందని నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు శివలక్ష్మి అన్నారు. ఆదివారం 18వ వార్డులో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్లు, డ్రైన్లను ఆమె పరిశీలించారు. నేతాజీ నగర్‌లో రూ.20 లక్షలతో 300 మీటర్ల సీసీ రోడ్డు, టెలీఫోన్ భాస్కర్ రోడ్డులో 100 మీటర్ల సీసీ డ్రెయిన్‌ను సుమారు రూ.5 లక్షలతో నిర్మిస్తున్నామన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎస్.కె.ముస్తఫా, అట్లూరి సురేష్, రాజాన పండు, చిట్రోజు తాతాజీ, పాకనాటి చంద్రరావు, మానికల నాగేశ్వరరావు, లోకవరపు అప్పలనాయుడు, ఫణి, చెరికూరి శ్రీధర్ పాల్గొన్నారు.

సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	హలో
సౌభాగ్య	ఆక్సిజన్
,, స్క్రీన్-2	కేరాఫ్ సూర్య
శ్రీ పద్మ	ఇఈ
శ్రీ రాజరాజేశ్వరి	ఎంసీఏ

రేపటి నుంచి జన్మభూమి - మా ఊరు గ్రామ సభలు

జంగారెడ్డిగూడెం, డిసెంబర్ 31 : జన్మభూమి - మా ఊరు 5వ విడత గ్రామ సభలు ఈ నెల 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో టి.శ్రీదేవి తెలిపారు. మండలంలోని ఆయా పంచాయతీ కార్యాలయాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామ సభలు నిర్వహించనున్నట్టు తెలిపారు. సమాజిక వికాసం విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, విద్యుత్, రోడ్లు, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి వంటి అంశాలపై సమీక్షలు జరుగుతాయన్నారు. అలాగే కుటుంబ వికాసం కింద సాంఘిక, ఆహారం, విద్యుత్, ఆరోగ్య, గ్యాస్, నీరు, పరిశుభ్రత, విద్య, ఆదాయం, ఫైర్‌గ్రిడ్ సదుపాయాలు, భద్రతపై సమీక్షలు జరుగుతాయన్నారు. గత జన్మభూమిలో వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత శాఖాధికారులు తీసుకున్న చర్యలు సమీక్షించడం జరుగుతుందన్నారు.

జన్మభూమి షెడ్యూల్..

ఈ నెల 2న ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు గుర్వాయిగూడెం, చక్రదేవరపల్లి, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5గంటల వరకు దేవులపల్లి, పుట్లగట్లగూడెం పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. 3వ తేదీ ఉదయం మైసన్నగూడెం, అక్కంపేట, మధ్యాహ్నం పట్టెన్నపాలెం, శ్రీనివాసపురం,4వ తేదీన ఉదయం పేరంపేట, పంగిడిగూడెం, మధ్యాహ్నం తిరుమలాపురం,కేతవరం, 5న ఉదయం వేగవరం, తాడువాయి, మధ్యాహ్నం నాగులగూడెం, ఎ.పోలవరం, 8న ఉదయం లక్కవరం, నిమ్మలగూడెం,మధ్యాహ్నం అమ్మపాలెం, టెక్కినవారిగూడెం గ్రామ పంచాయతీల వద్ద గ్రామసభలు నిర్వహిస్తారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

» సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్

జంగారెడ్డిగూడెం టౌన్, డిసెంబర్ 31 : జిల్లా వ్యాప్తంగా అర్హులైన నిరుపేదలందరికీ తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని నాగులగూడెం గ్రామ మహాసభకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహాసభకు మండల కమిటీ నాయకుడు కుంచె వసంతరావు, పార్టీ పట్టణ కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, జి.బాలేసు అధ్యక్షత వహించారు. వీరంతా మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని ఎలా బలోపేతం చేయాలనే అంశంపై చర్చించారు. పట్టణ కార్యదర్శి మన్నవకృష్ణ చైతన్య మాట్లాడుతూ నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేందుకు కార్యకర్తలు నిరంతం ప్రభుత్వంతో పోరాడాలన్నారు. కమ్యూనిస్టు పార్టీని ప్రజల్లో తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మండల కమిటీ నాయకులు కుంచె వసంతరావు కొత్త కమిటీ ప్రతిపాదనలు పెట్టగా సంఘ సభ్యులంతా కార్యదర్శిగా కొవ్వూరి రత్నాజీని, మరో 10 మందిని సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే తాడువాయి పంచాయతీ శివారు గొల్లగూడెంలో గ్రామసభను నిర్వహించారు. గ్రామంలోని ఇళ్ల స్థలాలను, శశ్మాన వాటిక, సిమెంట్ రోడ్ల సమస్యలను పరిష్కరించాలని సభలో తీర్మానం చేశారన్నారు. నూతన కార్యవర్గం ఎన్నికను కుంచే వసంతరావు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సోమయ్య, యు.ఏసుబాబు, రాంబాబు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ నాయకులు

బీసీ చైతన్య సంక్షేమ సంఘ

జిల్లా అధికార ప్రతినిధిగా పామర్తి నాగరాజు



జంగారెడ్డిగూడెం, డిసెంబర్ 31 : బీసీ చైతన్య సంక్షేమ సంఘ జిల్లా అధికార ప్రతినిధిగా జంగారెడ్డిగూడేనికి చెందిన పామర్తి నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు వెలగల దుర్గారావు నుంచి నాయామక ఉత్తర్వులు అందుకున్నారు. తనకు ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు వెలగల దుర్గారావు, రాష్ట్ర కార్యదర్శి కడలి గాంధీ, జిల్లా అధ్యక్షుడు పి.సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

హామీల అమలులో టీడీపీ ప్రభుత్వం విఫలం

జంగారెడ్డిగూడెం, డిసెంబర్ 31 : హామీలు నెరవేర్చడంలో టీడీపీ ప్రభుత్వం విఫలమైందని సీపీఐ(ఎంఎల్) బహుజన ప్రజా రాజ్యం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అనిశెట్టి రాము ఆరోపించారు. ఆదివారం డివిజన్ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రజా సమస్యలపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు మందలపల్లి రాజు, పెదమూర్తి తిరుపతిరావు, కామన సత్యనారాయణ, సుబ్బారావు, జాలపాటి సుజాత, కొర్స గంగాదేవి, కాకి రాముడు, కె.లక్ష్మి, ఎం.కుమార్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ

జంగారెడ్డిగూడెం టౌన్, డిసెంబర్ 31 : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా టీడీపీ ఉపాధ్యక్షుడు పెనుమర్తి రామ్‌కుమార్ దివ్యాంగుల సమక్షంలో కేక్ కట్‌చేశారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు, దుప్పట్లు పంచిపెట్టినట్టు దివ్యాంగుల ఆశ్రమ సెక్రటరీ ఎం.నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో డి.ఆంజనేయులు పాల్గొన్నారు.



కేక్ కట్‌చేస్తున్న టీడీపీ ఉపాధ్యక్షుడు రామ్‌కుమార్

కొవ్వూరు

గోదావరి మాతకు నేడు మహానీరాజనం

కొవ్వూరు, డిసెంబర్31: కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో ప్రధాన స్నానఘట్టంలో కొలువై ఉన్న గోదావరి మాతకు 140వ మహానీరాజనం అందజేస్తున్నట్లు గోదావరి నీరాజన సమితి అధ్య క్షుడు కలిగొట్ల కృష్ణారావు తెలిపారు. సోమవారం ప్రదోషకాలంలో పుష్యపౌర్ణమిని పురస్కరించుకుని గోదావరి మాతకు అష్టోత్తరం పూజా కార్యక్రమాలు నిర్వహించి మహానీరాజనం, దీపోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

వార్తలు



ఉపాధి హామీ జాబ్ కార్డులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ దుర్గ

జాబ్ కార్డులు పంపిణీ

చాగల్లు, డిసెంబర్ 31: జాతీయ ఉపాధి హామీ పథకంలో అర్హులందరికీ పని కల్పించడానికి కృషిచేస్తున్నట్లు సర్పంచ్ ఊబా దుర్గ అన్నారు. ఆదివారం నెలటూరు పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కొత్తగా జాబ్ కార్డులు మంజూరైన వారికి సర్పంచ్ చేతుల మీదిగా పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ యండపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు తాళ్ళూరి హరిశ్చంద్ర ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ టి సోని తదితరులు పాల్గొన్నారు.



పెద్దేవంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఓఎన్‌జీసీ మేనేజరు జీఎం రత్నం

ఓఎన్జీసీ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

పెద్దేవం(తాళ్ళపూడి) డిసెంబర్ 31: సేవాకార్యక్రమాలు చేయడంలో ఓఎన్‌జీసీ రాజమహేంద్రవరానికి చెందిన కేజీ బేసిన్ సంస్థ ముందంజలో ఉన్నదని జనరల్ మేనేజరు బీ రత్నం అన్నారు. గ్రూపు జీఎం వి. శ్యాంమోహన్, జీఎం టి. విజయకుమారన్ ఆదేశాలతో లక్షలాది వ్యయంతో పాఠశాలలకు ఫర్నీచరు, పేదలకు ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు. ఆదివారం రూ. 10 లక్షల విలువచేసే సామగ్రిని పంపిణీ చేసేందుకు ఆయన పెద్దేవం వచ్చారు. వృద్ధులకు దుప్పట్లు, పిల్లలకు శానిటరీ కిట్‌లు, హైజనిక్ కిట్‌లు వందలాది మందికి పంపిణీ చేశారు. అనంతరం జీఎం రత్నం మాట్లాడుతూ గాంధీజీ కన్నకలలు నెరవేర్చడానికి, గ్రామాలను స్వచ్ఛంగా మార్చడానికి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కవల నాగేశ్వరరావు, పాటూరి సూరయ్య తదితరులు పాల్గొన్నారు.







నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి సిద్ధం చేస్తున్న బొకేలు, తాళ్ళపూడిలో నూతన సంవత్సర వేడుకకు పూల దండలు, కేకులు కొనుగోలు చేస్తున్న వ్యక్తులు, మాంసాహార ప్రియులు కోసం సిద్ధం చేస్తున్న వంటకాలు

కొత్త ఏడాదికి ఘనస్వాగతం

తాళ్ళపూడి,డిసెంబర్ 31 : నూతన సంవత్సర, సంక్రాంతి వేడుకలకు కేక్‌లు, పూలదండలు, బొకేలు, పళ్ళు, పలావ్‌లు కొనుగోలు చేయడానికి వచ్చిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో ఆదివారం మార్కెట్‌లో సందడి నెకొంది. ఈసందర్భంగా మార్కెట్‌లో ప్రత్యేక దుకాణాలు వెలిశాయి. తెల్లారితే నూతన సంవత్సరం రానుండటంతో ప్రజలంతా మార్కెట్‌కు చేరుకున్నారు. ఖరీదును సైతం లెక్కచేయకుండా కేక్‌లను, పూలదండలను, బొకేలను, వివిధ రకాల పళ్ళు, స్వీట్లను కొనుగోలు చేశారు. స్నేహితులకు, అధికారులకు, పెద్దలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం ఆనవాయితీగా వస్తుండటంతో ఆయా సామాగ్రిలను కొనడానికి పలువురు ఎగబడ్డారు. మరోపక్క పలావ్ సెంటర్లవారు ఆఫర్‌లను గుప్పించడంతో ఆ దుకాణాలు సైతం జనంతో కళకళలాడాయి. మరొక వైపు బ్రాందీషాపులలో అమ్మకాలు జోరుగా సాగాయి.

కొవ్వూరు, డిసెంబర్ 31: గతించిన ఏడాదికి ఘనంగా వీడ్కోలు చెబుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలకడానికి ప్రజలు ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నారు. వినోదభరిత కార్యక్రమాల్లో మునిగితేలే ఘట్టం ఆదివారం రాత్రి ప్రారంభమైంది. 2017 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2018కి స్వాగతం పలుకుతూ సందడి మొదలైంది. అధికారులు, ప్రజాప్రతినిధులను సత్కరించేందుకు పూల బొకేలు కొనుగోలు చేసేందుకు బేకరీలు, స్వీట్లు షాపులు వద్ద ప్రజలు బారులు తీరారు. ఆదివారం కావడంతో మాంస ప్రియుల ఆనందానికి హద్దూఅదుపు లేకుండాపోయింది. దీంతో ఫుట్‌పాత్‌లపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ వద్ద నాన్‌వెజిటేరియన్ వంటకాలకు డిమాండ్ పెరిగింది. ప్రతీ ఇంటి వద్ద గతించిన ఏడాదికి వీడ్కోలు చెబుతూ నూతన సంవత్సరానికి స్వాగతం చెబుతూ రంగవల్లులను ఇళ్లముంగిట మహిళలు తీర్చిదిద్దారు.

పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం

తాళ్ళపూడి, డిసెంబర్ 31 : ఏరా అప్పిగా, అరేయ్ సాయిగా ఒరేయే రామూ ఎలా ఉన్నార్రా అప్పుడే బట్టబుర్ర బయపడిందేంట్రా అంటూ పూర్వవిద్యార్థులంతా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ తమ వయసును మరచిపోయి బాల్యంలోకి వెళ్లిపోయారు. పరస్పరం ఆలింగనం చేసుకుని పాత జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. తాళ్ళపూడి పరస పద్మరాజారావు ఉన్నత పాఠశాలలో 87 నుంచి 90 వరకు పదవతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వసమ్మేళనం ఆదివారం సందడిగా జరిగింది. ఇక్కడ చదువుకుని సుదూర ప్రాంతాలలో ఉన్నత స్థాయిలో స్థిరపడినవారు, గ్రామంలోనే ఉండిపోయిన పూర్వ విద్యార్థులను సైతం కలిసి వారి వారి మంచి చెడులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు శుద్ధిచేసిన తాగునీటిని అందించాలనే సంకల్పంతో పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో రూ2.50 లక్షలతో బోరువేయించి తాగునీటి ప్లాంట్‌ను సిద్ధం చేశారు. స్థానిక మాజీ సర్పంచ్ నామన పరమేశ్వరరావు వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. పూర్వవిద్యార్థులు కుటుంబసభ్యులతో సహా పిల్లలు, డ్యాన్సులు, పలురకాల ఆటల పోటీలు నిర్వహించి సరదాగా గడిపారు. అనంతరం అప్పటి గురువులను ఘనంగా సత్కరించారు. పేద విద్యార్థులకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో అప్పన చంద్రగుప్త, సుంకర గంగరాజు, కంకిపాటి సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.



తాళ్ళపూడి పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్

2 నుంచి 9వ తేదీ దాకా గ్రామ సభలు

కొవ్వూరు, డిసెంబర్ 31: జనవరి 2 నుంచి 9వ తేదీ వరకు మండలంలో జన్మభూమి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎ. రాము తెలిపారు. కుటుంబ వికాసమే సమాజ వికాసం అనే నినాదంతో జనవరి 2 నుంచి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 2న ఆరికరేవుల, కుమారదేవం, 3న ధర్మవరం, పెనకనమెట్ట, 4న దొమ్మేరు, చిడిపి, 5న కాపవరం, ఐ పంగిడి, 6న వేములూరు, తోగుమ్మి, 7న సీతంపేట, నందమూరు, 8న పశివేదల, మద్దూరు లంక, 9న వాడపల్లి, మద్దూరు గ్రామ పంచాయతీల్లో మండల స్థాయి ప్రత్యేకాధికారులు పర్యవేక్షణలో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో మాదిరిగా కాకుండా 2వ తేదీ నుంచి 11 వరకు ప్రభుత్వం అందించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ స్థాయి బృందం సహకారంతో మండల స్థాయి అధికారుల బృందం జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి



మొక్కలు పంపిణీ చేస్తున్న పిక్కా నాగేంద్ర

కొవ్వూరు, డిశంబర్31: పర్యావరణాన్ని కాపాడుతూ స్వచ్ఛతను కొనసాగిస్తూ ప్రతీ ఒక్కరూ మొక్కలను పెంచాలని భారతీయ జనతాపార్టీ ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అన్నారు. ఆదివారం స్థానిక బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో నరేంద్రమోడి మన్‌కీబాత్ కార్యక్రమాన్ని రేడియోద్వారా కార్యకర్తలకు వినిపించారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ జనవరి 4 నుంచి మార్చి 18 వరకు దేశ వ్యాప్తంగా స్వచ్ఛతా సేవ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. శబరిమలై లో జరిగే పుణ్యం పుంగవ స్వచ్ఛత కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.18 నుంచి 21 సంవత్సరాలు గల యువతీ యువకులను ప్రజాస్వామ్యం, పరిశుభ్రతకోసం ఉద్యమించాలన్నారు. ముస్లిం సోదరీ సోదరీమణులకు త్రిబుల్ తలాక్‌నుంచి ఉపశమనం కలిగించడం ఆనందదాయకమన్నారు. వచ్చే ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున దేశంలో ఉన్న యువతను ఎంపిక చేసి మాక్స్ పార్లమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు పిక్కి నాగేంద్ర జన్మదినోత్సవం నిర్వహించారు. ప్రజలకు పర్యావరణం కాపాడాలని కోరుతూ మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ విస్తారక్ చైతన్య, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కొండపల్లి రత్నసాయి, చౌటుపల్లి బాబ్జి, కె. దుర్గారావు, టి. సత్యనారాయణ, పెరుగు పోతురాజు, కొమ్ము సుబ్బారావు, కోడూరి సతీష్, సాయిరాజు , రవితేజ, సాయి పాల్గొన్నారు.

దుల్హాన్ పథకంలో 10 మందికి నిధులు మంజూరు

రేపు చాగల్లులో జన్మభూమి మా ఊరు

చాగల్లు, డిసెంబర్ 31: మండల కేంద్రమైన చాగల్లులో మంగళవారం జన్మభూమి మాఊరు కార్యక్రమం జరుగుతుందని మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఆళ్ళ హరిబాబు తెలిపారు. ఉదయం 10 గంటలకు పంచాయతి కార్యలయం వద్ద జరిగే కార్యక్రమంకి గ్రామంలోని ప్రజలందరి పాల్గొనాలని అన్నారు. రాష్ట్రమంత్రి కేఎస్ జవహర్ ముఖ్య అతిధిగా పాల్గొని నూతనంగా మంజూరైన పించన్లు, రేషన్ కార్డులు, సహా ఇతర పథకాలు మంజూరైన వారికి అందజేయడం జరుగుదుందని అన్నారు.

దుల్హాన్ పథకంలో 10 మందికి నిధులు మంజూరు

పేద ముస్లిం మైనార్టీలకు పెళ్లి కానుకగా అందజేసే దుల్హాన్ పథకంలో మండలంలోని 10 మందికి నిధులు మంజూరైనట్టు జిల్లా మైనార్టీసెల్ కార్యదర్శి అల్తాఫ్ అహ్మద్ తెలిపారు. చాగల్లులో 8 మందికి, కలవలపల్లి 1, దారవరం ఒకరికి రూ. 50 వేలు వంతున నిధులు వారి ఎకౌంట్‌లకు జమ అయినట్లు వెల్లడించారు. నిధులు మంజూరుకు సహకరించిన మంత్రి జవహర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కరుటూరి సతీష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ముళ్ళపూడి ఉదయభాస్కర్ పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పన్నుల వసూళ్లలో పట్టణం టాప్

కొవ్వూరు, డిసెంబర్ 31: పన్నుల వసూళ్లలో కొవ్వూరు పు రపాలక సంఘం రీజియన్ స్థాయిలో ప్రథమ స్థానం, రాష్ట్రస్థా యిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకుందని కమిషనర్ పి.నాగేంద్రకుమార్ తెలిపారు. మొత్తం రూ.1.37 కోట్ల పన్నులు వసూలు చేయాల్సి ఉంది. అయితే 2017 డిసెంబర్ 31 లోపుగా రూ. 1.04 కోట్ల పన్నులు వసూలు చేయాలని మునిసిపల్ శాఖ ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 31 సాయంత్రం 5గంటలదాకా 1.07 లక్షల రూపాయలు వసూలు చేసి లక్ష్యాన్ని అధిగమించడంతోపాటు రీజియన్ స్థాయిలో ప్రథ మం, రాష్ట్రస్థాయిలో రెండో స్థానం దక్కించుకుందని కమిషనర్ తెలిపారు.



కొవ్వూరు ఆర్టీసీ సమాచారం

❖ హైదరాబాద్ (బిహెచ్ఈఎల్) (సూపర్ లగ్జరీ) రాత్రి 9.50

❖ ఇచ్ఛాపురం (ఆల్ట్రా డీలక్స్) ఉదయం 8.00

❖ విజయవాడ (ఎక్స్‌ప్రెస్) (వయా పోలవరం, జంగారెడ్డిగూడెం) మధ్యాహ్నం 2.30

❖ భద్రాచలం (ఎక్స్‌ప్రెస్) ఉ.6.20

ఆర్టీసీ ఎంక్వయిరీ :
08813-231514

ఉచిత వైద్య సేవ

కొవ్వూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించడానికి ప్రతీ రోజూ వైద్యులు అందుబాటులో ఉంటారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అన్ని విభాగాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. అనంతరం 4గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 9గంటల వరకు డ్యూటీ డాక్టర్ వైద్య సేవలందిస్తారు. ప్రతీ రోజూ కనీసం 250 మంది రోగులు వైద్య సేవలు పొందుతారు. ఆసుపత్రిలో సేవల సమాచారం కోసం 08813-231450 నెంబర్‌లో సంప్రదించాలి.

డాక్టర్	ప్రత్యేకత
1. కె.ఆశీర్వాదం	పిల్లల వైద్య నిపుణుడు
2. కె.శారద ప్రసూన	ఎండీ, జనరల్
3. పి.సుధీర్	మత్తు వైద్యుడు
4. ఎం.రాజేష్	జనరల్ సర్జన్
5. ఎన్.శృతి కావ్య	ఎంబీబీఎస్ జనరల్
6. ఎం.విరిత	దంత వైద్యురాలు

సమాచారం

తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్	102
మొబైల్ వైద్య సేవ	104
అంబులెన్స్	108
పోలీస్ స్టేషన్	100
ఫైర్ స్టేషన్	101
చైల్డ్ లైన్	1098
హైవే అంబులెన్స్	------

ప్రమాదకర జంక్షన్


ప్రమాదకరంగా మారిన కొవ్వూరు గామన్ జంక్షన్

కొవ్వూరు, డిసెంబర్ 31: కొవ్వూరు - రాజమండ్రిల మధ్య గోదావరిపై పెరుగుతున్న రవాణా వ్యవస్థకు అనుగుణంగా నిర్మించిన నాలుగు లైన్‌ల వంతెన జంక్షన్ ప్రమాదకరంగా మారింది. గామన్ వంతెన ఏలూరు-గుండుగొలను - కొవ్వూరు రహదారులను కలిపే కృష్ణారావు చెరువు వద్ద కూడలి మృత్యుకుహరాన్ని తలపిస్తోంది. వంతెన పై నుంచి భారీ నుంచి అతి భారీ వాహనాలు , క్వారీ లారీలు హద్దూ అదుపులేని వేగం, అధికారులు పర్యవేక్షకుల లేమితో ద్విచక్ర వాహనదారులు మృత్యువాతపడుతున్నారు. గణనీయంగా పెరిగిన వాహనాల రద్దీ రోడ్డుభద్రతపై అవగాహన రాహిత్యం, అధికారుల మధ్య సమన్వయ లోపంతో తరచూ ఈరోడ్డుపై ప్రమాదాలు జరుగుతూ నిండుప్రాణాలు గాలిలో కలిసి ఎన్నో కుటుంబాలను అనాథలను చేస్తున్నాయి. ప్రధానంగా ప్రజలతోపాటు వాహనచోదకులు, రహదారి నిబంధనలు పాటించినట్లైతే తమతోపాటు తమ వాహనాల్లో ప్రయాణం చేసే ఇతరుల ప్రాణాలను కాపాడే వీలుంటుంది.

కొవ్వూరు రాజమండ్రి మధ్య నిర్మించిన నాలుగు లైన్‌ల వంతెనపై ప్రతీ రోజూ సుమారు 70 నుంచి 80 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వీటిలో పది నుంచి 15 వేలకు పైగా భారీ వాహనాలే ఉంటాయి. విశాఖ నుంచి ఏలూరు వైపు వెళ్లే వాహనాలు అటు నుంచి ఇటువచ్చే వాహనాలు వంతెన పై నుంచి కొవ్వూరు పట్టణంలోకి వచ్చే వాహనాలు మండలంలోని వివిధ గ్రామాల నుంచి పట్టణంలోకి వచ్చే వాహనాలు ఈజీకే రోడ్డుపై వేలసంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రధానంగా విజయవాడ, విశాఖపట్టణాలు మధ్య ఈ వంతెన నిర్మించడం ద్వారా సుమారు 40 నుంచి 50 కిలోమీటర్లు మేర దూరం తగ్గుతుందన్న కారణంగా భారీ వాహనాలు సైతం ఈ రహదారిలోనే ప్రయాణిస్తున్నాయి. అయితే వాహన రాకపోకలకు అనుగుణంగా రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇందులో వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపం ప్రత్యక్షంగా కనపడుతుంది. రహదారిలో సూచికబోర్డులు గాని, వేగ నిరోధం తెలిపే బోర్డులు గాని నిఘా వ్యవస్థను గాని ఏర్పాటు చేయలేదు. ఈ రోడ్డుపై ద్విచక్ర వాహనదారులు ప్రయాణించాలంటే బెంబేలెత్తిపోతున్నారు. ఇటీవల గామన్ జంక్షన్, దొమ్మేరు, కాపవరం, ఐ పంగిడి, దేచర్ల గ్రామాల్లో భారీ వాహనాలు, క్వారీ వాహనాలు ఢీ కొని ద్విచక్రవాహనదారులు మృత్యువాతపడ్డ సంఘటనలు ఉన్నాయి. ఈ సందర్భంలో గ్రామస్థులు రోడ్లపైకెక్కి గంటలుతరబడి ఆందోళన చేపట్టారు. అయినా భారీ వాహనాలు నిలుపుదల చేయడంలో అధికారులు విఫలమయ్యారు. సాక్ష్యాత్తు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖా మంత్రి కేఎస్ జవహర్, పోలీసు, ఆర్అండ్‌బీ, రోడ్డు రవాణా సంస్థల అధికారులతో గామన్ జంక్షన్‌ను పర్యవేక్షించి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయినా ఇంత వరకు ఎటువంటి ప్రయోజనం లేదు. సుమారు 800 కోట్లతో నిర్మించిన ఈ వంతెనకు అనుసంధాన రహదారి నిర్మాణం పక్రియ పూర్తికాకుండా రాకపోకలను అనుమతించడం పై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డుపై ప్రయాణం భయం భయం



ఏలూరు నుంచి కొవ్వూరు ఈజీకే రోడ్డుపై ప్రయాణించాలంటే భయాందోళన కలిగిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా భారీ వాహనాలు ఎదురెదురుగా తిరగడంతో ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయి. ప్రయాణికుల భద్రతకు సంబంధించి రహదారి పొడవునా ఏవిధమైన చర్యలు తీసుకోకపోవడం బాధాకరం...

- నందిగం వెంకట సుబ్బారావు, ప్రిన్సిపాల్, ఏబీఎన్‌పీఆర్ఆర్ కళాశాల, కొవ్వూరు

అధికారులు నిర్లక్ష్య దోరణి విడనాడాలి.....



ఎంత జాగ్రత్తగా వాహనం నడిపినా గామన్ కూడలిలో ఎటువైపు నుంచి ఏ వాహనం దూసుకువస్తుందోనని భయాందోళన కలుగుతుంది. ప్రధానంగా ఈజీకే రోడ్డుపై గ్రామాల్లో ప్రమాద సూచికలు, వేగ నియంత్రణ, ట్రాఫిక్ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు రహదారి విస్తరణ పూర్తయ్యే వరకు భారీ వాహనాలు రాకపోకలు నిలుపుదల చేయాలి...

- అమర్‌జహాబేగ్ మహ్మద్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, కాపవరం

గామన్ జంక్షన్ దాటాలంటే గండమే



ఈజీకే రోడ్డు నుంచి గామన్ వంతెన మీదుగా కొవ్వూరు పట్టణంలోకి ప్రయాణించాలంటే భయమేస్తుంది. ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ ఐలాండ్ నిర్మాణ పనులు కాలయాపన చేస్తున్నారు. ఇకనైనా అధికారులు వాహనదారుల భద్రతను దృష్టిలో పెట్టుకుని రక్షణ చర్యలు చేపట్టాలి.

- పెరుమాళ్ల ఉమా మహేశ్వరరావు, కొవ్వూరు





గోష్పాదేశ్వరస్వామికి అభిషేకాలు నిర్వహిస్తున్న పండితులు, అమ్మవారికి కుంకుమ పూజలు

గోష్పాదేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

కొవ్వూరు, డిసెంబర్ 31: కొవ్వూరు పట్టణంలోని సంస్కృత పాఠశాల ప్రాంగణంలో కొలువై ఉన్న లలితా పార్వతీ సమేత గోష్పాదేశ్వరస్వామి ఆలయంలో లక్షబిల్వార్చన నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మానేపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రి పర్యవేక్షణలో పట్టణానికి చెందిన బుర్రా వెంకట రమణ దంపతులు , భక్తుల సహాయంతో ఆదివారం గోష్పాదేశ్వరస్వామికి విశేష పూజలు నిర్వహించారు. గణపతిపూజ, మహాన్యాపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, స్వామి వారికి లక్షబిల్వార్చన, రుద్రహోమం, సీతారాములకు తులసీ దళార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పమ్మి రవిబాబు, లింగాల రామతీర్థ, చిట్టా భాస్కరం, రామరాజు సచ్చిదానందం, వైవీఎస్ కామేశ్వరరావు, కలిగొట్ల కృష్ణారావు, కె. అయ్యపరాజు తదితరులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవతామూర్తులను విశేష అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు అందించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

కొవ్వూరు, డిసెంబర్ 31: తొమ్మిది మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు రూరల్ ఎస్ఐ సతీష్‌జానా తెలిపారు. మద్దూరు గ్రామంలో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో ఆదివారం ఎస్ఐ సతీష్ సిబ్బందితో దాడి చేసి 9 మందిని అరెస్టు చేసి 23 వేల 540 రూపాయల నగదు స్వాదీనం చేసుకున్నామన్నారు. వీరందరిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కుతరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సామ్రాజ్యవాద విష సంస్కృతిని వ్యతిరేకించండి

బుట్టాయగూడెం, డిసెంబర్ 31 : దేశంలో పాశ్చాత్య విష సంస్కృతిని వ్యతిరేకించాలని పలు సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రజ లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో గిరిజనులు, ప్రజలతో కలిసి భారీ ప్రదర్శన, సభలను నిర్వహించారు. నాయకులు టి.బాబూరావు, వెట్టి భారతి, ఎస్.రామ్మోహన్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల పేరుతో యువత చేడు మా ర్గం వైపు మళ్లడం బాధకరమన్నారు. డిసెంబరు 31 రాత్రి విద్యార్థులు, యువత మందు పార్టీలు, చిందులు వేస్తూ ప్రమాదాలకు గురవుతు న్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దఎత్తున పార్టీలకు తెరతీ స్తున్నారని ఆరోపించారు. ఇటువంటి విష సంస్కృతికి వ్యతిరేకంగా యువ త పోరాడాలని సూచించారు. మనుషుల మధ్య మానవీయ విలువలను పెంపొందించాలని తెలిపారు.

నిడదవోలు

నిడదవోలు టౌన్ - నిడదవోలు రూరల్ - పెరవలి - ఉండ్రాజవరం

నియోజకవర్గం



ఘనంగా క్రిస్మస్

నిడదవోలు, డిసెంబరు 31 : పట్టణంలోని సుబ్బరాజుపేటలో ఆదివారం సాయంత్రం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెవరెండ్ డాక్టర్ డి.చంద్రరావు ఆధ్వర్యంలో క్రీస్తు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

వార్తలు



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

విగ్రహావిష్కరణ

పెరవలి, డిసెంబర్31: పులపర్తి సుబ్బన్న సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు. ఆదివారం అన్నవరప్పాడు గ్రామంలో పులపర్తి సుబ్బన్న విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సుబ్బన్న 24 సంవత్సరాలు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా, 18 సంవత్సరాలు సొసైటీ అధ్యక్షుడిగా, వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్‌గా, సమితి ఉపాధ్యక్షుడిగా పని చేసి ప్రజలకు సేవలందించార న్నారు. కార్యక్రమంలో యర్రా నవీన్ తదితరులు పాల్గొన్నారు.



దగ్ధమవుతున్న తాటాకిల్లు

తాటాకిల్లు దగ్ధం

ఉండ్రాజవరం, డిసెంబర్31: పాలంగి గ్రామంలో ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెండుపోర్షన్‌గల తాటాకిల్లు కాలిపోయింది. వండాని శ్రీనివాస్, వండాని మహేష్ కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ప్రమాదంలో సుమారు 50వేలకు పైగా ఆస్తి నష్టం జరిగిందని అంచనా వేస్తున్నారు. ప్రమాదంలో బట్టలు, టీవీ, మంచాలు కాలిపోయాయి.



సమావేశంలో మాట్లాడుతున్న వర్మ

బీజేపీ డివిజన్ సమావేశం

పెరవలి, డిసెంబర్31: బూత్ కమిటీలు బలంగా ఉంటే బీజేపీ బలపడడం సాధ్యమని క్వాయిర్ బోర్డర్ జాతీయ డైరెక్టర్ పీవీఎస్ వర్మ అన్నారు. ఆదివారం కాకరపర్రులో నిడదవోలు నియోజకవర్గం డివిజన్‌స్థాయి బీజేపీ నాయకుల సమావేశం నిర్వహించారు.

పూర్తిస్థాయిలో కమిషన్‌ను నియమించాలి

ఆర్టీఐ చైతన్య వేదిక అధ్యక్షుడు ఎన్.వెంకటరమణ

నిడదవోలు, డిసెంబరు 31 : సమాచారహక్కుచట్టం అమలు కావాలంటే పూర్తిస్థాయిలో కమిషన్‌ను నియమించాలని సమాచారహక్కు చైతన్య వేదిక అధ్యక్షుడు ఎన్.వెంకటరమణ అన్నారు. ఆదివారం పట్టణంలో సమాచారహక్కు చైతన్యవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.వెంకటరమణ మాట్లాడుతూ కమిషనర్లుగా సమాజం నుంచి మేధావులను, నిజాయితీపరులను నియమించాలన్నారు. గాలి రాఘవయ్య మాటాడుతూ న్యాయవ్యవస్థ నుంచి కమిషనర్లను నియమించడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కుందుల ప్రభాకరం, కోశాధికారి పొడుగు నరేష్, శింగంశెట్టి సత్య సాయిరామ్, నీలం రామారావు, తోట లక్ష్మి నారాయణ, బర్రింకల రాజు, తదితరులు పాల్గొన్నారు.



సమాచార హక్కుచైతన్య వేదికలో పాల్గొన్న ప్రతినిధులు



అన్నసమారాధనలో పాల్గొన్న వాసవీ డిప్యూటీ గవర్నర్ వి.వి.వి.సత్యనారాయణ

ఆసుపత్రిలో అన్నసమారాధన

నిడదవోలు, డిసెంబరు 31 : మానవసేవే మాధవసేవ అని దీనజనులకు సేవలు అందిస్తే అది దైవ సేవే అని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కొమ్మిన వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సత్యసాయి నిత్యాన్న సేవా పథకంలో భాగంగా వాసవీక్లబ్ డిప్యూటీ గవర్నర్ వి.వి.వి.సత్యనారాయణ పుట్టినరోజును పురస్కరించుకుని రోగులకు వారి సహాయకులకు అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కొమ్మిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పుట్టిన రోజుని పురస్కరించుకుని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు వారి సహాయకులకు అన్నప్రసాదం అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రతీ ఒక్కరూ తమ పుట్టిన రోజు, పెళ్ళి వేడుకల సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో స్వర్ణకుమారి, వాసవీక్లబ్ అధ్యక్షులు కందకట్ల అయ్యప్పగుప్త, తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు దుస్తులు పంపిణీ

తాడిమళ్ళ (నిడదవోలు రూరల్) డిసెంబరు31 : గ్రామాల్లో ఆశాకార్యకర్తలు చేస్తున్న సేవలతో తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. తాడిమళ్ళ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని ఆశా కార్యకర్తలకు ఏకరూపు దుస్తులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తల సేవలు వైద్యాభివృద్ధికి పునాదివంటివన్నారు. గర్భం దాల్చినది మొదలు ప్రసవమై తల్లీ బిడ్డలు ఇంటికి చేరే వరకు ఆశాకార్యకర్తలు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రతీ కార్యకర్త గ్రామాల్లో ఉత్తమ సేవలు అందించి మాత,శిశు మరణాలు తగ్గించాలన్నారు. క్షయవ్యాధి నివారణలోనూ రోగులను గుర్తించి మందులు పంపిణీ చేయడంలో ఆశాలు మెరుగైన సేవలు అందిస్తున్నారన్నారు. అనంతరం 45 మంది ఆశా కార్యకర్తలకు ఒక్కొక్కరికి రెండు జతల యూనీఫాం అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ శేషమణి, ఎంపీహెచ్‌ఈవో వెంకటేశ్వరరావు, హెచ్‌ఎస్ కనకరత్నం, బంగారం, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



ఆశా కార్యకర్తలకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం



గోవిందరాజును సన్మానిస్తున్న యూనిట్ సభ్యులు

గోవిందరాజు సేవలు అభినందనీయం

సమిశ్రగూడెం(నిడదవోలు రూరల్) డిసెంబరు31 : సంఘాభివృద్ధికి గోవిందరాజు సేవలు అభినందనీయమని నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.ములగయ్య అన్నారు. నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.గోవిందరాజు పదవీ విరమణ సందర్భంగా సంఘం సమిశ్రగూడెం యూనిట్ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. సమిశ్రగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సన్మాన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ములగయ్య మాట్లాడుతూ నాల్గో తరగతి ఉద్యోగుల అభివృద్ధికి గోవిందరాజు చేసిన సేవలు అభినందనీయమన్నారు. ప్రభుత్వానికి, ఉద్యోగుల మధ్య వారధిగా ఉద్యోగుల హక్కులను కాపాడుతూ ప్రజలకు సేవ చేయడంలో గోవిందరాజు ఆదర్శనీయుడన్నారు. ప్రతీ ఉద్యోగి గోవిందరాజును ఆదర్శంగా తీసుకుని సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా గోవిందరాజుకు పూలమాలలువేసి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాల్గో తరగతి ఉద్యోగుల సమిశ్రగూడెం యూనిట్ అధ్యక్షుడు ఎ.రామకృష్ణ, కార్యదర్శి సీహెచ్ రామకృష్ణ, శ్రీనివాస్ , వెంకటేశ్వరరావు, విజయ్‌కుమార్, వీరేంద్రకుమార్, సర్వేశ్వరరావు, జీవీఎస్ కుమార్, వినయ్‌కుమార్, శ్రీనివాస్, సురేశ్, ఈశ్వర్, ఉద్యోగులు జగదీశ్వరరావు, దుర్గాప్రసాద్, శంకర్, మోహన్‌కుమార్, దానియేలు పాల్గొన్నారు.

ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి



నిడదవోలు, డిసెంబర్ 31 : నిడదవోలు నియోజకవర్గ ప్రజలు నూతన సంవత్సరంలో సకల శుభాలతో అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు. నియోజకవర్గ ప్రజానీకానికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు హృదయ పూర్వకంగా అందిస్తున్నట్టు తెలిపారు.

రేపటి నుంచి జన్మభూమి

నిడదవోలు, డిసెంబరు 31 : నిడదవోలు పురపాలక సంఘ పరిధిలోని 28 వార్డులలోను 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు 5వ విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ తెలిపారు. 2వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుంచి లింగంపల్లి 1వ వార్డు ఎలిమెంటరీ పాఠశాల వద్ద, 2వ వార్డు ఎస్టీ కాలనీ ఎలిమెంటరీ పాఠశాల వద్ద, 4వ వార్డు బాపూజీనగర్ సిద్దార్థ హస్పటల్ వద్ద, 3వ తేదీ బుధవారం ఉదయం 10 గంటల నుంచి 3వ వార్డు శాంతినగర్ కిరాణా మర్చంట్స్ వద్ద, 7వ వార్డు విద్యానగర్ పార్కు వద్ద, 17వ వార్డు మున్సిపల్ కార్యాలయం వద్ద, 4వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుంచి 5,6 వార్డులకు టక్కరిబాబాపేట ఎలిమెంటరీ పాఠశాల వద్ద, 8వ వార్డు రొంగల అమ్మిరాజు మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల వద్ద, 9వ వార్డు అమ్మ హస్పటల్ వీధిలో, 5వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 12వ వార్డు పెద్దమసీదు వద్ద, 14వ వార్డు లూథరన్ చర్చి మున్సిపల్ పాఠశాల వద్ద, 24వ వార్డు సుబ్బరాజుపేట మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల వద్ద, 6వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుంచి 13వ వార్డు వడ్డీల వీధి రామాలయం వద్ద, 15వ వార్డు పాత జనతా సుపర్ బజారు వద్ద, 21వ వార్డు ఇందిరానగర్ ఎల్.ఎల్‌ఆర్ మున్సిపల్ హైస్కూల్ వద్ద, 7వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 10వ వార్డు మదనగోపాలస్వామి గుడి వద్ద, 28వ వార్డు నెహ్రూనగర్ వాటర్ ట్యాంక్ వద్ద, 8వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి 11వ వార్డు లాల్‌బహదూర్ మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల వద్ద, 16వ వార్డు జెండాల వీధి అంబేద్కర్ బొమ్మ వద్ద, 22వ వార్డు రాయిపేట రామాలయం వద్ద, 9వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 18వ వార్డు రాయిపేట వినాయకుని గుడి వద్ద 19, 20వ వార్డులు బసివిరెడ్డిపేట రామాలయం వద్ద, 10వ తేదీ బుధవారం ఉదయం 10 గంటల నుంచి 23వ వార్డు గాంధీనగర్ మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల వద్ద, 27వ వార్డు జ్యోతికాలనీ మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల వద్ద, 11వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుంచి 25వ వార్డు తీరుగూడెం రామాలయం వద్ద, 26వ వార్డు ఎన్టీఆర్ కాలనీ మెప్మా కమ్యూనిటీ హాలు వద్ద నిర్వహిస్తారు. ప్రజలంతా జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొనాలని మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ కోరారు.

కోటసత్తెమ్మకు ప్రత్యేక పూజలు

నిడదవోలు, డిసెంబరు 31 : నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసియున్న కోట సత్తెమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై, ధూపహారతి, నిత్యార్చన, లలితాపారాయణం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక దర్శనం, ఉచిత దర్శనం, క్షీర నివేదన, మహా నివేదన చేశారు. పలు జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారికి ప్రత్యేక దర్శనం ద్వారా రూ.4500, టిక్కెట్లు, ఫొటోలు ద్వారా రూ.10,500, ప్రసాదాల ద్వారా రూ.11,000, నిత్య అన్నదాన ట్రస్ట్‌కు రూ.1000, మొత్తం రూ.27,0000 ఆదాయం లభించిందని పాతూరి లోకేశ్వరి తెలిపారు. ఆలయంలో నిర్మాణంలో ఉన్న తొమ్మిది అంతస్తుల రాజగోపుర నిర్మాణ అభివృద్ధి పనుల నిమిత్తం హైదారాబాద్‌కు చెందిన జె.కృష్ణశర్మ రూ.10,516 విరాళాన్ని అందజేశారు.

బొకేలకు మంచి డిమాండ్

నరసాపురం, డిసెంబర్ 31: ఈ ఏడాది బొకేలకు మంచి డిమాండ్ ఏర్పడింది. చాలా మంది నెట్‌లో కావాల్సిన డిజైన్‌ను ఎంపిక చేసుకుని దానికి అనుగుణంగా ఆర్డర్లు ఇవ్వడంతో. గత ఏడాదితో పోలిస్తే ఈసారి బొకే విక్రయాలు బాగా పెరిగాయి. దండల సంస్కృతి తగ్గి బొకేలిచ్చి శుభాకంక్షలు ఆసక్తి చూపుతున్నారు.



మార్కెట్‌లో సందడే.. సందడి..

▸▸ రెస్టారెంట్లు, పండ్లు, బేకరీ, పూల దుకాణాల వద్ద రద్దీ ▸▸ ఇళ్ల ముందు స్వాగత ముగ్గులు

నరసాపురం, డిసెంబర్ 31 : సాధారణంగా ఆదివారం వస్తే చాలు మార్కెట్ బోసిపోతోంది. షాపులకు సెలవు కావడంతో ప్రధాన రోడ్లన్నీ నిర్మానుష్యంగా దర్శనమిస్తాయి. అయితే ఈ ఆదివారం మార్కెట్‌లో సందడి కనిపించింది. అన్ని దుకాణాల వద్ద రద్దీ,... రెస్టారెంట్లు, బేకరీ, పూలు, పండ్ల, స్వీట్ షాపుల వద్ద ఉదయం నుంచి కస్టమర్ల సందడే.. సందడి.. స్టీమర్‌రోడ్డు, మెయిన్ రోడ్డు, మొగల్తూరు రోడన్నీ బిజీబిజీగా దర్శనమిచ్చాయి. అన్ని చోట్ల న్యూ ఇయర్ సందడి కనిపించింది. ఈసారి కొత్త సంవత్సరాన్ని ఆనందం, ఘనంగా జరుపుకునేందుకు అన్ని వర్గాల ప్రజలు పోటీ పడ్డారు. దీంతో మార్కెట్‌లో కస్టమర్ల కళ నెలకొంది. దుకాణాలు, రెస్టారెంట్లు, బేకరీ, స్వీట్ షాపులను విద్యుత్ దీపాలతో అలంకరించారు. కొందరు రెస్టారెంట్, హోటల్ నిర్వాహకులు బిర్యానిపై డిస్కౌంట్‌లు ప్రకటించారు. రూ. 200లకు రెండు బిర్యాని ప్యాకెట్‌లు చొప్పున విక్రయించారు. ఇక స్వీట్ షాపుల వ్యాపారుల కూడా కొన్ని రకాల స్వీట్స్‌పై కేజీకి పావుకేజీ ఫ్రీ అంటూ ప్రచారం చేశారు. దీంతో సాయంత్రం నుంచి రాత్రి 10 గంటల వరకు అన్ని రెస్టారెంట్లు, స్వీట్ షాపులు, బేకరీల వద్ద సందడి కనిపించింది. పండ్ల దుకాణాల వద్ద కూడా కస్టమర్ల సందడి కనిపించింది. అయితే ధరలు మాత్రం చుక్కల్ని చూపించాయి. ఇక రంగు రంగుల ముగ్గ అమ్మకాలు కూడా జోరుగా సాగాయి. సాయంత్రం నుంచి ఏ ఇంటి ముందు చూసిన కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగు, రంగు ముగ్గులు వేసే సందడిలో మహిళలు కనిపించారు.

పోలీసుల తనిఖీలు..

ఇటు పోలీసుల ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రతలు చేపట్టారు. పట్టణంలో అన్ని చోట్ల రాత్రి నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాలను నిలుపుదల చేసి పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించినట్టు తేలితే జరిమానాలు వేశారు. సీఐ సుబ్బారావు, ఎస్ఐ చంద్రశేఖర్ సిబ్బందితో సాయంత్రం నుంచి పెట్రోలింగ్ నిర్వహిస్తూ కనిపించారు.



మెయిన్‌రోడ్డులో పూల కొట్టు వద్ద హడావుడి (ఇన్‌సెట్‌లో) రంగుల దుకాణం వద్ద రద్దీ

వెరైటీ కేక్‌లకు మహా డిమాండ్

ఈ ఏడాది కేక్‌లకు మంచి డిమాండ్ ఏర్పడింది. అది కూడా వెరైటీ కేక్‌లకు, కొత్త ఏడాది ఆరంభంలో కేక్ కట్ చేసి సంబరం చేసుకునేందుకు చాలామంది ఆసక్తి చూపారు. ఇటు కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులు, కుల సంఘాలు, చర్చిలు, రాజకీయ పార్టీలు భారీ కేక్‌లకు ఆర్డర్ ఇచ్చాయి. దీని వల్ల అర కేజీ నుంచి 20 కేజీ కేక్‌కు ఎక్కువ ఆర్డర్లు వచ్చాయి.

- అంబటి ప్రకాష్, బేకరి, వ్యాపారి





ఆదివారం కావడంతో బిర్యాని అమ్మకాలు పెరిగాయి..

ఈ ఏడాది 31 తేది ఆదివారం రావడంతో నాన్‌వెజ్‌కు మంచి డిమాండ్ ఏర్పడింది. ఇటు ఫ్యామిలీలతో పాటు, పార్టీలు చేసుకునే చాలా మంది నాన్ వెజ్ వంటకాలకు భారీగా ఆర్డర్లు ఇచ్చారు. బిర్యానీలు కూడా హాట్‌కేక్‌ల్లా అమ్ముడయ్యాయి. సాయంత్రం నుంచి పార్శిల్స్ అమ్మకాలు జోరుగా సాగాయి.

- కొండ, అన్నపూర్ణ రెస్టారెంట్ అధినేత



ఎమ్మెల్యే మాధవనాయుడును అభినందిస్తున్న సీఎం చంద్రబాబు (ఫైల్)

చాలా సంతృప్తి పొందా..

▸▸ రూ 200 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టా

▸▸ పాత ఏడాదిపై ఎమ్మెల్యే బండారు మనసులో మాట

నరసాపురం, డిసెంబర్, 31 : ఎమ్మెల్యే అయిన తరువాత ఎక్కువగా సంతృప్తి, సంతోషం పొందింది 2017లోనే అంటూ ఎమ్మెల్యే మాధవనాయుడు తన మనసులోని మాట చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాదిలో ఎన్నో సాధించా. అభివృద్ధిలోనూ, రాజకీయంగానూ చాలా ముందడుగు వేశా.. రాష్ట్రం ఆర్థికంగా లోటులో ఉన్నప్పటికీ నిధులు తీసుకురావడంలో మాత్రం అగ్రగామిగానే నిలిచాను. సుమారు రూ.200 కోట్లు ఈ ఏడాది నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాను. అందులో ప్రధానంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఒకటి. దాదాపు పదేళ్ళ నుంచి నిధులు లేక భవనం మధ్యలో నిలిచిపోయింది. దీనికి సబ్‌ప్లాన్ నిధుల నుంచి రూ.75 లక్షలు కేటాయించగలిగాను. ఇక దశాబ్దాలుగా ఊరిస్తూ వచ్చిన వశిష్ఠ వారధికి కొత్త రూట్‌ను కేంద్రానికి సూచించి దాన్ని ఆమోదింపచేయడంలో విజయం సాధించాను. ఇది చలా సంతృప్తినిచ్చింది. ఇక రాజకీయంగా ఈ ఏడాదిలో అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలపై దాదాపు 15 సార్లు ప్రస్తావించాను. పలు పథకాల్లో పురోగతి సాధించి గతం కంటే ఎక్కువ ర్యాంకును పొంది సీఎం నుంచి ప్రశంసలందుకున్నాను.

నరసాపురం

నరసాపురం రూరల్
మొగల్తూరు
నియోజకవర్గం



'వివేకా'లో అలరించిన ముగ్గులు

మొగల్తూరు, డిసెంబర్ 31 : స్థానిక వివేకా ఇంగ్లీష్ మీ డియం స్కూల్లో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పాఠశాల విద్యార్థినులు వేసిన ముగ్గులు అలరించాయి. ఆదివా రం సాయంత్రం పాఠశాల విద్యార్థినులు వేసిన ముగ్గుల్లో ప్రతిభ కనబరిచిన వారికి స్కూల్ కరస్పాండెంట్ సెక్రటరీ యు.గీతా రాంబాబు బహుమతులు అందించారు.

వార్తలు

ఘనంగా సుదర్శన హోమం

మొగల్తూరు, డిసెంబర్ 31 : వైకుంఠ ఏకాదశమి వేడుకలు పురస్కరించుకొని కేపీ పాలెం కోదండ రామాలయంలో సుదర్శన హోమాన్ని ఘనంగా నిర్వహించారు. నరసా పురానికి చెందిన ప్రముఖ సిద్ధాంతి పెద్దింటి అనిల్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఐదు రోజులుగా పలు హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఆదివారం సుదర్శన హోమం, ప్రత్యేకపూజలు కోదండ రాముడికి నిర్వహించి అన్న సమారాధన ఏర్పాటు చేయగా భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

వైఎస్ పాలెంలో జన్మభూమిపై సమీక్ష

నరసాపురం రూరల్, డిసెంబర్ 31 : జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పాలకసభ్యులు కృషి చేయాలని సర్పంచ్ కూనపరెడ్డి రంగారావు అన్నారు. ఆదివారం మండలంలోని వైఎస్‌పాలెం గ్రామంలో సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నుంచి నిర్వ హించే జన్మభూమిలో ఇంకా ఎవరైన పేదలు రేషన్ కార్డుల కోసం, పంఛన్ల కోసం దర ఖాస్తు చేసుకునేలా సభ్యులు చూడాలన్నారు. కార్యక్రమంలో పాలకసభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకల సందడి

నరసాపురం రూరల్, డిసెంబర్ 31 : మండలంలోని గ్రామాల్లో ఆదివారం రాత్రి న్యూ ఇయర్ సందడి నెలకొంది. గ్రామ సెంటర్‌లో రాత్రి 12 గంటల వరకు యువత హడావుడి చేశారు. భారీ కేక్‌లు కట్ చేశారు. సెంటర్లలోని దుకాణాల్లో రాత్రి వరకు సందడి నెలకొంది. ఇక మహిళలు రాత్రి పొద్దుపోయే వరకు స్వాగత ముగ్గుల్లో నిమ గ్నమయ్యారు. ఇక ప్రార్థన మందిరాల్లో క్రైస్త వులు ప్రత్యేక కూటాలు నిర్వహించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

క్షణాల్లో ఏటీఎంలు ఖాళీ

నరసాపురం టౌన్, డిసెంబర్ 31 : పట్టణ, మండలంలోని ఏటీఎంలలో నగదు ఆదివారం క్షణాల్లో ఖాళీ అయిపోయాయి. అసలే నూతన సంవత్సర వేడుకలు రావ డంతో నగదు కోసం ప్రజలు ఏటీఎంల వద్ద బారులు తీరారు. ఆదివారం రావడంతో బ్యాంకుల మూతపడ్డాయి. దీంతో ఏటీఎంల మీదే ఆధారపడ్డారు. కానీ చాలా ఏటీఎంలలో నగదు లేకపోవడంతో మూతప డ్డాయి. దీంతో నగదు ఉన్న ఏటీఎంల వద్ద క్యూలైన్ కనిపించింది. అయితే తక్కువ మొత్తంలో నగదు పెట్టడంతో కొద్ది మందికే దక్కాయి. రాత్రి అయ్యే సరికి అన్ని ఏటీ ఎంలు ఖాళీ అయ్యాయి. దీంతో పర్యసలు ఖాళీ అయినా... వారు నగదు కోసం ఏటీ ఎంల చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

ముత్యాలమ్మ ఆలయంలో అన్న సమారాధన

మొగల్తూరు, డిసెంబర్ 31 : ముత్యాలపల్లి గ్రామంలోని బండి ముత్యాలమ్మ అమ్మవారి జాతర ముగింపు సందర్భంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన నిర్వహిం చారు. ముత్యాలపల్లి, మోడి, వారతిప్ప, కొత్తోట, గ్రామాలతో పాటు మండలంలోని పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తర లివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ ట్రస్ట్ బోర్డు, ఉత్సవ కమిటీ, దేవాదాయశాఖ సిబ్బంది, గ్రామ పెద్దలు భక్తులందరికి అన్నప్రసాదం అందేలా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

మంత్రి మాణిక్యాలరావు పూజలు

ముత్యాలమ్మ అమ్మవారిని మంత్రి పైడికొండల మాణిక్యాల రావు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన మంత్రికి ఆలయ సిబ్బంది, అర్చకులు, ట్రస్ట్ బోర్డు, ఉత్సవ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తీర గ్రామాల్లో ఎంతో భక్తి భావం కలిగిన బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌక ర్యాల కల్పనకు అవసరమైన భూమిని సేకరించి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా భోజన వసతి, సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు.

అమ్మవారి సన్నిధిలో మంత్రి పైడికొండల పూజలు



ముత్యాలమ్మను దర్శించుకుంటున్న మంత్రి మాణిక్యాలరావు.



అన్న సమారాధనలో పాల్గొన్న భక్తులు

అమ్మవారి విగ్రహం లేకుండా తాటిచెట్టు కింద నెలకొల్పిన రాళ్లను పూజిస్తున్నారని గ్రామస్తులు, భక్తులు సహకరిస్తే అమ్మవారి ఊహాచిత్రాన్ని రూపొందించి విగ్రహ నిర్మాణం చేసేందుకు సహక రిస్తామన్నారు. భూసేకరణకు అవసరమైన నిధులు సమకూరుస్తా మన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ దాసరి అమ్మాజీ బాబి, బీజేపీ నాయకులు గునిశెట్టి శ్రీనివాస్, మునికోటి వెంకటేశ్వ రరావు, పోలిశెట్టి పానకాలరావు, పులపర్తి రమేష్, సీహెచ్‌వీవీ శ్రీనివాస ప్రసాద్, పులపర్తి రమేష్, కత్తుల చినకాపు, నాగిడి భగ వాన్, కొపనాతి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

లఘు చిత్రప్రదర్శనలో నరసాపురం బెస్ట్

నరసాపురం, డిసెంబర్ 31 : నియోజకవర్గంలో జరుగు తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరు, వాటిపై లబ్ధిదా రుల సంతృప్తిని తెలియజేస్తూ నియోజకవర్గ తెలుగు యువత రూపొందించిన లఘు చిత్రానికి ఉత్తమ బహుమతి లభించింది. ఇటీవల తణుకులో నిర్వహించిన సోషల్ మీడియా శిక్షణ శిబిరా నికి నియోజకవర్గం నుంచి ఎనిమిది మంది హాజరయ్యారు. సోషల్ మీడియాకు ఇటీవల కాలంలో ప్రాధాన్యం పెరిగిన నేప థ్యంలో పార్టీ పరంగా దాన్ని ఏ విధంగా వినియోగించుకోవాలన్న దానిపై టీడీపీ ఆధ్వర్యంలో శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో నర సాపురం తెలుగు యువత రూపొందించిన లఘు చిత్రం బెస్ట్‌గా నిలిచింది. కమిటీలో తెలుగు యువత నాయకులు బాలకృష్ణ, మోహన్‌లాల్, నల్లా నరేష్, జొన్నల సతీష్, మోసుగంటి శేఖర్, దొంగ మురళి, నాగిడి రాంబాబులు ఉన్నారు. వీరికి ఆదివారం పార్టీ కార్యాలయంలో ప్రశంసాపత్రాలు అందించారు. ఎమ్మెల్యే మాధవనాయుడు అభినందించారు.



అవార్డు అందుకుంటున్న తెలుగు యువత నాయకులు

అర్హులకే ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలి



విలేకరులతో మాట్లాడుతున్న బళ్ళ శ్రీనివాస్ తదితరులు

టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

మొగల్తూరు, డిసెంబర్ 31 : అర్హులకే ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి బళ్ళ శ్రీనివాస్ అన్నారు. రామన్నపాలెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బులిచ్చిన వారికే గృహ నిర్మాణ శాఖాధికారులు గృహాలు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ సొంత ఇంటి కల నెరవేర్చాలని చూస్తుంటే స్థాని కంగా మాత్రం డబ్బిచ్చిన వారికే గృహాలు మంజూరవుతున్నాయ న్నారు. గత నాలుగైదేళ్ల కిందట గృహాలు పొందిన వారికే మళ్లీ మంజూరు చేస్తున్నారన్నారు. గృహ మంజూరులో జరుగుతున్న అవినీతి, అవకతవకలపై ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, సీఎం చంద్రబాబు నాయుడులకు ఫిర్యాదు చేసి పేదలకే గృహాలు మంజూరు చేసేలా పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో పిప్పళ్ళ సుబ్రహ్మణ్యం, అడ్డాల వీరవెంకట సత్యనారాయణ, గన్నాబత్తుల బాను, వీరవల్లి బాల, అడ్డాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాడిన ఘనత ఎస్ఎఫ్ఐదే

నరసాపురం టౌన్, డిసెంబర్, 31 : విద్యార్థుల సమస్యలపై పోరాడిన ఘనత ఎస్ఎఫ్ఐకే దక్కుతుందని ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వై. వెంకటప్రదీప్ అన్నారు. ఆదివారం స్థానిక మీర గ్రంథాలయంలో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం లక్ష్యాలు కలిగిన జెండాను ఆయన ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో కూడా ప్రభుత్వ అనుసరిస్తున్న విద్య, నిరుద్యోగ విధానాలపై పోరాడేందుకు ఫెడరేషన్ సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తిరుపతి, సాయి, వినయ్‌కుమార్, బిలీప్, నరేష్ పాల్గొన్నారు.



జెండా ఎగురవేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సమాచారం..

నేడు టీడీపీ కార్యాలయంలో సంబరాలు

నరసాపురం టౌన్, డిసెంబర్, 31 : కొత్త ఏడాదిని పురస్క రించుకుని రాయపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం కేక్‌ను కట్ చేస్తున్నట్టు పట్టణ టీడీపీ నాయకులు కొప్పాడ రవి, గుగ్గిలపు దర్శా తెలిపారు. ఎమ్మెల్యే మాధవనా యుడు కేక్‌ను కట్ చేస్తారన్నారు. పార్టీ శ్రేణులంతా హాజరుకావా లని వారు కోరారు.

రేపటి నుంచి జన్మభూమి షెడ్యూల్ ఇలా..

నరసాపురం టౌన్, డిసెంబర్, 31 : పట్టణంలో జన్మభూమి షెడ్యూల్‌ను ఖరారు చేశారు. మంగళవారం నుంచి జరిగే షెడ్యూ ల్‌ను ఆదివారం కమిషనర్ రమణ వెల్లడించారు. ఈనెల 10 వరకు వార్డుల వారీగా జరిగే సభల వివరాలు తెలిపారు. తొలి రోజున 1, 2,3,5 వార్డుల్లో కార్యక్రమం జరుగనుంది. 3న 4, 6, ,7,8, 4న 9, 10, 11, 14, 5న 113, 15, 16, 17, 6న 18, 19, 20, 22, 23, 8న 21, 24, 27, 9న 25, 26, 28, 29, 10న 30, 31 వార్డుల్లో జన్మభూమి సభలు జరుగుతాయన్నారు. సభల కోసం రెండు టీమ్‌లు ఏర్పాటు చేశా మన్నారు. ప్రతి టీమ్‌లో 14 మంది సభ్యులు ఉంటారన్నారు.

బూరుగుపల్లి ఏటిగట్టు పనులకు రూ. 5.25 కోట్లు మంజూరు

నరసాపురం, డిసెంబర్, 31 : యలమంచిలి మండలం బూరుగుపల్లి ఏటిగట్టు అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ. 5.25 కోట్లు మంజూరు చేసినట్టు ఏటిగట్టుల అభివృద్ధి శాఖ ఏఈ సుబ్బా రావు తెలిపారు. డెల్టా ఆధునికీకరణ పనుల్లో భాగంగా చేపట్టిన గట్టు బలహీనపడిందన్నారు. దీంతో కొత్త ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపగా నిధులు మంజూరు చేసిందన్నారు. 190 మీటర్ల మేర ఈసారి గట్టు కోతకు గురికాకుండా రాళ్ళతో పటిష్ట పనులు చేపడుతున్నామన్నారు.

నరసాపురం కాల్వకు 1500 క్యూసెక్కులు

నరసాపురం టౌన్, డిసెంబర్, 31 : కాకరపర్రు నుంచి నర సాపురం పంట కాల్వకు నాలుగు రోజులుగా రోజుకు 1500 క్యూసె క్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు నీటిపారుదలశాఖ డీఈ వెంక టనారాయణ చెప్పారు. ఈ నీరు నరసాపురం, పాలకొల్లు, మొగ ల్తూరు, ఆచంట, యలమంచిలి మండలాల్లోని కొన్ని ప్రాంతాలకు సబ్ ఛానల్స్ ద్వారా అందిస్తున్నామన్నారు.

యంత్రాల కోసం 200 దరఖాస్తులు

నరసాపురం టౌన్, డిసెంబర్ 31: పలు వ్యవసాయ పరిక రాల కోసం 200 మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నట్టు ఏవో గంగాధర్ తెలిపారు. వీటిలో కృషి ట్రాక్టర్లు, స్ప్రేయర్లు, ఇంజన్లు, రోటావీటర్ వంటివి ఉన్నాయన్నారు. ప్రభుత్వం నుంచి యూనిట్లు మంజూరు కాగానే రైతులకు వీటిని అందిస్తామన్నారు.

పాలకొల్లు

పాలకొల్లు రూరల్ - యలమంచిలి
నియోజకవర్గం



అన్నకూటోత్సవం..

ధనుర్మాసం సందర్భంగా స్థానిక అష్టభుజ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో ఆదివారం అన్నకూటోత్సవాన్ని (అన్న సమారాధన) నిర్వహించారు. అద్దేపల్లి సత్రం కుటుంబ సభ్యులు 2 వేల మందికి అన్నసమారాధన చేశారు.

సంక్షిప్తంగా



మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

పాలకొల్లు రూరల్, డిసెంబర్ 31: గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేసి, ఆయా గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ అంగర రామమోహన్ అన్నారు. మండలంలోని కాపవరం గ్రామంలో రూ. 10 లక్షలతో నిర్మిస్తున్న డ్వాక్రా భవనం పనుల్లో భాగంగా ఆదివారం శ్లాబ్ పనులను ఎమ్మెల్సీ అంగర పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపవరం గ్రామంలో ఇప్పటికే పంచాయతీ భవనం నిర్మాణం, బిసి కమ్యూనిటీ భవనం, పక్కా డ్రైయినేజీలు నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఇంకా అవర సరమైన అభివృద్ధి పనులకు తనవంతుగా నిధులు రావడానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్సీ అంగర రామమోహన్ వెంట గ్రామ సర్పంచ్ అంగర అనిత, ఎంపిటిసి పి విజయకుమారి, పంచాయతీ వార్డు సభ్యులు, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి..

పాలకొల్లు టౌన్, డిసెంబర్ 31: రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మున్సి పల్ ఫ్లోర్ లీడర్ యడ్ల తాతాజీ ఆకాంక్షించారు. ఆదివారం స్థానిక మున్సి పల్ కార్యాలయ ఆవరణలో వైసీపీ మహిళా కౌన్సిలర్లు తాతాజీకి పుష్పగుచ్ఛాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయి పదవిని చేపట్టిన సందర్భంగా అభినందించారు. చందక ఉమాశైలజ, కావలి చంద్రావతి, అనిశెట్టి సూరమ్మ, ధనాని దుర్గమ్మలు ఉన్నారు.

సమాచారం..

ప్రభుత్వ కార్యాలయాల ఫోన్ నంబర్లు

ప్రభుత్వ ఆసుపత్రి	08814-222900
ఫైర్ స్టేషన్	08814-222219
అంబులెన్స్	108
ఆర్టీసి బస్టాండ్	08814-222484
రైల్వే స్టేషన్	08814-224070
రైల్వే రిజర్వేషన్	08814-226470
బిఎస్ఎన్ఎల్ ఫోన్ ఫిర్యాదులు	198
కరెంట్ ఆఫీసు	08814-222929
టౌన్ పోలీస్ స్టేషన్	08814-222333
రూరల్ పోలీస్ స్టేషన్	08814-222233
తహసీల్దార్ కార్యాలయం	08814-226000
మండల పరిషత్ కార్యాలయం	08814-222963
మున్సిపల్ ఆఫీసు	08814-222820
పోస్టాఫీసు	08814-222885
పశువుల ఆసుపత్రి	08814-223800
సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు	08814-229332

నూతన సంవత్సరం సందడి



అమ్మకానికి సిద్ధంగా బొకేలు

పాలకొల్లు అర్బన్, డిసెంబర్ 31: నూతన సంవత్సరం వేడుకలకు ఏర్పాట్లు ఆదివారం ఉదయం నుంచే ప్రారంభమయ్యాయి. పట్టణంలోని పూలు, పండ్లు, కేకు లు, స్వీట్లు, బోకేల అమ్మకాలు జోరందుకున్నాయి. మార్కెట్‌లో పండ్ల ధరలు ఈ విధంగా ఉన్నాయి. కమలా పండ్లు 12కి (డజను) రూ. 125 నుంచి 150లు వరకూ ఉండగా యాపిల్ పండ్లు 12కి రూ. 150 నుంచి 250 వరకూ, దానిమ్మ సైజును బట్టి 12కి రూ. 100నుంచి 200లుకి విక్రయిస్తున్నారు. ఇక పూల ధరలు ఆకాశాన్ని అంటు తున్నాయి. గులాబీల ధరలు దేశవాళీ అయితే కిలో 1200లు, బెంగుళూరు రకం అయితే ఒకొక్కటీ రూ. 5లు వరకు అమ్ముతున్నారు. బోకేలు సైజుని బట్టి రూ. 100 నుంచి ప్రారంభమై రూ. 3500 వరకూ ఉన్నాయి. స్వీటు షాపులు ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేసి విక్రయాలు చేస్తున్నారు.



అమ్మకానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పండ్ల దుకాణం

రిటైర్డు ఉద్యోగుల సేవలు అవసరం

ఎమ్మెల్యే రామానాయుడు



సర్వేయర్ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల

పాలకొల్లు టౌన్, డిసెంబర్ 31: భవిష్యత్‌లోనూ ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు సేవలు అందించాలని కోరుతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం స్థానిక కిరణా మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో ఉద్యోగ విరమణ చేసిన వారి సన్మాన సభ తహసీల్దార్ దాసిరాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వేయర్ బి ఆశీర్వాదం, వీఆర్వోలు డిఎల్ నర్సింహారావు, డి. గోపాలకృష్ణ నిబద్ధతతో పనిచేశారని కితాబునిచ్చారు. మరో ముఖ్య అతిథి, ఆకివీడు తహసీల్దార్ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ సర్వేయరు లేకపోవడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయని సరిహద్దు, భూకబ్జా వంటి తగాదాలు సర్వే ద్వారా మాత్రమే పరిష్కారమ వుతాయన్నారు. మరో ముఖ్య అతిథి విశ్రాంత ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ టివి రావు మాట్లాడుతూ విధుల నుంచి తొలగతున్నామని అనుకోవద్దని, ఇప్పటి నుంచి మరో జీవనం ప్రారంభం అవుతుందని దీనిని సంతోషంగా ఆహ్వానించాలన్నారు. అనంతరం సర్వేయర్ ఆశీర్వాదం దంపతులు, విఆర్ఓలు డిఎల్ నర్సింహారావు, డి గోపాలకృష్ణ దంపతులను ఎమ్మెల్యే చేతులు మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులకు సన్మాన పత్రాలను కళాకారుడు రాజా తాతయ్య చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయ అధికారి రాధిక, యలమంచిలి ఎఎస్ఓ సుధాకర్, డిప్యూటీ తహశీల్దార్ వీరా పోతన, నియోజకవర్గంలోని విఆర్ఓలు, పోడూరు జెడ్‌పిటిసి బొక్కా నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



గుంటూరు వ్యవసాయ క్షేత్రంలో పాల్గొన్న ఏవో జాన్సన్

పెట్టుబడులు లేని సాగు నేర్వాలి

యలమంచిలి, డిసెంబర్ 31: ప్రతి రైతు పెట్టుబడులు లేని సాగుపై అవగాహన కలిగి ఉండాలని ఏవో జాన్సన్ అన్నారు. ఆదివారం గుంటూరులో నిర్వహిస్తున్న పెట్టుబడులు లేని వ్యవసాయంపై శిక్షణలో మండలం నుంచి ఎఒ జాన్సన్ పాల్గొన్నారు. గుంపర్రు గ్రామం నుంచి వెళ్ళిన రైతులు సదస్సులో ప్రకృతి వ్యవసాయంపై సుభాష్ పాలేకర్‌తో పలు అంశాలపై చర్చించారు. అదేవిధంగా ఇతర రాష్ట్రాల నుంచి హాజరైన శాస్త్రవేత్తల నుంచి సలహాలు తెలుసుకున్నారని ఎఒ తెలిపారు. కార్యక్రమంలో రైతులు కెఎన్ చారీ, జడ్డు బదరీ, కె రామలింగమూర్తి, చల్లా సుబ్బారాయుడు, ఎన్ చల్లారావు, డి నాగేశ్వరరావు, శ్రీరామ్, వి జ్యోతిర్మయి తదితర రైతులు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన కార్యకర్తలను అభినందిస్తున్న ఎమ్మెల్యే

వైసీపీ నుంచి టీడీపీలో చేరికలు

యలమంచిలి, డిసెంబర్ 31: ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి సేవా మిత్రలు, సాధికార మిత్రలు బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం మండలంలోని అడవిపాలెం గ్రామంలో నిర్వహించిన సేవామిత్ర, సాధికార మిత్రల శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి 35 కుటుంబాలకు ఒక సేవా మిత్రను ఏర్పాటు చేయడం జరిగిందని, వీరి ద్వారా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరిన కార్యకర్తలను ఎమ్మెల్యే టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోడి అశోక్ కుమార్, ఎంపీటీసీ విస్సా సరస్వతి, చెరుకూరి అంజిబాబు, గంథం శ్రీనివాస్, పితాని భాస్కరరావు, విస్సా అప్పారావు, జడ్పీటీసీ నాని, చిట్టూరి సీతారామాంజ నేయులు, మాతా రత్నంరాజు, కడలి గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు. వైసీపీ నుంచి టీడీ పీలోకి చేరిన వారిలో ఉల్లంపర్తి వెంకటేశ్వరరావు, పితాని వెంకటేశ్వరరావు, జక్కంశెట్టి శ్రీనివాసరావు, సిర్రా సామ్యూల్, డి సత్యనారాయణ, డి రవి తదితరులు ఉన్నారు.



వేద పఠనం చేస్తున్న పండితులు

వేదాలే సమాజ మార్గదర్శకాలు

పాలకొల్లు అర్బన్, డిసెంబర్ 31: వేదాలే సమాజానికి మార్గదర్శకాలుగా నిలుస్తాయని వేద పండితుడు చిర్రావూరి శ్రీరామ శర్మ అన్నారు. స్థానిక క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం క్షీరారామేశ్వర వేద శాస్త్ర సమితి ఆధ్వర్యంలో జరిగిన వేద సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా చిర్రావూరి శ్రీరామశర్మ మాట్లాడుతూ వేదాలు సకల శాస్త్రాలకు అర్థాలను చెబుతు న్నాయని, వేదాలు ద్వారా సమాజంలో అభివృద్ధి జరుగుతుంద న్నారు. ముందుగా వేద పఠనం చేస్తూ చిన్నగోపురం నుంచి పండితులు పెద్దగోపురానికి వచ్చారు. కార్యక్రమంలో వేద పండితులు శ్రీపాద మాణిక్యావధాని ఘనాపాఠి, గుల్లపల్లి శివరామశర్మ ఘనాపాఠి వేదాల్లోని ధర్మాలను వివరించారు. అనంతరం వేద పండితులకు సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన వేద పండితుడు తాతపూడి సూర్యనారాయణ పండితులకు పంచాంగాలు, క్యాలెండర్లు అందించారు. కార్యక్రమంలో వేద పరిషత్ కార్యవర్గ సభ్యుడు గున్నేశ్వరరావు, పి లక్ష్మీనారాయణ, కేశవరావు, కార్య నిర్వాహణాధికారి వై భద్రాజీ, అర్చకులు, మాజీ ట్రస్టీలు, భక్తులు పాల్గొన్నారు.



నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఘనంగా ఆరాధనోత్సవాలు

పాలకొల్లు టౌన్, డిసెంబర్ 31: లంకలకోడేరు పారిస్ సంఘం ఆధ్వర్యంలో జొన్నలగరువులోని సెయింట్ పాల్ లూథరన్ ఛర్చిలో ఆదివారం క్రిస్మస్ ఆరాధన ఉత్సవాలు సంఘ అధ్యక్షుడు అద్దంకి సుభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర సమన్వయకర్త బొడ్డు విక్టర్‌బాబు, మేడపాటి జనార్ధనరావు, కేఆర్కే నాగేశ్వరరావు క్రిస్మస్ కేకును కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బొడ్డు విక్టర్ బాబు నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్ కె.డేవిడ్ రాజు క్రీస్తు బోధనలు చేసి, క్రైస్తవ గీతాలను ఆలపించారు. అనంతరం సండే స్కూల్ విద్యార్థులు దావీదు సింహాసనం అనే నాటికను ప్రదర్శించారు. కార్యక్రమంలో సండే స్కూల్ టీచర్ తాడిపర్తి సత్యవతి, టి.యోహాను, గునుపూడి దానియోలు, పిల్లి బెంజిమెన్, కర్ని నాగేశ్వరరావు, మేడపాటి రవికుమార్ తాడిపర్తి వరప్రసాద్ అధిక సంఖ్యలో సంఘస్తులు, విశ్వాసులు పాల్గొన్నారు.

ఘనంగా అన్నసమారాధన



ఆచంట, డిసెంబర్31: ఆచంటలోని కాపుల వీధిలో ఉన్న రామాలయం వద్ద ముక్కోటి పండుగ ముగింపు సందర్భంగా ఆదివారం పెద్ద ఎత్తున అన్నసమారాదన నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాములకు పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొని అన్నప్రసదాన్ని స్వీకరించారు.

ప్రజలు సుఖసంతోషాలతో వర్థిల్లాలి



పాలకొల్లు టౌన్, డిసెంబర్ 31: ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సరం అన్ని విధాలుగా శుభప్రదంగా ఉండాలని, ప్రజలు సుభిక్షంగా ఉండే విధంగా భగవంతుని ప్రార్థిస్తున్నానని ఆదివారం తెలిపారు. రైతులకు పంటలు బాగా పండి లాభదాయకంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాని అన్నారు.





సేవామిత్రలు ప్రజలతో మమేకం కావాలి

ఎమ్మెల్యే రామానాయుడు

పోడూరు, డిసెంబర్ 31 : సాధికార, సేవామిత్రలు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని పెనుమదం, రావిపాడు, వద్దిపర్రు, అప్పన్నచెర్వు గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన సాధికార, సేవామిత్రల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రభుత్వానికి ప్రజలకు వారిధిగా సాధికారిక, సేవామిత్రలు పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కష్టపడి పనిచేసే మిత్రలకు గుర్తింపు ఇస్తుందన్నారు. కార్యక్రమాలకు సర్పంచులు గెద్దాడ భవానీ, వాసా కోటగౌతమేశ్వరుడు, పొన్నపల్లి రాధాకృష్ణమూర్తి, వేడంగి పద్మావతి అధ్యక్షత వహించారు. సమావేశంలో చంద్రన్నబీమా చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. పెనుమదం, వద్దిపర్రు, రావిపాడు, అప్పన్నచెర్వు గ్రామాల్లో టీడీపీ గ్రామకమిటీల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల పనితీరును ఎమ్మెల్యే రామానాయుడు అభినందించారు. జడ్పీటీసీ బొక్కా నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పెన్మెత్స రామభద్రరాజు, ఎంపీటీసీలు శీలం శ్రీనివాసరావు, దేవరపు పద్మనాగలక్ష్మి, సాధికారిక, సేవామిత్రలు, ఆయా గ్రామాల టీడీపీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే రామానాయుడు

అందుబాటులో ఉండను



పాలకొల్లు టౌన్, డిసెంబర్ 31: నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆదివారం తెలిపారు. జనవరి 1వ తేదీ సోమవారం నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉండే అవకాశం లేనందున తన వద్దకు బొకేలు, స్వీట్లు, పూలదండలు తీసుకుని రావద్దని, ఆ సమయాన్ని పేద ప్రజల సేవలకు వినియోగించాలని నిమ్మల రామానాయుడు కోరారు.





కేక్ కట్ చేస్తున్న ప్రిన్సిపాల్ డి.సుభాషిణి

రవీంద్రభారతిలో న్యూయర్ వేడుకలు

పాలకొల్లు అర్బన్, డిసెంబర్ 31 : నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక రవీంద్ర భారతి స్కూల్లో ఆదివారం విద్యార్థుల మధ్య ప్రిన్సిపాల్ డి.సుభాషిణి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ఆవరణలో రంగులతో ముగ్గులు వేసి, రంగురంగుల బుడగలతో అలంకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను విద్యార్థుల మధ్య జరుపుకోవడం వలన వారిల్లో ఉత్సాహం కలుగుతుందన్నారు. కొందరు విద్యార్థులు తయారు చేసిన శుభాకాంక్షల కార్డులను ఈ సందర్భంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వరి, ఆదిలక్ష్మి, రాణి, భవానీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ....

పట్టణంలోని కొత్తకుళాయి చెరువుగట్టు వద్ద వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాకర్స్ క్లబ్ జిల్లా గవర్నర్ సుంకర నర్శింహం విచ్చేసి ప్రసంగిస్తూ పాలకొల్లు వాకర్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. కార్యదర్శి ఎస్.పీర్‌సాహేబ్ 2017లో క్లబ్ చేసిన సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా నిర్వహించిన లక్కీడిప్‌లో విజేతలైన 70 మందికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఆకి రామకృష్ణ, జివి.సుబ్బారావు, పి.ఉమామహేశ్వరరావు, ఎం.బసవరాజు, రామచంద్రరావు, డి.శ్రీరామమూర్తి, బి.సత్యనారాయణ, కె.సూర్యనారాయణ, కెవి.రమణ, జాలీ వాకర్ వి.శ్రీధర్, ఎ.రామకృష్ణ, జి.నర్శింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ సుంకర నరసింహం, గంటా నరసింహమూర్తిలను సత్కరించారు.





కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ గుణ్ణం నాగబాబు

వైసీపీలో చేరిక

పాలకొల్లు టౌన్, డిశంబర్ 31: వైసీపీ విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన వారికి పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గుణ్ణం నాగబాబు అభినందనలు తెలియజేశారు. ఆదివారం వైకాపా కార్యాలయంలో లంకలకోడేరు గ్రామానికి చెందిన 10మంది కార్యకర్తలు బొందా మోహనరావు ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. వారిని నాగబాబు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారిలో గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఎన్నికల ఏజంటుగా పనిచేసిన చిందాడ వెంకటేశ్వరరావు ఉన్నారన్నారు. పార్టీ ఉన్నతికి కష్టపడితే వారికి తప్పక గుర్తింపు లభిస్తుందన్నారు. తాము అధికారంలోకి వస్తే అర్హులైన ప్రతీ ఒక్కరికీ పింఛన్ ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో విప్పర్తి ప్రభాకర్, కర్ణి జోగయ్య, దేవ దుర్గాప్రసాద్, ఆరేపల్లి సింహాద్రి, కౌరు ఆంజనేయులు, పార్శి వెంకటరత్నం, ఏనుగుపల్లి సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.





పోలవరం

పోలవరం కొయ్యలగూడెం బుట్టాయగూడెం జీలుగుమిల్లి టి.నరసాపురం
నియోజకవర్గం



ఎమ్మెల్యే శుభాకాంక్షలు

నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2018లో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పాతజీవితాన్ని వదలి కొత్త జీవితంలోకి అడుగులు వేయాలన్నారు. తోటివారు మెచ్చుకునేలా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు.

సామ్రాజ్యవాద విష సంస్కృతిని వ్యతిరేకించండి

» పీడీఎస్‌యూ అవగాహన ర్యాలీ

బుట్టాయగూడెం, డిసెంబర్ 31 : దేశంలో పాశ్చాత్య విష సంస్కృతిని వ్యతిరేకించాలని పలు సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో గిరిజనులు, ప్రజలతో కలిసి భారీ ప్రదర్శన, సభలను నిర్వహించారు. నాయకులు టి.బాబూరావు, వెట్టి భారతి, ఎస్.రామ్మోహన్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల పేరుతో యువత చెడు మార్గం వైపు మళ్లడం బాధకరమన్నారు. డిసెంబరు 31 రాత్రి విద్యార్థులు, యువత మందు పార్టీలు, చిందులు వేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దఎత్తున పార్టీలకు తెరతీస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి విష సంస్కృతికి వ్యతిరేకంగా యువత పోరాడాలని సూచించారు. మనుషుల మధ్య మానవీయ విలువలను పెంపొందించాలని తెలిపారు. నూతన సంవత్సరంలో విద్యార్థి, యువత, మహిళలు ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ హక్కుల కోసం, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాటాలు చేయాలని తెలిపారు. న్యూడెమొక్రసీ కార్యాలయం నుంచి బుట్టాయగూడెం నెహ్రూ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఇ.భూషణం, నాగేశ్వరరావు, అరుణ, పోతురెడ్డి, రాజు, మంగ, వెంకటలక్ష్మీ, రాముడు, మంగరాజు నాయకత్వం వహించగా అధిక సంఖ్యలో గిరిజనులు, పేదలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పలు సంఘాల నాయకులు

సంక్షిప్తం



ఆకర్షణీయంగా పుష్పగుచ్ఛాలు..

కొయ్యలగూడెం, డిసెంబర్ 31 : నూతన సంవత్సర వేడుకలకు పుష్పగుచ్ఛాలు సిద్ధంగా ఉన్నాయి. ఆదివారం సాయంత్రం పలు దుకాణాల్లో ఏర్పాటు చేసిన పుష్పగుచ్ఛాలు ఆకట్టుకున్నాయి. పలువురు ప్రముఖులకు శుభాకాంక్షలు చెప్పేందుకు వెళ్లేవారు తప్పనిసరిగా పుష్పగుచ్ఛం తీసుకెళ్తారు. ఇవి మార్కెట్‌లో రూ.200 నుంచి రూ.400 వరకు అందుబాటులో ఉన్నాయి.. ఆదివారం సాయంత్రం నుంచే ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కొయ్యలగూడెం మండలమంతా నూతన సంవత్సర వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా షాపులను సుందరంగా అలంకరించారు.



బాధితులకు సాయం

బుట్టాయగూడెం, డిసెంబర్ 31 : అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కొమ్ముగూడెం ఎస్సీ కాలనీకి చెందిన తాళ్ళూరి శ్రీను కుటుంబానికి వైసీపీ నాయకులు ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. శ్రీనుకు ఐదు వేల రూపాయల నగదు, 50 కేజీల బియ్యాన్ని వైసీపీ మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు చేతులమీదుగా అందజేశారు. కట్టుబట్టలతో మిగిలిన కుటుంబ సభ్యులకు వస్త్రాలను పంపిణీ చేశారు. శ్రీను కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఇల్లు మంజూరు చేయాలని బాలరాజు కోరారు. కార్యక్రమంలో వైసీపీ మండలాధ్యక్షుడు గద్దె వీరకృష్ణ, ఆరేటి సత్యనారాయణ, రేపాకుల చంద్రం, కె.దుర్గారావు, కలగర నాని పాల్గొన్నారు.

చంద్రన్న బీమా మంజూరు

టి.నరసాపురం, డిసెంబర్ 31 : బొర్రంపాలెంలో ఇటీవల మృతి చెందిన కంపసాటి ఘంటాలు కుటుంబానికి చంద్రన్న బీమా వర్తిస్తుందని ఉప సర్పంచ్ కె. సత్యనారాయణ తెలిపారు. ఆదివారం తక్షణ సాయంగా రూ.5 వేలు అందజేశారు.


కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్

క్రీస్తు బోధనలు పాటించాలి

క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మొడియం

కొయ్యలగూడెం, డిసెంబర్ 31 : సమాజంలో ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధనలు పాటించాలని ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ అన్నారు. శనివారం రాత్రి మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కొయ్యలగూడెంలో జరిగిన ఐక్య క్రిస్మస్ వేడుకల్లోనూ, డిప్పకాయలపాడులో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్‌లను కట్ చేశారు. ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో పయనిస్తే శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయన్నారు. అప్పుడే సమాజం అన్ని విధాలా అభివృద్ధి మార్గంలో పయనిస్తోందన్నారు. హింసను విడనాడి ప్రతి ఒక్కరూ ఎదుటి వారితో ప్రేమగా మెలగాలని సూచించారు. వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

'ఆర్యవైశ్యుల సమాజ సేవ అభినందనీయం'

టి.నరసాపురం, డిసెంబర్ 31 : ఆర్యవైశ్యులు సమాజ సేవలో ముందుంటారని టి.నరసాపురం ఆర్యవైశ్య సంఘానికి నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన నల్లూరి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక అద్దంకి జగ్గారావు ఆయిల్ పాం తోటలో ఆదివారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండం సత్యనారాయణమూర్తి నూతన కార్యవర్గంచేత ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ అవార్డు పొందిన బ్రాంచ్ మేనేజర్ డి.రామ్మోహనరావును ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయమని కొనియాడారు. నూతన కార్యవర్గంగా అధ్యక్షుడు నల్లూరి శ్రీనివాసరావు, కార్యదర్శి అద్దంకి చక్రధరరావు, కోశాధికారి మాదంశెట్టి రమేష్, ఉపాధ్యక్షులు మాదంశెట్టి ప్రభాకరరావు, దారా శ్రీమన్నారాయణను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు అద్దంకి జగ్గారావు, జూలూరి గోపీ, బచ్చు భాస్కరరావు, కేతవరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అద్దంకి రాంబాబు, తిరుమలదేవిపేట అధ్యక్షుడు కరిటాల సోమరాజు పాల్గొన్నారు.


ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం


బ్రహ్మకుమారీస్‌ను అభినందిస్తున్న పాలపర్తి శ్రీనివాస్

'ఆధ్యాత్మిక కార్యక్రమాలు అభినందనీయం'

జంగారెడ్డిగూడెం , డిసెంబర్ 31 : ముక్కోటి దీపోత్సవం నిర్వహించి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మిక శోభను అందించడం అభినందనీయమని జంగారెడ్డిగూడెం సిటీ కేబుల్ ఎండీ పాలపర్తి శ్రీనివాస్ అన్నారు. దీపోత్సవం నిర్వహించిన బ్రహ్మకుమారీస్ విశ్వవిద్యాలయ అక్కయ్యలను ఆదివారం ఆయన కలుసుకుని పుష్ప గుచ్ఛంతో అభినందించారు. బ్రహ్మకుమారీస్ విశ్వవిద్యాలయం ద్వారా శాంతి ర్యాలీ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలు ఎంతగానో ఆహ్వానిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ అక్కయ్యలు, సిటీ కేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

తణుకు



అందరికీ 2018.. కలిసిరావాలి..

తణుకు అర్బన్ 30, డిసెంబర్ : నూతన సంవత్సరంలోకి అడుగు పెడుతున్న నియోజకవర్గ ప్రజలకు, మిత్రులకు, టీడీపీ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. నియోజకవర్గ ప్రజలంతా చేపట్టే ప్రతీ పనిలోనూ విజయం సాధిస్తూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలి.. అందరికి 2018 కలిసి రావాలి.

ఘనంగా ధనుర్మాస పూజలు

అత్తిలి, డిసెంబర్ 31: అత్తిలి వేణు గోపాలస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా తిరుప్పావై పారాయణం ప్రవచనం చేస్తున్న భక్తులచే ఆదివారం స్వామికి విశేష పూజలు చేశారు.అర్చకుడు వాడపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వామిని పలు రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించారు.అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

తిరుపతిపురంలో ర్యాలీ

అత్తిలి, డిసెంబర్ 31 : బహిరంగ మల విసర్జన నిర్మూలనకు ప్రజలు సహకరించాలని సర్పంచ్ తాళ్ల శివ నాగభద్రరావు కోరారు.ఆత్మగౌరవ దీక్షలో భాగంగా తిరుపతి పురంలో పువ్వులు, చాక్లెట్లు ఇచ్చి బహిరంగ మల విసర్జన చేయవద్దని సూచించారు.అనంతరం గ్రామంలో ర్యాలీ చేశారు. ఈవోపీఆర్డీ ముత్యం వీరాస్వామి నాయుడు, ఎంపీటీసీ వెంకట్రావు, సభ్యులు పాల్గొన్నారు.

కాలుష్య..కోరలు!

- పట్టణంలో నీరు తాగినా అంతే
- కాలుష్యం బారిన భూగర్భజలాలు
- అపవిత్రమవుతున్న గోస్తనీ నది
- కన్నెత్తి చూడని అధికారులు, నాయకులు
- పరిశ్రమల కాలుష్యం.. మనుగడకే కష్టం

తణుకు, డిసెంబర్ 30 : పేరుకే పవిత్రం.. చూస్తే చాలు అపవిత్రం. అలా తయారైంది గోస్తనీ దుస్థితి. చరిత్రలో పేరున్న నది కాస్తా నేడు చరిత్ర హీనతకుగురైంది. ఎందుకంటే పవిత్ర గోస్తనీ నది నేడు కాలుష్య కోరల్లో చిక్కుకుపోయింది. పట్టణ పరిధిలోని ఏ ఇంటిలో వాడకం నీరైనా.. ఆ నదిలోకి వదిలేసి అపవిత్రం చేసేస్తున్నారు. అయినా ఏ ఒక్కరూ ఇదేమిటని ప్రశ్నించే వారే లేరు. దీంతో పవిత్ర నది కాస్తా అపవిత్రం అయిపోతోంది.

18 గ్రామాలను తాకుతూ...

గోస్తనీ నది నిడదవోలు మండలం శెట్టిపేట వద్ద గోదావరి నుంచి పాయగా జీవం పోసుకుంది. ఉండ్రాజవరం, తణుకు, ఇరగవరం,పెనుమంట్ర, అత్తిలి, పాలకోడేరు మండలాలను తాకుతూ 18 గ్రామాల మీదుగా 37,600 కిలో మీటర్ల మేర ప్రవహిస్తూ పాలకోడేరు మండలం గొల్లలకోడేరు నుంచి భీమవరం మండలం యనమదుర్రు డ్రెయిన్ ద్వారా సముద్రంలో కలుస్తుంది. ఈ నదీ పరీవాహక ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న గ్రామాల్లో చరిత్ర కలిగిన చాలా పుణ్యక్షేత్రాలు ఉన్నాయి.ఈ క్షేత్రాల్లో ఉత్సవాలు జరిగినపుడు వేలాది మంది భక్తులు నదిలో పుణ్యస్నానాలు ఆచరించేవారు. అయితే ప్రస్తుతం రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యం కారణంగా స్నానం చేయాలంటేనే భయపడుతున్నారు.

> ఆ నీటిలో స్నానం చేస్తే కాశీలో చేసినంత పుణ్యం.. మరిప్పుడో ఆ నీటిలో స్నానం చేస్తే పుణ్యం మాట అలా ఉంచి పాపం ఎదురవుతోంది.. ఆ ఏముందిలే అని కాలువలో స్నానానికి దిగామా ఇంక అంతే సంగతులు.. ఎందు కంటే ఒకనాడు పవిత్ర నది.. నేడు అపవిత్రంగా మారిపోయింది.. స్వచ్ఛ భారత్ అంటూ ప్లకార్డులు భుజాన వేసుకుని తిరిగే నాయ కులు దానిని పట్టించుకోరు.. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దు తామని చెప్పే నాయకులు ఆ పవిత్ర నది వైపు చూడరు.. పోనీ ప్రజలైనా మారతారా అంటే అదీ లేదు. అడ్డమైనా చెత్త ఆ నద లోకి వదిలేసి పాపపు ప్రవాహంలో కొట్టుకు పోతున్నారు. ఈ కొత్త ఏడాదిలో అయినా ఆ నదిపై ఒక్కసారి నాయకులు ఆలోచించి.. గోస్తనీ నది పవిత్రంగా మార్చాల్సి ఉంది..



గోస్తనీ కాలువలోకి మురుగునీటి పైప్‌లైన్

పరిశ్రమల కాలుష్యమే...

తణుకు పట్టణంలో కాలుష్యం రోజురోజుకు పెరిగిపోతోంది. జిల్లాలో పారిశ్రామిక కేంద్రంగా దినదినాభివృద్ధి చెందుతున్న తణుకు ప్రాంతంలోని అనేక పరిశ్రమలు వాయు కాలు ష్యాన్ని , వివిధ వ్యర్థాలను శుద్ధిచేసి బయటకు వదలాలి. అయితే ఖర్చుతో కూడుకున్న పని కావడంతో ఖర్చు ఎందుకు దండగ అనే పద్ధతిలో శుద్ధి చేయకుండా నేరుగా గోస్తనీ నదిలోకి వదిలి పెడుతున్నారు. దీంతో గోస్తనీ పరీవాహక ప్రాంతాలు దుర్గంధ పూరితంగా తయారయ్యాయి. మూడు దశాబ్దాలుగా గోస్తనీ నది విష వలయంలో చిక్కుకుపోయింది. కాలుష్యం నివారించాల్సిన అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోకపోవడంతో ఎవరిష్టం వచ్చినట్టు వారు చేస్తున్నారు. దీంతో భూగర్భ జలాలు కలుషితమైపోయాయి.పరిశ్రమల వల్ల వచ్చే కాలుష్యం కారణంగా చుట్టు పక్కల ప్రజలు పలు అనారోగ్యాలకు గురవుతున్నారు.



గోస్తనీ కాలువలోకి మురుగునీరు

మురుగునీటిని శుద్ధి చేస్తాం

మునిసిపల్ పరిధిలో వచ్చే మురుగు నీటిని శుద్ధి చేయడానికి వీలుగా ట్రీట్ మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం. మండపాక మడుగు వద్ద 4 ఎకరాల భూమిని గుర్తించాం. పట్టణంలో 150 కిలోమీటర్లు మేర ఉన్న డ్రెయిన్ల నుంచి వచ్చే మురుగునీటిని రెండు ప్రాంతాల్లో శుద్ధి చేసి కాలువలోకి వదిలే ఏర్పాట్లు చేస్తున్నాం. త్వరలోనే ఈ పనులు జరుగుతాయి.

- సాంబశివరావు, కమిషనర్



మేళతాళాల మధ్య అయ్యప్పస్వామి ఊరేగింపు

ఊరేగిన.. అయ్యప్ప

అత్తిలి, డిసెంబర్ 31 : అయ్యప్ప నామ స్మరణతో అత్తిలి మారుమ్రోగింది. భక్తజనం పెద్ద ఎత్తున ఊరేగింపు చేశారు. అత్తిలి శివాలయం పక్కన గల అయ్యప్ప దీక్షా మందిరంలో అయ్యప్ప స్వామి ఊరేగింపు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు స్వామిని తిలకించి ప్రత్యేక పూజలు చేశారు. ఊరేగింపు అనంతరం స్వామికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. అయ్యప్ప భక్తులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీపై ఊరేగించారు.

రేపటి నుంచి జన్మభూమి - మా ఊరు

ఇరగవరం, డిసెంబర్ 30 : జన్మభూమి - మాఊరు 5వ విడత కార్యక్రమాలను జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు నిర్వ హించనున్నట్లు ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2వ తేదీన యర్రాయిచెరువు, కుముదవల్లి, పొదలాడ, అయితంపూడి, 3న అర్జును డుపాలెం, పేకేరు, కొత్తపాడు, ఏలేటిపాడు, 5న తూర్పు విప్పర్రు,కత్తవపాడు, కంతేరు, ఇరగవరం, 6న అయినపర్రు, కాకిలేరు, ఓగిడి, గోటేరు, 9న రాపాక,రేలంగి, కావ లిపురం, 11న ఇల్లిందలపర్రు, సూరంపూడి గ్రామాల్లో జరుగుతాయన్నారు.

సందడే.. సందడి!

అందరిలోనూ..నూతనోత్సాహం **2018కి గ్రాండ్ వెల్‌కమ్**



అమ్మకానికి సిద్ధంగా ఉన్న బొకేలు

తణుకు డిసెంబర్ 30 : కొత్త సందడి వచ్చేసింది.. ఆనందం తెచ్చేసింది.. ఎవరి నోటా విన్నా ఒకటే మాట..అదే హ్యాపీ న్యూ ఇయర్.. 2017కు వీడ్కోలు చెబుతూ..2018కి స్వాగతం పలుకుతున్నారు. దీంతో ఊరూ వాడా ఒక్కటే పండగ.. అటు జనాలకు ఇటు వ్యాపారులకు పండగే. కొత్త పండుగను ఆనందంగా జరుపుకునేందుకు అంతా సిద్ధమైపోయారు..దీంతో మార్కెట్ కళకళలాడింది.. బేకరీలు జనం తో నిండిపోయాయి..స్వీట్ షాపుల్లో క్యూలు కనిపించాయి.. హోటళ్ళ వద్ద జనం బారులు తీరారు. మద్యం షాపులు మందుబాబులతో నిండిపోయాయి.. ఊరూ వాడా ఒక్కటే సందడి.. సాయంత్రం ఆరు గంటల వరకూ ప్రశాంతంగా ఉన్న పట్టణం.. ఆ తరువాత ఒక్కసారిగా మారిపోయింది. ఎక్కడ చూసినా ఎవరి ముఖంలో చూసినా ఆనందమే. ఆరుబయట స్టాల్స్ ఏర్పాటు చేసి దుకాణాలు ఏర్పాటు చేయడంతో కొనుగోలుదారులు క్యూ కట్టారు.. ఎక్కడ చూసినా ఎటు చూసినా సందడే.. సందడి.. ఈ సందర్భంగా ప్రత్యేకంగా బొకేల షాపులు వెలిశాయి. రూ.200 నుంచి రూ. 5 వేల వరకూ బొకేలను పట్టణంలో విక్రయించారు. అదే విధంగా స్వీట్ షాపులదీ అదే దారి.. కేజీ రూ. 300 నుంచి రూ. 1000ల రకం వరకూ విక్రయించారు. కేక్‌లు కూడా కేజీ రూ. 200 నుంచి 15 కేజీల కేక్‌ల వరకూ తయారు చేశారు. ఇక పువ్వుల ధరలు ఆకాశాన్నంటాయి. పండ్ల ధరలు కూడా అదే స్థాయిలో పెరిగాయి. నిన్నటి వరకూ కాస్త తక్కువగా కనిపించిన ధరలు ఒక్కసారిగా పెరిగాయి. డిమాండ్‌కు అనుగుణంగా ధరలు పెంచి విక్రయించారు. రాత్రి 10 గంటలకు వ్యాపార దుకాణాలన్నీ మూసి వేశారు.. దీంతో పట్టణంలో కాస్త సందడి తగ్గింది. అర్ధరాత్రి 12 గంటల తరువాత కొత్త సంవత్సర శుభా కాంక్షలు చెప్పేందుకు యువత రోడ్డెక్కారు. బస్టాండ్, రైల్వే స్టేషన్‌లోని ప్రయాణికులకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.



రంగు రంగుల కలర్స్



తయారైన న్యూఇయర్ కేక్‌లు

ఆకట్టుకున్న రంగవల్లులు...

అందరి ఇంటి ముందు రంగ వల్లులు వెలిశాయి. పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ ముగ్గులు వెలిశాయి. రకరకాల రంగులతో ముగ్గులను అలంకరించారు. ప్రత్యేకంగా బొమ్మలు వేశారు. గ్రామాల్లో అయితే ఒకరికొకరు పోటీగా ముగ్గులను వేశారు. పట్టణంలోని చాలా వ్యాపార దుకా ణాల్లో రంగవల్లులు వెలిశాయి. దీంతో ప్రతీ ఇంటా కొత్త సందడి కనిపించింది.



సత్యసాయి సేవా సమితి ర్యాలీ ప్రారంభిస్తున్న చిట్టూరి సుబ్బారావు

విలువలతో కూడిన విద్య అవసరం

ఎస్‌కెఎస్‌డీ కరస్పాండెంట్ సుబ్బారావు

తణుకు, డిసెంబర్ 31 : విలువలతో కూడిన విద్య ద్వారా విద్యార్థులు తమ వివేకం,తెలివితేటలు అభివృద్ధి పరచుకోవాలని ఎస్‌కెఎస్‌డీ కరస్పాండెంట్ చిట్టూరి సుబ్బారావు అన్నారు. స్థానిక జడ్పీ బాలుర హైస్కూలులో ఆదివారం శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో 'విలువలతో కూడిన నడక' అనే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పిల్లలను సత్యసాయి బాల వికాస్ తరగతుల్లో చేర్పితే మానవత విలువలు పెంపొందుతాయన్నారు.. అనంతరం శ్రీ సత్యసాయి సంస్థల పతాకాన్ని ఎగురవేశారు.సత్యసాయి బాలవికాస్ విద్యార్థులు ధవళ వస్త్రాలు ధరించి శ్రీ సత్యసాయి బాబా సూక్తులు, మానవతా విలువలు గల ప్లకార్డులు , బేనర్లు పట్టుకుని గురువుల పర్యవేక్షణలో తణుకు పట్టణమంతా ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో తణుకు సబ్ జోన్‌లోని పెనుగొండ, పెనుమంట్ర, ఉండ్రాజవరం మండలాల్లో గల శ్రీ సత్యసాయి బాల వికాస్ విద్యార్థులు, బాల వికాస్ గురువులు, తల్లిదండ్రులు సేవా సమితి/ భజన మండలి సభ్యులు ,భక్తులు పాల్గొన్నారు.



చర్చాగోష్టిలో మాట్లాడుతున్న కొప్పర్తి వెంకటరమణమూర్తి

సంపద అంతా శ్రమఫలితమే : కొప్పర్తి

తణుకు డిసెంబర్ 30 : మానవ సంబంధాలను పెట్టుబడిదారీ వ్యవస్థ ఎలా మాయం చేస్తున్నదో 'కార్ల్‌మార్క్స్ శ్రమ పరాయికరణ' రచనలో ప్రతిభావంతంగా విశ్లేషించారని ప్రముఖ సాహితీవేత్త కొప్పర్తి వెంకట రమణమూర్తి పేర్కొన్నారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని కలిదిండి భీమరాజు భవనంలో "మార్క్స్ శ్రమ పరాయి కరణ" అన్న అంశంపై నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజ సంపద అంతా ఉత్పాదక శ్రమఫలితమేనని మార్క్స్ తన రచనలో స్పష్టం చేశార న్నారు.మానవ సంబంధాలు మంటగలిసిపోతున్నాయని ఆందోళన పడే వారందరూ మార్క్స్ రచనలను అధ్యయనం చేయడం ద్వారా దాని మూలా లను అర్థంచేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ బి. రమేష్ చంద్ర బాబు, డీవీవీఎస్ వర్మ, డి.సోమసుందర్, ఆకుల వెంకటేశ్వరరావు, డాక్టర్ రఘు, ఎస్.మనోరమ, బెల్లంకొండ సత్యశ్రీ, వి.గోపాలకృష్ణారెడ్డి, వి. సీతారామరాజు,పి.ప్రతాప్, దక్షిణామూర్తి, ఎ.వెంకటరావు , మధురాతి పాల్గొన్నారు.

అటూ..ఇటూ

సంక్రాంతికి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

తాడేపల్లిగూడెంరూరల్,డిసెంబర్ 31 : తాడేపల్లిగూడెం మండలం దండగర్ర, ఉప్పరగూడెంలో జిల్లా స్థాయి చెడుగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ కమిటీ ఆదివారం తెలిపింది. సంక్రాంతి సందర్భంగా జనవరి 14,15,16 తేదీల్లో ఉప్పరగూడెం వద్ద ఈ పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి గెలుచుకున్నవారికి రూ.20వేలు నగదు, రెండో బహుమతి రూ.15వేలు, మూడో బహుమతి రూ.10వేల నగదు నాల్గోవ స్థానంలో నిలిచినవారికి రూ.8వేలు, 5వ స్థానంలో నిలిచిన వారికి రూ.6వేలు, 6వ స్థానంలోని వారికి రూ.4వేలు బహుమతులు అందించనున్నట్లు వివరించారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు సెల్ నెం. 84649 18742, 83286 34215లను సంప్రదించాలన్నారు.

విదేశీ సంస్కృతికి వ్యతిరేకంగా పీడీఎస్‌యూ ర్యాలీ

తాడేపల్లిగూడెం అర్బన్,డిసెంబర్ 31 : విదేశీ సంస్కృతిని విడనాడాలని, భారత దేశ సంస్కృతిని కాపాడాలంటూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన ఆదివారం కేఎన్‌రోడ్డు నుంచి శేషమహాల్ సెంటర్‌మీదుగా సాగింది. ముఖ్యఅతిథిగా పీడీఎస్‌యూజిల్లాకార్యదర్శి రూపాశంకర్ పాల్గొని మాట్లాడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పేరుతో యువత, విద్యార్థులు మద్యం తాగి మోటార్‌సైకిల్‌పై రేసింగ్ చేయడం, వేగంగా నడపడం, ప్రజలకు అసౌకర్యకరంగా ప్రవర్తించడం మన సంస్కృతి కాదన్నారు. మద్యంషాపులు రాత్రి 10గంటల వరకే ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

వార్తలు

39 మంది వృద్ధులకు వైద్య పరీక్షలు

తణుకు డిసెంబర్ 30 : అనారోగ్యంతో కదల్లేని వయోవృద్ధులకు ఉచిత వైద్య సేవలందించడం అభినందనీయమని డాక్టర్ వేగేశ్న సత్యనారాయణ రాజు,డాక్టర్ వత్సవాయి వెంకట రాజు అన్నారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఇండియన్ పబ్లిక్ స్కూలు సంయుక్తంగా ఆదివారం ఇంటికే పరిమితమైన అనారోగ్య వృద్ధులకు ఉచిత వైద్య సేవలందించారు.తణుకు, వేల్పూరు పర్యటించి 39 మందికి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హుస్సేన్ అహ్మద్, గడిగట్ల కేశేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

అత్తిలి, డిసెంబర్ 31 : అత్తిలి ఆపిల్ స్కూలులో క్రిస్మస్ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పశువుల పాక తయారు చేసి మేరీమేత, దేవదూతల బొమ్మలు ఉంచారు. క్రిస్మస్‌గీతాలు పాడి నృత్యాలు చేశారు. నాటికను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంకు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	2 కంట్రీస్
మినీ లక్ష్మి	ఒక్క క్షణం
నరేంద్ర	గరుడ వేగ
మినీ నరేంద్ర	మాతంగిణి
శ్రీచిత్ర	ఇఈ
వెంకటేశ్వర	హలో
ప్రత్యూష	ఎంసీఏ
ప్రత్యూష మినీ	జవాన్
అత్తిలి :	
వెంకట్రామ	రాజా ది గ్రేట్
కనకదుర్గ	మళ్లీ రావా

గ్యాస్ సమాచారం

- సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో డిసెంబర్ నెల 30,31 తేదీన గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 1న డెలివరీ ఇస్తారు. ఫోన్‌: 222144, 222534
- దుర్గా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో డిసెంబర్ 28వ తేదీన గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 1న డెలివరీ ఇస్తారు. ఫోన్‌: 224330
- సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో డిసెంబర్ 29వ తేదీన గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 1న డెలివరీ ఇస్తారు. ఫోన్‌: 229776.
- శ్రీ లలితాదేవీ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో డిసెంబర్ 29,30 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 1న డెలివరి ఇస్తారు. ఫోన్ నెంబర్: 223469,8333019066

- తణుకు

ఆంధ్రజ్యోతి 5
పశ్చిమగోదావరి • సోమవారం
1 జనవరి 2018
www.andhrajyothy.com

ధనుర్మాస ప్రత్యేక పూజలు

పెదతాడేపల్లి (తాడేపల్లిగూడెం రూరల్) డిసెంబరు 31 : ధనుర్మాసం పురస్కరించుకుని గాయత్రీ బ్రాహ్మణ కల్యాణ మండపంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష తులసీ దళార్చన, లక్ష కుంకుమార్చన, లక్ష పుష్పార్చన నిర్వహించారు.





స్వచ్ఛభారత్‌ను పరిశీలిస్తున్న మంత్రి మాణిక్యాలరావు

పరిశుభ్రతతోనే ఆరోగ్యం : మంత్రి మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెంఅర్బన్,డిసెంబర్ 31 : పరిశుభ్రతతోనే ఆరోగ్యం దాగి ఉందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి మాణిక్యాలరావు స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో ఆదివారం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ భారతదేశాన్ని స్వచ్ఛభారత్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీనికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ పరిధిలో స్వచ్ఛభారత్‌కార్యక్రమం విజయవంతంగా జరగడం అభినందీనయమన్నారు. ప్రతీఒక్కరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని తీర్చిదిద్దేందుకు తమ వంతు సహకరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నరిసే సోమేశ్వరరావు, కంచుమర్తి నాగేశ్వరరావు, కర్రి ప్రభాకర బాలాజీ, మల్లిపూడి షర్మిల, రూపాదేవి,సంగం నాయుడు,చామన సూర్యచంద్రరరావు, కె.పెంటపాడు సర్పంచ్ చిన బాబు, మేనా నానాజీ, ఏజీపీ కె.వెంకటేశ్వరరావు, గాజుల వెంకటనాయుడు, గ్రంధి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

తాడేపల్లిగూడెంరూరల్,డిసెంబర్ 31 : తాడేపల్లిగూడెం మండలం దండగర్ర, ఉప్పరగూడెంలో జిల్లా స్థాయి చెడుగుడు పోటీలను నిర్వహిస్తున్నట్టు అంబేద్కర్ కమిటీ ఆదివారం తెలిపింది. సంక్రాంతి సందర్భంగా జనవరి 14,15,16 తేదీల్లో ఉప్పరగూడెం వద్ద ఈ పోటీలు నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి గెలుచుకున్నవారికి రూ.20వేలు నగదు, రెండో బహుమతి రూ.15వేలు, మూడో బహుమతి రూ.10వేల నగదు నాల్గవ స్థానంలో నిలిచినవారికి రూ.8వేలు, 5వ స్థానంలో నిలిచిన వారికి రూ.6వేలు, 6వ స్థానంలోని వారికి రూ.4వేలు బహుమతులు అందించనున్నట్టు వివరించారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు సెల్ నెం. 84649 18742, 83286 34215లను సంప్రదించాలన్నారు.

తాడేపల్లిగూడెం



కేలెండర్ ఆవిష్కరణ

తాడేపల్లిగూడెం రూరల్, డిసెంబరు 31 : మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం సింగపూర్ తెలుగుదేశం ఫోరం కేలెండర్‌ను ఎంపీపీ గన్నమని దొరబాబు ఆవిష్కరించారు. సింగపూర్ టీడీపీ ఫోరం కార్యదర్శి మద్దుకూరి సర్వేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్ పాల్గొన్నారు.

జన్మభూమికి టీడీపీ శ్రేణులు హాజరుకావాలి

జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు

పెంటపాడు, డిసెంబరు 31 : వచ్చేనెల 2వతేదీ నుంచి మండలంలో నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమాలలో తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులందరూ తప్పని సరిగా హాజరు కావాలని జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు అన్నారు. ఆదివారం పెంటపాడులోని తెలుగు మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి కృష్ణవేణి నివాసం వద్ద జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై టీడీపీ మండల సమావేశాన్ని మండల టీడీపీ అధ్యక్షుడు మట్టా సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ వెంకట్రావు మాట్లాడుతూ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. డీసీసీబీ డైరెక్టర్ దాసరి అప్పన్న మాట్లాడుతూ పార్టీ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించేప్పుడు కచ్చితంగా పార్టీ శ్రేణులు హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి, వైస్ ఎంపీపీ పాశం బులివెంకటరమణారావు, టీడీపీ జిల్లా అధికారప్రతినిధి సంపత్‌రావు కృష్ణారావు, జిల్లా కార్యదర్శి పాలూరి భాస్కరరావు, మండల అధికారప్రతినిధి బండి పెద్దిరాజు, మండల తెలుగురైతు, యువత, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్లమిల్లి చినగోపీరెడ్డి, కొనకళ్ళ హరినాథ్, మెరిపో సంతోషరావు, సర్పంచ్, ఎంపీటీసీ ఛాంబర్ల అధ్యక్షులు బుద్దన ధనరాజు, దాసరి సతీష్‌కుమార్, ఎస్సీసెల్ జిల్లాకార్యదర్శి నరసింహరావు, మండల ప్రధాన కార్యదర్శి ముప్పిడి రమేష్, పుట్టా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను తక్షణం పరిష్కరించాలి

సీపీఐ మండల కార్యదర్శి లక్ష్మణరావు



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు

పెంటపాడు, డిసెంబరు 31 : గత జన్మభూమిలో వచ్చిన సమస్యలను నేటికీ పరిష్కరించలేదని సీపీఐ మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు ఆరోపించారు. ఆదివారం పెంటపాడులో సీపీఐ మండల శాఖ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన లక్ష్మణరావు మాట్లాడుతూ గత జన్మభూమిలో సమస్యలను పరిష్కరించకుండా మళ్ళీ జన్మభూమి సభలంటూ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, గత నాలుగేళ్ల నుంచి ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదంటూ విమర్శించారు. పెంటపాడు, రాచర్ల, వల్లూరుపల్లి, రావిపాడులో సుమారు 30 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నా ఒక్క అధికారి కూడా ముందుకు రావడం లేదన్నారు. అనంతరం జన్మభూమిలో వచ్చే సమస్యలను తక్షణం పరిష్కరించాలంటూ తీర్మానం చేశారు. మండల సహాయ కార్యదర్శి మారంపూడి ఏసుబాబు, పెంటపాడు, వల్లూరుపల్లి, రావిపాడు, ఆకుతీగపాడు గ్రామకార్యదర్శులు బుంగా అప్పలస్వామి, మెరిపోకృపానదం, పోతురాజు, కె.నాని, శ్రీనివాస్, షేక్ నాగూరమ్మ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ర్యాలీ

తాడేపల్లిగూడెం అర్బన్,డిసెంబర్ 31 : విదేశీ సంస్కృతిని విడనాడాలని, భారతదేశ సంస్కృతిని కాపాడాలంటూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన ఆదివారం కేఎన్‌రోడ్డు నుంచి శేషమహల్ సెంటర్‌మీదుగా సాగింది. ముఖ్యఅతిథిగా పీడీఎస్‌యూజిల్లాకార్యదర్శి రూపాశంకర్ పాల్గొని మాట్లాడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పేరుతో యువత, విద్యార్థులు మద్యం తాగి మోటార్‌సైకిల్‌పై రేసింగ్ చేయడం, వేగంగా నడపడం, ప్రజలకు అసౌకర్యకరంగా ప్రవర్తించడం మన సంస్కృతి కాదన్నారు. మద్యంషాపులు రాత్రి 10గంటల వరకే ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. యువత కోడిపందాలు,పేకాట, గుండాటలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు శాస్త్రీయమైన విద్యఅభ్యసించాలన్నారు. పేదరిక నిర్మూలన విద్యతోనే సాధ్యమని పిలుపునిచ్చారు. ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి మామిడి దానవరప్రసాద్ మాట్లాడుతూ రాత్రి ఒంటి గంట వరకు మద్యంషాపులు అనుమతులు ప్రభుత్వం ఇవ్వడంతో యువత రాత్రి వరకు మద్యం తాగి రోడ్లపై అల్లరి చేస్తుంటారని తద్వారా ఘర్షణలు జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. 10 గంటలు దాటితే మద్యంషాపులు మూసేలా చర్యలు తీసుకోవాలన్నారు. టి.రాజు, భార్గవ్‌రాజు, ప్రవీణ్, ఓంప్రకాష్,ఎస్‌కె ఇమ్రాన్, సందీప్, షేర్‌ఖాన్, క్రాంతి, మహాగణేష్, సాయి, పి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉండి నియోజకవర్గం

ఉండి - కాళ్ల - పాలకోడేరు

ఆదర్శ నియోజకవర్గంగా ఉండి



» ఇంటింటికి టీడీపీలో ఎమ్మెల్యే శివరామరాజు



ఉండి పెద్దవంతెన సెంటర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివ

ఉండి: సీఎం చంద్రబాబునాయుడును స్ఫూర్తిగా తీసుకుని ఉండిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే శివరామరాజు తెలిపారు. ఆదివారం ఉండిలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం సర్పంచ్ ముదునూరి విజయ అధ్యక్షతన జరిగాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2018 నాటికి అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తామన్నారు. ఉండిలోని పెద్దవంతెన బ్రిడ్జి అభివృద్ధి పనులను మార్చిలో ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఆధునికీకరణ పనుల్లో రూ. 55 కోట్లతో ఆదునీకరణలలో కాలువల అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఉండి నియోజకవర్గంలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీకి ప్రత్యేక ప్రణాళికతో ఉన్నట్టు తెలిపారు. రూ. 80 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మంచినీటికి ఇబ్బంది లేకుండా ఆలం ట్రీట్‌మెంట్‌ను రూ. 10లక్షలతో నిర్మించనున్నట్లు తెలిపారు. గ్రామంలో రూ. 50 లక్షలతో అదనపు మంచినీటికి ఫిల్టర్ బెడ్స్, సంపు, ఓహెచ్‌ఆర్, శ్మశాన దారికిబ్రిడ్జిని నిర్మిస్తానని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాన్ని ప్రారంభించారు. ఉండి నీటి సంఘం అధ్యక్షుడు కోమటి నరేంద్రబాబు, పార్టీ గ్రామ అధ్యక్షుడు కేశన యాదగిరి, ఎంపీటీసీ వర్రే పైడియ్య, బలుసుల మాస్టార్, బీజేపీ నాయకుడు రాము తదితరులు ప్రసంగించారు.

గ్రామంలో వివిధ సీసీ రోడ్లను ప్రారంభించారు. ఉండిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సాంబశివ రాజు, పార్టీ గ్రామ అధ్యక్షుడు కరిమెరక నాగ రాజు, వైస్ ఎంపీపీ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

మోడల్ గ్రామంగా పాములపర్రు

పాములపర్రు గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అన్నారు. ఆదివారం పాములపర్రులో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సర్పంచ్ నక్కా కేశవరావు అధ్యక్షత వహించారు.





పశువుల ఆసుపత్రులకు నిధులు మంజూరు

పాలకోడేరు, డిసెంబర్ 31: పాలకోడేరు మండలంలోని పాలకోడేరు, గొల్లలకోడేరు ప్రభుత్వ పశు వైద్యశాలలకు నిధులు మంజూరైనట్టు మండల పశువైద్యాధికారి గేదెల సత్యనారాయణ తెలిపారు. పాలకోడేరు, గొల్లలకోడేరు ప్రభుత్వ పశువైద్యశాలలు శిథిలావస్థకు చేరుకోవడంతో ఉండి ఎమ్మెల్యే శివరామరాజు ఆధ్వర్యంలో రెండు ఆసుపత్రులకు సంబంధించి చాలా కాలం క్రితం ప్రతిపాదనలు పంపించామన్నారు. దానికి అనుగుణంగానే పాలకోడేరు పశువైద్యశాలకు రూ.32 లక్షలు, గొల్లలకోడేరు పశువైద్యశాలకు రూ.26 లక్షలు, కేంద్రం నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు.





పాత్రికేయుల సేవలు మరువలేనివి

ఎమ్మెల్యే శివరామరాజు

ఉండి, డిసెంబర్ 31: సమాజంలో పాత్రికేయులు అందిస్తున్న సేవలు మరువలేనివని ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. ఆదివారం రాత్రి ఉండిలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు డి. కృష్ణమోహన్ అధ్యక్షతన నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత ఎమ్మెల్యే శివ నూతన సంవత్సర వేడుకల కేక్ కట్ చేశారు. అనంతరం పాత్రికేయులకు కేక్‌ను తినిపించారు.

అనంతరం ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ పాత్రికేయుల కష్టాలు తనకు తెలుసునని, వారు విధి నిర్వహణలో ఎన్నో కష్టాలు ఎదుర్కొంటారన్నారు. వారికి తాను ఎల్లప్పుడు అండగా వుంటానని, పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తానని తెలిపారు. నూతన సంవత్సరంలో వారికి అంతా మంచి జరగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ బంగారాావు, కైలా రాజు, జోషి, సభ్యులు హనుమంతురావు, రవిబాబు, అప్పారావు, అంజిబాబు, సురేష్‌బాబు, కేశవ, ఇశ్రాయేల్, నరేంద్ర, వెంకటేశ్వరరావు, రమణ, రాజు, దుర్గారావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.







సమన్వయంతోనే అభివృద్ధి

నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు : ఎమ్మెల్యే గన్ని

భీమడోలు,డిసెంబరు 31 : ఏపీ ఎన్‌జీవో భీమడోలు క్యాలెండర్‌ను ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్‌జీవో సంఘానికి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు. సంఘ అభివృద్ధికి తనవంతు సహాయం అందిస్తానని, రాష్ట్ర అభివృద్ధి ప్రభుత్వం, ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమన్వయంతో సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఏపీఎన్‌జివో భీమడోలు యూనిట్ అధ్యక్షుడు ఎం.మహిధర్ జిల్లా అధ్యక్షుడు ఆర్ఎస్ హరనాథ్, కార్యదర్శి సిహెచ్ భీమడోలు కార్యదర్శి శ్రీనివాస్, డి.అంబేద్కర్, కెవిఎన్ వర్మ, నాగలక్ష్మి, కిరణ్‌కుమార్, గోపిచంద్, సింహాచలం, తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, అభిమానులకు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ఏపీఎన్‌జీవో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు

ఘనంగా ఆంజనేయస్వామి ఊరేగింపు

ఉంగుటూరు, డిసెంబర్ 31 : ఉంగుటూరు మండలం గోపినాధపట్నంలో ముక్కోటి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఆంజనేయస్వామివారి ఊరేగింపు నిర్వహించారు. తాడేపల్లిగూడెం మాజీ ఎమ్మెల్యే కొట్టు సత్యనారాయణ నిర్వహణలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఊరేగింపు నిర్వహించారు. సర్పంచ్ వంశీకృష్ణతో పాటు భక్తులు పాల్గొన్నారు. కైకరంలో కాలువగట్టున ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద ముక్కోటి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి యర్రా నవీన్‌కు ఇవ్వాలి

గణపవరం, డిసెంబర్ 31 : రాష్ట్ర కాపునాడు కార్పొరేషన్ చైర్మన్ పదవి యర్రా నవీన్‌ను ఎంపిక చేయాలని మండలంలోని పలు గ్రామాల కాపుసంఘ నేతలు కోరారు. ఎ.గోపవరం గ్రామంలో గ్రామ కాపు సమాఖ్య అధ్యక్షులు యాళ్ళ నాగలక్ష్మీనారాయణ అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యర్రా నవీన్‌కు కాపుకార్పొరేషన్ పదవి ఇచ్చి ఆయన సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. మిరియాల ఆదినారాయణ, ముత్యాల రాంబాబు, గరగ సోమరాజు, మేకా శ్రీను, కుంకట్ల కృష్ణ, గంటా నాగరాజులు పాల్గొన్నారు.

ఆచంట

ఆచంట - పోడూరు
పెనుగొండ - పెనుమంట్ర

నియోజకవర్గం



మాచేనమ్మకు భక్తుల తాకిడి

ఆచంట, డిసెంబర్ 31 : ఉభయ గోదావరి జిల్లాల ఆరాధ్యదైవంగా వెలుగొందుతున్న పెదమల్లంలోని మాచేనమ్మ అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది. ఏడాది ఆదివారం ఆఖరి రోజు కావడంతో భారీగా తరలివచ్చారు.



బాస్కెట్ బాల్ పోటీల్లో

మార్టేరు క్రీడాకారుల ప్రతిభ

పెనుమంట్ర,డిసెంబరు 31 : మార్టేరులోని వేణుగోపాల జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన తణుకు జోన్ సీనియర్స్, జూనియర్స్ విద్యార్థినీ, విద్యార్థుల బాస్కెట్ బాల్ పోటీల్లో మార్టేరు వివేకానంద స్కూల్ విద్యార్థుల జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. మార్టేరు ఉషోదయ స్కూల్ జట్టు ద్వితీయ స్థానం సాధించింది. జూనియర్స్ విభాగంలో మార్టేరు ఎస్వీజీ జడ్పీ హైస్కూలు విద్యార్థులు ప్రథమ స్థానం సాధించగా వివేకానంద స్కూల్ జట్టు ద్వితీయ స్థానంలో ని లిచింది. మార్టేరు జట్లు సాధించిన విజయం పట్ల స్థానిక పాఠశాలల పీఈటీలు కర్రి కృష్ణారెడ్డి, పి.సోమిరెడ్డి షేక్ మహ్మద్ అలీ, కర్రి వినాయకరెడ్డి వెలగల నరేష్ రెడ్డి, అల్లం భాస్కరరెడ్డి స్కూల్ యజమాన్య కమిటీలు కోనాల శ్రీనివాసరెడ్డి, జి.పెద్దిరాజు గుడిమెట్ల రామారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.



చీరలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకుడు కాశీవిశ్వేశ్వరరావు

మహిళలకు చీరలు, మొక్కల పంపిణీ

ఆచంట, డిసెంబర్ 31 : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆదివారం మండలంలోని వల్లూరు గ్రామంలోని చర్చి ఆవరణలో పేద మహిళలకు టీడీపీ సీనియర్ నాయకుడు తమ్మినీడి కాశీవిశ్వేశ్వరరావు వంద మందికి చీరలు, మొక్కలు పంపిణీ చేశారు. విశ్వేశ్వరావు మాట్లాడుతూ టీడీపీ ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమాన్ని కోరుకుంటుందన్నారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్ ఎన్.వి.రావు, టీడీపీ నాయకులు ఆరుమిల్లి సుబ్బారావు, గాదె సుబ్బారావు, పీతల బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధుల శుభాకాంక్షలు

పోడూరు, డిసెంబర్ 31 : మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2018లో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పోడూరు ఎంపీపీ గుంటూరి వాణి, జడ్పీటీసీ బొక్కా నాగేశ్వరరావు, మండలాధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, సర్పంచ్‌ల ఛాంబర్ మండల అధ్యక్షుడు కె.రామచంద్రరావు ఉన్నారు.

ముగిసిన మృత్యుంజయ

మహా యాగం

పోడూరు, డిసెంబర్ 31 : మండలంలోని గుమ్మలూరులో శ్రీపార్వతీ సోమేశ్వర స్వామి ఆలయంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న మృత్యుంజయ మహాయాగం ఆదివారంతో ముగిసింది. వేదపండితులు జంధ్యాల శ్రీనివాస సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో పండితుల, ఆలయ అర్చకులు యాగం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అఖండ అన్నసమారాధన నిర్వహించారు. దేవస్థానం ఛైర్మెన్ నడింపల్లి రామభద్రరాజు, యాగ దాతలు, గ్రామస్థులు హోమం,యాగం నిర్వహించారు.

మార్టేరులో క్రిస్మస్ వేడుకలు

పెనుమంట్ర,డిసెంబరు 31 : మార్టేరులో శనివారపు పేట గాస్పెల్ చర్చి వద్ద ఆదివారం క్రిస్మస్ ముగింపు వేడుకలు వైభవంగా జరిగాయి. పాస్టరు గుత్తుల సాల్మన్ దొర క్రీస్తు బోధనలు వినిపించారు. పాస్టర్లు క్రిష్టాఫర్, రోనాల్డ్ పాల్గొన్నారు.